ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

శుక్రవారము, ఫిబ్రవరి 26, 2010

13 వ శా. స. IV సమావేశము, వాల్యూం -- II నంబరు --3

శక సంవత్సరము - 1931, ఫాల్గుణం - 7

**FRIDAY, THE 26th FEBRUARY, 2010**

13 L.A. IV SESSION, VOL—II No. - 3

7 - **Phalgun**, 1931 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ ఎ. రాంరెడ్డి<br>శ్రీమతి వి.గిరిజాసుందరి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీ పి. రవీందర్ రెడ్డి<br>శ్రీమతి ఎ. బెనడిక్టా స్వామి<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎల్. తిరుమలరావు |

------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

**( 13వ శాసనసభ : )**

**(4వ సమావేశము : 9వరోజు)**

**శుక్రవారము, ఫిబ్రవరి 26, 2010**

**సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది**

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )

----------

## విషయ సూచిక


**1.** సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల అనుమతి గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. 344వ నియమము క్రింద సభ దృష్టికి తేబడిన అంశములు

4. సభా సమక్షంలో ఉంచిన పత్రములు

5. సభా కార్యక్రమము

తెలంగాణా సమస్యపై చర్చ గురించి

6. జీరో అవర్

7. సభా కార్య క్రమము

శ్రీ జి. కిషన్‌రెడ్డి లేవనెత్తిన జీరో అవర్ ప్రస్తావనపై ప్రభుత్వ వివరణ గురించి

8. సభా కార్యక్రమము

వికలాంగులపై అర్ధగంట చర్చకు సమయం కేటాయింపు గురించి

9. సభా కార్య క్రమము

శ్రీ జి.కిషన్‌రెడ్డి లేవనెత్తిన జీరో అవర్ ప్రస్తావనపై ప్రభుత్వ వివరణ గురించి(కొనసాగింపు)

10. సభా కార్య క్రమము

శ్రీ జి.కిషన్‌రెడ్డి లేవనెత్తిన జీరో అవర్ ప్రస్తావనపై ప్రభుత్వ వివరణ గురించి(కొనసాగింపు)

11. జీరో అవర్ (కొనసాగింపు)

12. ప్రత్యేక ప్రస్తావనలు

13. అర్జీల సమర్పణ

14. సభా కార్యక్రమము

324వ నియమము క్రింద ఎంఎల్‌ఏ శ్రీ ఆమంచి కృష్ణమోహన్ వ్యక్తిగత వివరణ

15. సభా కార్యక్రమము

324వ నియమము క్రింద ఎంఎల్‌ఏ శ్రీ ఆమంచి కృష్ణమోహన్ వ్యక్తిగత వివరణ


**&&&&&&&&&**

(The House met at 9.00 A.M. of the Clock of the House with the Hon'ble Deputy Speaker in the Chair.)

MR. DEPUTY SPEAKER: Very pleasant beginning to you. Good morning to all of you. We take up adjournment motions.

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల అనుమతి గురించి

MR. DEPUTY SPEAKER: The Adjournment Motion given notice of by Sri K. Harishwar Reddy garu and others regarding the hardships of ryots due to black marketing and hike in prices of Urea in the State is disallowed.

(2) The Adjournment Motion given notice of by Sri K. Kannababu garu and others regarding the accidents to quarry workers in the State is disallowed.

(3) The Adjournment Motion given notice of by Sri G. Mallesh garu and others regarding the measures to be taken to overcome the shortage of Urea and the rising prices of fertilizers is disallowed.

(4) The Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding the hardships of people due to hike in charges and taxes and the need to take immediate steps to control the rising prices of essential commodities is disallowed.

All these issues have been covered earlier through other adjournment motions. In the Budget Discussion you have sufficient time left and definitely, the subject can be taken up. Now, I request you to co-operate with me and let us go to the business of the House.

శ్రీ ఎర్రబెల్లి దయాకరరావు(పాలకుర్తి) : యూరియా కొరత ఉంది. రబీ పంటకు ఇబ్బంది అవుతోంది.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు 'నల్ల బజారులో యూరియా బస్తా కు రూ.120 లు అధిక ధర' అంటూ ప్లకార్డులను ప్రదర్శించారు)

MR. DEPUTY SPEAKER: Do not do that. It is not correct. It is not correct. ఈ విషయాలన్నీ బడ్జెట్‌లో చర్చించుకోడానికి అవకాశం ఉంది. పార్టీల వారీగా సభ్యులు బడ్జెట్‌పై మాట్లాడడానికి తగినంత సమయాన్ని కేటాయించడం జరిగింది. బడ్జెట్‌పై మాట్లాడినప్పుడు ఈ విషయాలన్నీ ప్రస్తావించండి. Please. That is not correct. Please resume your seats. Minister for Agriculture.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, యూరియా ధరల గురించి గౌరవ సభ్యులు చెప్పారు. మీరు పర్మిషన్ ఇస్తే I will make statement.

(Interruptions)

MR.DEPUTY SPEAKER: I will allow you, Muddukrishnama Naidu garu. We will consult the Hon'ble Speaker and after that the Minister will make statement.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు(నగరి) : అధ్యక్షా, రాష్ట్రంలో యూరియా కొంత ఉంది. రబీ సీజన్ యూరియా వినియోగించే సమయం. పది శాతం రేటు పెంచారు. పెంపు ఏప్రియల్ నుండి ఎఫెక్ట్ అవుతుందని అన్నారు. వ్యాపారులు నేడు యూరియాని బ్లాక్ మార్కెట్‌లో పెట్టి, ధరలను పెంచి అమ్ముతున్నారు. రైతులు ఇబ్బంది పడుతున్నారు. డి.ఎ.పి. పైన ఎమ్.ఏ.పి. పైనా కంట్రోల్ తీసేసింది. ఆ ఫ్యాక్టరీలు ఇష్టమొచ్చినట్లు అమ్ముకోవచ్చని అన్నారు. యూరియా ధర పెంచారు. యూరియా తగినంతగా అందుబాటులో కూడా లేదు.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ :ముద్దు కృష్ణమనాయుడు గారు దయచేసి కూర్చోండి. మీరు పదే పదే అదే విషయం చెపితే ఎలా? సమస్య తీవ్రతను గుర్తించి మంత్రి గారు ముందుకు వచ్చారు. Leave that. Definitely he will be giving a statement. You have been given an opportunity. Your doubts will be clarified today, itself. Minister garu is prepared to give statement. Please do not do that. We will leave it here. I will have to discuss. Muddukrishnama garu, let him prepare it. I will have to discuss with the Hon'ble Speaker. Please resume your seat. Muddukrishnama Naidu garu, you know the rules very well.

(Interruptions)

Julakanti Ranga Reddy garu, I have disallowed the adjournment motions. Please resume your seat.

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు : మా డౌట్స్ క్లారిఫై చేసుకోవాలి కదా. ఈ రోజు స్టేట్‌మెంట్ ఇస్తారా? క్వశ్చన్ అవర్ అయిన తరువాత ఇవ్వమనండి.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఆధునీకరణ

ప్రశ్న నెం.81(1719)

Sarvasri M. Narasimhulu(Thungathurthi), Thummala Nageswar Rao(Khammam), Devineni Uma Maheswara Rao(Mylavaram), Y. Srinivasa Rao(Gurajala), K. Narayana Reddy(Markapuram), D. Venkata Bala Vardhana Rao (Gannavaram) - Will the Hon'ble Minister for Major & Medium Irrigation be pleased to state:

a) the funds allocated for modernization of Nagarjuna Sagar;
b) whether it is a fact that the loan sanctioned by World Bank has been considerably reduced; if so, the reasons for the same;
c) whether it is also a fact that ayacut modernization works have been reduced to half; and
d) if so, the alternative steps being taken up to provide water to tail end ayacut?

**MINISTER FOR MAJOR & MEDIUM IRRIGATION (SRI P. LAKSHMAIAH):**

a) The proposed project cost is Rs. 4444.41 crores
b) No, Sir.

c) No, Sir.
d) Does not arise.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు : అధ్యక్షా, నాగార్జున సాగర్ ప్రాజెక్టు ద్వారా 22 లక్షల ఎకరాలకు సాగు నీరు లభిస్తోంది. గత ఐదారు సంవత్సరాలుగా ప్రాజెక్టు నిర్వహణాలోపం వల్ల, చివరి భూములకు నీరు అందడం లేదని ప్రభుత్వం ఆధునికీకరణకు పూనుకొంది. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల్లో ప్రపంచ బ్యాంకు నిధులు తీసుకు వచ్చి, 2010 కల్లా నాగార్జునసాగర్ ప్రాజెక్టు ని ఆధునికరిస్తామని చెప్పింది. రైతులందరూ సంతోషించారు. ఐదు సంవత్సరాలు అయిపోయింది, ఆరవ సంవత్సరం కూడా నడుస్తోంది. ఇంతవరకు జరగలేదు. దీనికి రూ.4444.41 కోట్లు అంచనాలు తయారు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రపంచ బ్యాంకుని అభ్యర్థించడం జరిగింది. ప్రపంచబ్యాంకు కూడా సూత్రప్రాయంగా అంగీకరించడం జరిగింది. ప్రాజెక్టు వ్యయంలో సగ భాగం రాష్ట్ర ప్రభుత్వం, మరో సగ భాగం ప్రపంచ బ్యాంకు భరించే విధంగా ప్రభుత్వం కోరడం జరిగింది. ఇప్పుడు ఉన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని, రాష్ట్ర ప్రభుత్వం మొత్తంగా ప్రపంచ బ్యాంకుని సహాయం కోరడం జరిగింది. ఉన్న పరిమితులకు లోబడి రాష్ట్ర ప్రభుత్వానికి రెండు వేల 25 కోట్ల కంటే ఎక్కువగా ఇవ్వలేమని ప్రపంచబ్యాంకు చెప్పినట్లు నీటిపారుదల శాఖకు సమాచారం ఉంది. దీని వల్ల చివరి భూములకు ఇప్పటికీ ఆధునికీకరణలో జాప్యం కావడం వల్ల, ప్రపంచ బ్యాంకు షరతుల విషయంలో ప్రభుత్వం ఆలస్యం చేయడం వల్ల, ఆ లోన్ అమౌంట్ రావడం ఆలస్యమైందా? ఆ నష్ట ఫలితం వల్ల ఈనాడు చివరి భూములకు నీరు రాకుండా పంటలు ఎండిపోతున్న వ్యవహారం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? ఇప్పటికైనా రూ.4444.41 కోట్లు ఖర్చు చేసి రాబోయే కాలంలో పనులు పూర్తి చేయాడానికి ప్రభుత్వం వద్ద ఉన్న ప్రణాళిక ఏమిటి? దీన్ని ఎన్ని ప్యాకేజీలుగా విభజించడం జరిగింది. ఆ ప్యాకేజీల నిర్మాణం టెండర్లు కానీ, అలాట్‌మెంట్స్ కానీ అవకుండా, బడ్జెట్‌లో అమౌంట్ చూపించకుండా రాబోయే రోజుల్లో .... నాగార్జున సాగర్ ద్వారా ఏప్రియల్ చివరి వరకు నీరు ఇవ్వాల్సి ఉంటుంది. మే, జూన్ రెండు మాసాలే ఖాళీగా ఉండే అవకాశం ఉంటుంది. stipulated time లో అన్ని రెడీగా పెట్టుకొంటే తప్ప, ఆ రెండు నెలల కాలంలో పనులు పూర్తి చేసే అవకాశం ఉండదు. ఐదు సంవత్సరాల్లో మనకు వచ్చే సమయం చాలా తక్కువగా ఉంటుంది. రూ.4444.41కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరం ఉంది. గత సంవత్సరం దానికి రూ.170 కోట్లు ఖర్చు అయినట్లు ప్రభుత్వం లెక్కలు చూపిస్తోంది. ఈ లెక్కన రేపు రాబోయే నాలుగు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం తీసుకొన్న ప్రణాళిక ఏమిటి? పనులు పూర్తి చేయడానికి ప్రభుత్వం దగ్గర ఉన్న ప్రణాళికను గురించి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు :అధ్యక్షా, 2005వ సంవత్సరంలో రూ.2250 కోట్లతో మొదలైన ఈ ప్రాజెక్టు ఈనాడు రూ.4444 కోట్లు అయింది. ప్రపంచ బ్యాంకు కేవలం రూ.2025 కోట్లు మాత్రమే ఇస్తామన్నట్లు వార్తలు వస్తున్నాయి. FRBM Rules మార్చిన తరువాత 90 శాతం ప్రపంచబ్యాంకు రుణాలు తెచ్చుకొనే అవకాశం ఉంది. నాలుగువేల కోట్ల రూపాయలు వచ్చే అవకాశం ఉంది. గత ఐదు సంవత్సరాల నుంచి మీన మేషాలు లెక్కిస్తున్నారు. మీరు నిధులు కేటాయించకపోవడం వల్ల నల్గొండ, ఖమ్మం కృష్ణా జిల్లాల్లో గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోని గ్యాప్ ఆయకట్టు అటు రెండు లక్షల ఎకరాలు, ఇటు రెండు లక్షల ఎకరాలు కలిపి నాలుగు లక్షల ఎకరాల్లో నేడు పంటలు ఎండిపోతున్నాయి. కృష్ణా జిల్లాలోని థర్డ్ జోన్‌లోని నా నియోజకవర్గంలో నందిగామ, మైలవరం, తిరువూరు, నూజివీడు గన్నవరం ప్రాంతాల్లోని రెండు లక్షల ఎకరాల మెట్ట ప్రాంత మంతా కూడా కనీసం ఒక తరికి నీళ్లు లేక రెండు వందల కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం చొప్పున ఐదు సంవత్సరాలలో నష్టపోయాము. ఈ రోజు మైనర్ ఇరిగేషన్ ట్యాంకులన్నింటినీ ఫీడ్ చేసుకొనే అవకాశం ఉంది. ఈ రోజు మంత్రిగారు ముఖ్యమంత్రి గారు, ప్రధాన మంత్రి గార్కి ఉత్తరం వ్రాసి చేతులు

దులుపుకోవడం కాదు. ముఖ్యమంత్రి గార్కి అన్ని విషయాలు తెలుసు. ప్రధానమంత్రి గారి దగ్గర ఫైల్ పెండింగ్ ఉంది.

ఉ.9.10

కడుపు మంట అధ్యక్షా, ఈ రోజు పంటలకు నీరు అందడంలేదు. పంటలు ఎండి పోతున్నాయి. మంత్రి గారు కనీసం కాల్వల వద్దకు కూడా రాలేదు. చీఫ్ ఇంజనీరు ఫోన్సుకు అందడు. ఈ రోజు పంటలకు నీరు అందడం లేదు. మా బాధంతా ఒకటే అధ్యక్షా. ఈ రోజు మైనర్ ఇరిగేషన్ ట్యాంక్సు అన్నీ కూడా ఫీడ్ చేసుకోవచ్చు. లెఫ్ట్ కెనాల్, రైట్ కెనాల్స్ కింద 22 లక్షల ఎకరాలలో గ్యాప్ ఆయకట్టు 4 లక్షలకు నీరు తెచ్చుకోవచ్చు. మీరు వరల్డు బ్యాంకు రుణాన్ని కేవలం రూ. 2 వేల కోట్లు పరిమితం చేసి, ప్రధాన మంత్రి గారికి ఉత్తరం రాసి చేతులు దులుపుకోవడం కాదు. మంత్రి గారు ప్రతిసారీ ఢిల్లీ వెళతారు. ఈ ప్రాజెక్టు రూ. 2 వేల 200 కోట్ల ప్రాజెక్టు ఇప్పుడు అది రూ. 400 కోట్లకు పెరిగింది. వరల్డు బ్యాంకు నిధులు కేటాయించడాన్ని తిరస్కరించింది అనుకుంటున్నారు. అసలు వరల్డు బ్యాంకు పూర్తి స్థాయిలో నిధులు కేటాయిస్తుందా లేదా? పనులు ఎప్పుడు మొదలు పెడతారు?

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు(తుంగతుర్తి) : అధ్యక్షా, ఇది అత్యంత ప్రాముఖ్యత కలిగిన అంశం . ప్రభుత్వం ఎప్పుడు చూసినా ప్రాజెక్టులు, ప్రాజెక్టులు , మేం ఈ ప్రాజెక్టులతోనే రైతుల భూములను సస్యశ్యామలం చేస్తున్నామనే మాటలను వల్లిస్తున్నది. అసలు వరల్డు బ్యాంకు ఏ రకమైన షరతులు విధించింది? ఈ ఆధునికీకరణ మీరు ఎప్పటిలోపల పూర్తి చేస్తారు? ప్రపంచ బ్యాంకు, కేంద్ర ప్రభుత్వము ఈ కార్యక్రమాన్ని తిరస్కరించాయని చెబుతున్నారు. అసలు ఈ కార్యక్రమం ఎందుకు తిరస్కరించబడింది? ఏమేమి తిరస్కరించబడ్డాయి అన్న విషయాలను తెలియజేయాలి.

ముఖ్యంగా నల్గొండ,గుంటూరు,కృష్ణా, ప్రకాశం, ఖమ్మం జిల్లాలలో ఈ ఆధునికీకరణ జరిగితే తప్ప పూర్తి స్థాయిలో భూములకు నీరు అందే అవకాశం లేదు. కాబట్టి ఖచ్చితంగా పూర్తి స్థాయిలో ఆధునికీకరణ జరగాలి. ఇవి ఎప్పుడో త్రవ్వబడిన కాల్వలు. లైనింగ్ పూర్తి చేయాలి. సిమెంటుతో ఎక్కడికక్కడ కాల్వలను గట్టిగా చేస్తే తప్ప నీరు వెళ్లే అవకాశం లేదు. అందువల్ల రైతులు తీవ్రమైన యిబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ రూ.4,400 చిల్లర కోట్లకు సంబంధించిన డబ్బును ఎప్పటిలోపల తెప్పిస్తారు? ఎప్పటిలోగా పనులు పూర్తి చేస్తారు? స్పెసిఫిక్‌గా మంత్రి గారు తెలియజేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ వై. శ్రీనివాస రావు : అధ్యక్షా, నాగార్జున సాగర్ ప్రాజెక్టు పరిధిలోని మోడ్రనైజేషన్ పనులవల్ల కొండ నాలుకకు మందు వేస్తే, వున్న నాలుక ఊడిపోయే పరిస్థితిగా ఈ రోజు రైతాంగం పరిస్థితి తయారైంది. మోడ్రనైజేషన్ చేస్తామని చెప్పి ఈ ప్రాజెక్టు కుడికాల్వ పరిధిలో ఎక్కడా కూడా ఈ సంవత్సరం కనీసం రిపేర్సు కూడా చేయలేదు. కుడికాల్వ పరిధిలో మేజర్స్ ఎక్కడా కూడా రిపేర్సు చేయలేదు. రబీలో గాని, ఖరీఫ్‌లో గానీ టైల్ ఎండ్‌లో ఎక్కడా కూడా నీళ్లు పోయే పరిస్థితి లేదు. కనీసం డ్రాప్‌లు కూడా రిపేర్సు చేయలేని పరిస్థితి వుంది. ఎందుకంటే మోడ్రనైజేషన్ చేస్తున్నాం కాబట్టి నిధులు ఎందుకు ఖర్చు పెట్టాలని , బడ్జెటులో కూడా పూర్తిగా తగ్గించారు.

మరి రబీలో ఎప్పటిదాకా నీళ్లు యిస్తారో ప్రభుత్వం ప్రకటించాలి. అంటే ఏప్రెల్ దాకా యిస్తారా, లేక యింకా ఎప్పటిదాకా యిస్తారో తెలియజేయాలి. తర్వాత మనకు వున్న ఈ రెండు మూడు నెలల టైంలో పనులు ఎప్పుడు ప్రారంభిస్తారు, ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? కుడి కాల్వ పరిధిలో దీనికి కేటాయించిన నిధులు ఎంత అన్న విషయాన్ని కూడా మంత్రి గారు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ జూలకంటి రంగా రెడ్డి (మిర్యాలగూడ): అధ్యక్షా యిది దేశంలోనే, రాష్ట్రంలోనే ప్రధానమైన ముఖ్యమైన భారీ ప్రాజెక్టు. మేం అడిగినటువంటి 4 ప్రశ్నలకూ మంత్రి గారు సమాధానం చెబుతూ లేదండీ, లేదండీ, లేదండీ, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదండీ అంటున్నారు. వారలా చెప్పడం అన్నది చాలా బాధాకరమైన విషయం . ఉన్నదండీ, ఉన్నదండీ, ఉన్నదండీ అని మేం గట్టిగా చెప్పదలచుకున్నాము. వారిని మాతో అక్కడకు రమ్మనండి అన్ని విషయాలూ వారు చూడగలుగుతారు. మేం దగ్గరుండి చూపిస్తాము. ఎందుకంటే ప్రతి వారం రోజులకు ఒకసారి నేను నాగార్జున సాగర్ డ్యాం వద్దకు పోయి చూస్తాను. డ్యాం పనులను, అక్కడి పరిస్థితులను అక్కడకు వచ్చిన నిపుణులు కూడా కొందరు వచ్చి చూడటం జరిగింది. వారు తొందరగా అక్కడ పనులు చేయకపోతే ప్రాజెక్టుకు యిబ్బందులుకలుగుతాయని చెప్పడం జరిగింది.

అదే విధంగా మెయిన్ కెనాల్స్ అన్నీ కూడా ఎక్కడికక్కడ దెబ్బతినడంతో ప్రతి సంవత్సరం 3-4 సార్లు గండిపడటం జరుగుతోంది. దానివల్ల పంట పొలాలు పోతున్నాయి. ఇండ్లు పోతున్నాయి, చాలా నష్టం జరుగుతోంది. ప్రజలు యిబ్బందులు పడుతున్నారు. షట్టర్సు లేవు, తూములు లేవు, లైనింగ్ పని అసలు కనిపించకుండా పోయింది. కాబట్టి రైతాంగం చాలా ఆందోళనగా వున్నారు.

అదే విధంగా, అక్కడ ప్రాజెక్టు పనులన్నీ ఇన్‌ఛార్జ్ అధికారుల మీద నడుస్తున్నాయి సార్. ఈ రోజు నాగార్జున సాగర్ డ్యామ్‌లో పని చేస్తున్న మొత్తం ఇంజినీరింగ్ సెక్షన్ సిబ్బందీ ఇన్‌ఛార్జీలుగా పని చేస్తున్న వారే వున్నారు. ఇన్‌ఛార్జ్ సి.ఇ. గారు, ఇన్‌ఛార్జ్ ఎస్.ఇ. గారు ఇన్ ఛార్జ్ ఇ.ఇ. లు పని చేస్తున్నారు. ఈ విధంగా ప్రాజెక్టు నడుస్తున్నది. కాబట్టి అక్కడ తగిన విధంగా టెక్నికల్ సిబ్బందిని నియమించవలసిన అవసరం వుంది. మరో విషయమండీ, అక్కడ తగిన విధంగా పర్యవేక్షణ కూడా లేదు. రక్షణ కూడా సరిగా లేదు. ఇంకోటి,ఈ డ్యామ్‌కు అవసరమున్నటువంటి పోలీసు రక్షణను కూడా ఏర్పాటు చేయాలని ఇంటిలిజెన్సీ శాఖ వారు ఒక రిపోర్టు యిచ్చారు. వారు వీడియో కెమెరాలను పెట్టాలని కూడా చెప్పారు.

ఇది చాలా ముఖ్యమైనటువంటి విషయమండీ. తగినటువంటి ప్రాధాన్యత యిచ్చి దానిపైన ఒక సమావేశం పెట్టవలసిందిగా తమరు మంత్రి గారికి చెప్పండి. ఒక అఖిల పక్ష సమావేశం పెట్టండి. అప్పుడు మేం ప్రాజెక్టుకు సంబంధించిన ముఖ్య విషయాలన్నింటినీ చెబుతాం.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు నాగేశ్వర రావు గారు, ఉమా మహేశ్వర్ రావు గారు , నర్సింహులు గారు, శ్రీనివాస రావు గారు, జూలకంటి రంగా రెడ్డి గారు, సమాచారం సేకరించాలనే ఉత్సాహంతో వున్న సభ్యులందరికీ కూడా తెలియజేస్తున్నాను. ఈ నాగార్జున సాగర్ ప్రాజెక్టును జవహర్ లాల్ నెహ్రూ గారు ఆధునిక దేవాలయంగా చిత్రీకరించి చేసిన కార్యక్రమంలో భాగం. దేశంలో ప్రాజెక్టులను ఆధునిక దేవాలయాలుగా చిత్రించారు. అందులో భాగంగా మన రాష్ట్రంలో మొదటి ప్రాజెక్టుగా వారు తీసుకువచ్చారు. దాదాపు 19 సంవత్సరాల తర్వాత పూర్తి స్థాయి నీటిమట్టం వచ్చే విధంగా చేయడం ఒకటి అయితే, రెండవది

దాదాపు 22 – 23 లక్షల ఎకరాలు I will go into the details of those figures later. ఆయకట్టుకు నీరు యిచ్చే విధంగా కొనసాగుతున్నది. దాదాపు 50 సంవత్సరాల తర్వాత ఈ వ్యవస్థను బాగు చేయాలని , నీటిని టెయిల్ ఎండ్ ఆయకట్టుకు వచ్చే విధంగా చేసే ప్రక్రియలో భాగంగా పెద్ద ఎత్తున వున్న నీటి వనరులను సమర్థవంతంగా వాడుకునే విధంగా చేసే దానిలో భాగంగా ఈ ఆధునీకరణ కార్యక్రమాన్ని చేపట్టాలనే కార్యక్రమాన్ని ప్రభుత్వం ఆలోచించింది. ఆ విధంగా ముందడుగు వేస్తున్నది. ఇందులో చివరి ఆయకట్టుకు నీరు రావడానికి , తర్వాత నిర్దేశిత ఆయకట్టుకు కూడా నీరు వచ్చే విధంగా 42 లిఫ్ట్ ఇరిగేషన్ను పని చేస్తున్న వాస్తవాన్ని కూడా ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

ఇది కాకుండా అంటే చివరి ఆయకట్టుకు నీరు రావడానికి, అంటే నీరు రావడానికి అవకాశం లేని చోట్ల సప్లిమెంటేషన్ స్కీమ్స్ కూడా వున్నాయని ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తున్నాను.

ఏది ఏమైనా గత పది సంవత్సరాలు, 20 సంవత్సరాలూ ఎంత ఆయకట్టుకు నీరు యిచ్చాము అన్న విషయాలను కూడా సవివరంగా తమకు తెలియజేస్తాను. (తెలుగు దేశం పార్టీ నుంచి అంతరాయం.(వారినుద్దేశించి మాట్లాడుతూ) మీరు ఎవరికి వారే సమాధానం అంటే ఎలాగండీ? గౌరవ సభ్యులు నాగేశ్వర రావు గారు ఆయకట్టు గురించి వివరాలుంటే చెప్పమని అడిగారు. తమ సభ్యులు అడిగిన దానికే సమాధానం వద్దని మీరు మళ్లీ యింకో సమాధానం అడిగితే ఎలాగండీ? నేను అందుకే ఎవరు ఏమి అడిగారు అన్న విషయాలన్నిటినీ రాసుకున్నాను అధ్యక్షా. అందుకే, వారడిగిన దానికి పూర్తి సమాధానం యివ్వడానికి ప్రయత్నం చేస్తున్నాను తప్ప , తప్పు పట్టాలని చూస్తే కాదు. నన్ను పూర్తిగా చెప్పనిస్తే చెబుతాను. మధ్యలో అడ్డుకుంటే నేను చెప్పలేను. నేను వాళ్లలాగా కాదు. ఏమిటది? అష్టావధానం, దశావధానం నాకు రాదు. వాళ్లు డీటెయిల్స్ ఆఫ్ ప్యాకేజెస్ అడిగారు అధ్యక్షా.

(Interruptions)

MR. DEPUTY SPEAKER: See how interruptions can lead to further disruptions.

SRI PONNALA LAKSHMAIAH: Sir, it is not a simple question that they have asked. It is a big question and I am prepared to discuss at any length of time. There is no problem about that.

ఉ.9.20

నేను కూడా నిరసన చెప్పడానికి అవకాశం ఉంటుంది, అయితే అది మంచిదో కాదో విజ్ఞులకే విడిచిపెడితే బాగుంటుందని చెప్పి నేను చేయడం లేదు. Sir, Hon'ble Members asked for a joint meeting and I am prepared to convene the same. The Government has no reason to hide anything. It is a transparent Government. We are ready to discuss the issue either on the Floor of the House or outside, with the assistance of the Members. అది గుర్తించుకోకుండా ఈ రకంగా అవహేళన చేస్తూ మాట్లాడడం I strongly feel very bad Sir.

MR. DEPUTY SPEAKER: Are you prepared for a meeting?

SRI PONNALA LAXMAIAH: Yes Sir, I am prepared. Sir, with regard to ...నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఆధునీకరణ పనులను మొత్తం 792 ప్యాకేజీలుగా విభజించడం జరిగింది. కెనాల్స్ మరియు బ్రాంచ్ కెనాల్ వర్క్సు 24 ప్యాకేజీలున్నాయి. డి.సి. లెవల్ ప్యాకేజీలు 80 వున్నాయి. వాటర్ యూజర్స్ లెవెల్ వర్క్సు 672 వున్నాయి. డ్యామ్ సేఫ్టీ వర్క్సు 16 ప్యాకేజీలు వున్నాయి. 24 కెనాల్ మరియు బ్రాంచ్ కెనాల్ ప్యాకేజీలలో 15 ప్యాకేజీలకు టెండర్లు పిలిచి ఒప్పందాలు ఏర్పరుచుకున్నారు. ఈ మధ్యనే 23 ప్యాకేజీలకు ఒప్పందాలు జరిగాయి. అదే గాకుండా మరొక 6 ప్యాకేజీలకు టెండర్లు పిలిచి ఒప్పందాలు ఏర్పరుచుకోవలసిన అవసరం వుందని తెలియజేస్తున్నాను. అదే విధంగా in respect of distributary level works, process is awaiting. The works will be commenced from July 2010 in different stages and will be completed by December, 2011. With regard to Water Users' Association Level Works, plan is ready and will be commenced subsequent to the award given for distributary works. The works will be commenced from September 2010 and be completed by February, 2012. ఈ ప్రాసెస్ ప్రపంచ బ్యాంకు సంతకం చేసిన రోజు నుంచీ ఆరు సంవత్సరాలలో పూర్తి చేయడానికి నిర్ధేశించిన కార్యక్రమమనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు : ఎమౌంట్ ఎంత?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఉమామహేశ్వరరావు గారు ఎమౌంటు ఎంతని అడుగుతున్నారు. మొదటగా 2004-05 యస్‌యస్‌ఆర్స్ తో ఒక లైన్ ఎస్టిమేట్ మాత్రమే తయారుచేసి రూ. 2250 కోట్ల ప్రతిపాదనలను ప్రపంచబ్యాంకు అధికారులకు పరిశీలన నిమిత్తం పంపించడం జరిగింది. 2007-08 లో మూడు సంవత్సరాల యస్‌యస్‌ఆర్స్‌ను ఇన్‌క్లూడ్ చేసి కంటిన్‌జెన్సీతోబాటు రూ. 4444 కోట్ల ప్రతిపాదనలు ప్రపంచబ్యాంకు వాళ్లకు అందజేయడం జరిగింది. అంతకు ముందే రూ. 2250కోట్ల లైన్ ఎస్టిమేట్ మీద ప్రపంచబ్యాంకు వాళ్లు రాష్ట్రానికి 90 శాతం నిధులు అంటే రూ. 2025కోట్లు ఇస్తామని సూత్రప్రాయంగా అంగీకరించిన విషయాన్ని తెలియజేస్తున్నాను. ఎప్పుడైతే డీటెయిల్డ్ ఎస్టిమేట్స్ వేసి కంటిన్‌జెన్సీతోబాటు ఈ ప్రాజెక్టు రిపోర్టు సబ్‌మిట్ చేయబడిందో దీనికి ప్రపంచబ్యాంకు కూడా మొత్తం లోన్ ఇవ్వడానికి అంగీకరిస్తున్న నేపథ్యంలో కేంద్రప్రభుత్వం గతంలోనే కేవలం రూ. 2025కోట్లకు అనుమతి ఇచ్చిన విషయాన్ని దృష్టిలో పెట్టుకుని, ప్రస్తుతం వున్న ఆర్థిక నిబంధనల మేరకు పూర్తి స్థాయిలోఅప్పు తీసుకునే అవకాశం రాష్ట్రానికి వున్న విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి పలు దఫాలుగా తెలియజేసిన సంగతి, కేంద్రానికి దేశమంతటా కూడా ప్రపంచబ్యాంకు నిధులు తీసుకోవడానికి వచ్చిన అభ్యర్థనలను క్రమంలో పెట్టి ఈ రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థన విషయంలో – ప్రస్తుతానికి ఇది సాధ్యం కాదనే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ద్వారా ఒత్తిడి తీసుకొచ్చే విషయంలో కృషి చేస్తున్న సంగతిని నేను గుర్తు చేస్తున్నాను. ఎఫ్ఆర్‌బియం గురించి సభ్యులు ఉమామహేశ్వరరావుగారు చెప్పారు. టెర్మ్సు అండ్ కండిషన్స్, టైమ్ ఫ్రేము గురించి అడిగారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం అభ్యంతరం లేని ప్రతిపాదించబడిన పనులు, works under Rehabilitation scheme క్రింద వున్నాయి. ఒప్పందం ఏర్పాటు చేసుకున్న మొదటి రోజు నుంచి ఆరు సంవత్సరాలలో ఈ ప్రాజెక్టు ఆధునీకరణ పనులు పూర్తి చేయవలసి వుంటుంది. ఆరు సంవత్సరాల టైము తీసుకుంటారా, ఇప్పటికే నాలుగు సంవత్సరాలైంది కదా అని సభ్యులు అంటున్నారు. ప్రతి సంవత్సరమూ కెనాల్ క్లోజర్ పీరియడ్ అతి తక్కువగా ఉంటుందనే విషయాన్ని దృష్టిలో పెట్టుకుని , దీన్ని సక్రమంగా పూర్తి స్థాయిలో నిర్వహించడానికి ఆరు సంవత్సరాల కాలం పడుతుందని ఇంజినీర్లు, అధికార్లు చేసిన సూచనలు, గత

అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఇందులో ఆ సమయం జోడించబడిందనే విషయాన్ని మనవి చేస్తున్నాను. శ్రీనివాసరావుగారు అడిగిన రైట్ కెనాల్ ప్యాకేజీవైజ్ డీటెయిల్స్ నాదగ్గర వున్నాయి. జూలకంటి రంగారెడ్డిగారు మాట్లాడుతూ, నో నో అని సమాధానాలున్నాయని అంటూ, ఆయనే యస్, యస్ అని అంటున్నారు. Whether it is a fact that the loan sanctioned by World Bank has been considerably reduced; if so, the reasons for the same? Sir, the answer is, it has not been reduced. So, answer is no. Sir, the next question says that whether it is also a fact that ayacut modernization works have been reduced to half, Sir, for that the answer is no, because, as a matter fact the total modernization programme is being planned by the State Government. So, the answer is no and it is right. ఎందుకంటే పై రెండు ప్రశ్నలకు నో, నో అని సమాధానం వుంది కాబట్టి తదుపరి ప్రశ్నకు సమాధానం లేదని తెలియజేశాం .

డ్యాము సేఫ్టీ గురించి అడిగారు. దీనికి సంబంధించి దేశంలోనే పేరు ప్రఖ్యాతులు పొందిన నిపుణులతో రాష్ట్రప్రభుత్వం డ్యామ్ సేఫ్టీ కమిటీని వేయడం జరిగింది. వాళ్లు మూడుసార్లు కమిటీ సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఆ కమిటీ రిపోర్టు రాగానే యథాతథంగా అవసరమైన మేరకు ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా అమలుచేసి, డ్యాము సేఫ్టీకి సంబంధించి సమస్య లేకుండా తగిన చర్యలు తీసుకుంటుందని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను.

శ్రీ కందుల నారాయణ రెడ్డి : అధ్యక్షా, ఈ నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద చివరి భూములు వున్నది ప్రకాశం జిల్లాలోనే. ఈ ప్రాజెక్టు నీళ్లు చివరగా పారేది ప్రకాశం జిల్లాలోనే. పనుల స్థిరీకరణ, పనుల ఆధునీకరణ విషయానికి వచ్చేసరికి ఫస్ట్ ప్యాకేజీ నుంచి మొదలుపెట్టి 6 సంవత్సరాల కాలం పడుతుందని మంత్రివర్యులు చెబుతున్నారు. అంటే ఆరు సంవత్సరాలపాటు మా దౌర్భాగ్యం అదే రకంగా ఉండవలసిందేనా, అని మంత్రివర్యులను అడుగుతున్నాను. ప్రకాశం జిల్లా అత్యంత వెనుకబడిన జిల్లా అని ప్రతి గౌరవసభ్యునికి తెలుసు కాబట్టి ఆ స్థిరీకరణ పనులను చివరి భూముల నుంచి మొదలుపెట్టే కార్యక్రమం చేస్తారా? ఎందుకంటే టెయిలెండ్ భూములకు నీళ్లు అందించాలనే ఉద్దేశ్యంతోటే ఈ స్థిరీకరణ/ఆధునీకరణ కార్యక్రమం చేపట్టారు కాబట్టి ముందు స్థిరీకరణ చివరి భూముల నుంచి స్టార్ట్ చేసి, ప్రకాశం జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలని, దానికి ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు : అధ్యక్షా, మీరు గత సంవత్సరం చూశారు. నిర్వహణా లోపం వల్ల వరదలు వచ్చినపుడు డ్యామ్ స్పిల్‌వేకు క్యావిటీ పడింది, డ్యాము ప్రమాద పరిస్థితిలో వుందని నిపుణులు కూడా చెప్పారు, మంత్రిగారు కూడా దాన్ని అంగీకరిస్తున్నారు. డ్యాము స్పిల్‌వే లో క్యావిటీస్ వున్నాయి, స్పిల్‌వే పనులు వెంటనే చేయకపోతే డ్యాముకు ప్రమాదమనే హెచ్చరికలు వచ్చాయి. కాబట్టి డ్యామును కూడా ఈ మోడ్రనైజేషన్ పనులలోనే పటిష్టం చేసుకోవలసిన అవసరం వుంది. మొన్న వర్షాకాలంలో 840 అడుగుల వరకే శ్రీశైలంలో నీటిని ఉంచకుండా, నాగార్జునసాగర్ ఖాళీగా పెట్టడం మూలంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద మొదటి పంట కోల్పోయాం . సుమారు 20, 25 లక్షల ఎకరాలలో మొదటి పంట వేయకపోవడంతో వెయ్యి కోట్ల రూపాయల ఆదాయాన్ని కోల్పాయాం . ప్రభుత్వంయొక్క అలసత్వం వల్ల, అవగాహనా లోపం వల్ల శ్రీశైలం డ్యాంను నిండుగా పెట్టుకోవడం మూలంగా, మొన్న వరదలు వచ్చినా నాగార్జున సాగర్‌లోకి నీటిని మాన్యువల్ ప్రకారం వదలకపోవడం వల్ల, నాగార్జునసాగర్‌కు రావలసిన నీరు రాకపోవడం వల్ల మొదటి పంట నష్టపోయాం . శ్రీశైలంలో 885 అడుగుల వరకు నీటిని పెట్టుకుని మాన్యువల్ ప్రకారం నాగార్జునసాగర్‌లోకి

నీటిని రిలీజ్ చేయకపోవడం మూలాన, వచ్చినటువంటి వరదలకు కర్నూలు మరియు మహబూబ్‌నగర్ జిల్లాలు ముంపుకు గురయ్యాయంటే అది ప్రభుత్వ అలసత్వం వల్లనే అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. నిర్వహణా లోపమని ఎందుకు చెప్తామంటే ఇక్కడ 22లక్షల ఎకరాలలో పంట పోయింది, అక్కడ రెండు, మూడు జిల్లాలు మునిగిపోయాయి. వీటన్నింటికీ ప్రభుత్వం బాధ్యత వహించవలసిన అవసరాన్ని గుర్తించిందా, గుర్తిస్తే వచ్చే సంవత్సరం నుంచైనా మాన్యువల్ ప్రకారంగా శ్రీశైలంలో 840 అడుగుల నీరున్నప్పటి నుంచే నాగార్జునసాగర్‌కు నీటిని విడుదల చేస్తారా, ఆవిధంగా వదలకుంటే జరిగే వరద నష్టానికి, పంట నష్టానికి ప్రభుత్వం బాధ్యత వహిస్తుందా, చెప్పవలసిన అవసరం వుంది.

ఉ.9.30

శ్రీ దూళిపాళ్ల నరేంద్ర కుమార్(పొన్నూరు)ః అధ్యక్షా, 2004-05లో రూ. 2,250 కోట్లు, 2007-08లో రూ. 4,400 కోట్ల రూపాయలు ఎస్ఎస్ఆర్ ప్రకారం అయ్యిందని చెబుతున్నారు. ఆరు సంవత్సరాల కాలపరిమితి పెట్టామని చెప్పారు. ఆరు సంవత్సరాల నాటికి ఈ అంచనాలు పెరిగే అవకాశముంది కాబట్టి దానిని ప్రభుత్వం ఏ విధంగా సమకూర్చుకుంటుందో చెప్పాలని కోరుతున్నాను. సాగునీటి కోసం మా గుంటూరు, ప్రకాశం జిల్లా కలెక్టర్లు కొట్టుకునే పరిస్థితి ఉంది. గుంటూరు జిల్లాలో రూ. 300 కోట్ల విలువైన దాదాపు 8 ప్యాకేజీలకు టెండర్లయితే పిలిచారు కాని ఆ పనులు నత్తనడకన నడుస్తున్నాయి. ఏ ఒక్క పని కూడా ముందుకు పోవటం లేదు. కాబట్టిఆ పనులను త్వరితగతిన పూర్తి చేయటానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అధ్యక్షా, ఒక సభ్యులేమో ఆరు సంవత్సరాల కాలపరిమితి గురించి అడిగారు. మరొక సభ్యులు చివరి ప్రాంతమైన తమ ఆయకట్టు భూములకు నీరందడానికి ఆధునీకరణ పనులను అక్కడి నుండే మొదలుపెట్టాలని సూచించారు. మెయిన్ కెనాల్ డిస్ట్రిబ్యూటరీస్‌కు టెండర్స్ పిలిచాము. ఇంకా ఆరు ప్యాకేజీలకు టెండర్లు రాలేదు. టెండర్లు పిలిచిన తరువాత తప్పనిసరిగా వారు చేసిన సూచనలను దృష్టిలో పెట్టుకుని కార్యక్రమాలు మొదలు పెట్టే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. అదే విధంగా తుమ్మల నాగేశ్వరరావుగారు స్పిల్‌వేగురించి,రిపోర్టుగురించిప్రస్తావించారు.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం)

దానికి తోడు ఆయన శ్రీశైలంప్రాజెక్టు నీటి నిలువ సామర్థ్యం గురించి ప్రస్తావించారు. అట్లాగే నాగార్జునసాగర్ ఆధునీకరణకు సంబంధం లేని వరదలు, విపత్తులు, ప్రమాదాల గురించి ప్రస్తావించారు. అది సెపరేట్ సబ్జెక్ట్ .

MR. Deputy Speaker ః Minister garu, when will you call for a meeting?

SRI PONNALA LAXMAIAH: Sir, I already told that. Sir, they have accused the Government stating that there was no proper maintenance of dams and no check on quality control. నేను దానికి సమాధానం ఖచ్చితంగా చెప్పగలుగుతాను. పది సంవత్సరాలకు ఒకసారి వచ్చే వరద విపత్తు దురదృష్టమో, అదృష్టమో మన కాలంలో రావడం జరిగింది. అయినప్పటికీ దేశంలో గానీ, ప్రపంచంలో గానీ ఇంత విపత్కరమైన పరిస్థితుల్లో అత్యంత తక్కువ నష్టం

సంభవించే విధంగా పని చేసిన ఇంజినీరింగ్ విభాగాన్ని నేను అభినందిస్తున్నాను. ఇది చరిత్రలో నిలిచిపోతుంది. పక్క రాష్ట్రాలలో ఏవిధంగా నిర్వహించారో ............

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం)

ఈ ప్రశ్నకు సంబంధం లేని విషయాలను అడిగి బురద చల్లుతామంటే ఊరుకుంటామా? అందుకే దీనిమీద డిబేట్ చేసుకోవలసిన అవసరం వుంది. నీటి నిల్వలు మూడు, నాలుగు రోజుల్లో వచ్చిన వాటిని ఖరీఫ్ పంటకు ఇవ్వలేదనే ఆరోపణ చేయడం సద్విమర్శ కాదనే వాస్తవాన్ని గుర్తుచేస్తున్నాను. అదే విధంగా ప్రభుత్వం యొక్క అలసత్వం, బాధ్యతారాహిత్యం కానేకాదని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. అదే విధంగా ఆరు సంవత్సరాల కాలపరిమితి విధించారు కదా, ఆ అంచనాలు పెరిగితే ఏవిధంగా భరిస్తారని నరేంద్రగారు అడిగారు. ఆరు సంవత్సరాల కాలపరిమితిని దృష్టిలో పెట్టుకుని కంటిన్‌జెన్సీగా రూ. 4444 కోట్లలో ప్రపంచబ్యాంకు సూచనల మేరకు కేటాయింపులు జరిగిన వాస్తవాన్ని, ప్రాజెక్టులను దృష్టిలో ఉంచుకొని నిర్ణయించుకున్న దానిని ఇక్కడ చెబుతున్నాను. వచ్చే వారం అసెంబ్లీ సమావేశాలు మధ్యాహ్నం పూట లేని సమయంలో తప్పని సరిగా సభ్యులతో సమావేశం జరిపి వారి సూచనలను, సలహాలను తీసుకునే విధంగా చర్యలు తీసుకుంటాం . ఇప్పుడు ప్రశ్నోత్తరాల సమయం కాబట్టి ... I do not have much time and I it is not possible for me to explain all these things during Question Hour. Definitely I will call for a meeting next week. There is no hiding from the Government. Any demand or any suggestion is invited from the Members during the said meeting.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు : ప్రపంచబ్యాంకు షరతుల గురించి చెప్పలేదు అధ్యక్షా .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మినిష్టర్‌గారు దానిపై వచ్చే వారమే మిమ్మలనందరినీ సమావేశం ఏర్పాటు చేసి పిలుస్తామన్నారు, అప్పుడు దాని గురించి సమగ్రంగా చర్చించుకోండి . There will be a meeting specifically on this question.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం)

మినిష్టర్‌గారూ, తుమ్మల నాగేశ్వరరావుగారు అడిగిన విషయం గురించి చెప్పండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ఈ అప్పు తీసుకోవడానికి ఏవిధమైన కండిషన్స్ లేవని స్పష్టంగా చెబుతున్నాను. I am standing here on the Floor of the House and making this statement. If you get any information, you can come to the meeting and present it. There are no such conditions.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు : కండిషన్స్ లేవని ఎందుకు చెబుతారు?

(At this juncture, some of the TDP Members rushed into the well demanding the Government to inform the House about World Bank Conditionalities)

MR. DEPUTY SPEAKER: I have been so liberal on this question. I have given 35 minutes for this single question. Kindly conclude.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ః నాగార్జున సాగర్ చివరి భూములకు నీరు ఎలా ఇస్తారు?

(తెలుగుదేశం సభ్యులచే అంతరాయం )

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(కుప్పరి) ః అధ్యక్షా, నేను మీద్వారా మంత్రిగారిని అడిదేమంటే, ఎవరైనా అప్పు ఇచ్చేవారు ఫ్రీగా ఇస్తారా? మంత్రిగారు ఏమీ కండిషన్స్ లేవని మాట్లాడుతున్నారు. అవన్నీ అవసరం లేదు అధ్యక్షా, మంత్రిగారు ప్రపంచబ్యాంకు అగ్రిమెంటును ఈ హౌస్‌లో పెట్టమనండి, క్లారిఫికేషన్ వస్తుంది, అప్పుడు దాని మీద మాట్లాడుకుందాం , మంత్రిగారు దానికి ఒప్పుకుంటారేమో కనుక్కోండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః చెప్పండి మినిష్టర్‌గారూ. When you call for the meeting?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య ః వచ్చే వారమే గౌరవ శాసనసభ్యులతో సమావేశం ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో ఇవన్నీ కూడా ప్రస్తావించినపుడు ప్రభుత్వం వాటికి సమాధానం చెప్పడానికి సిద్ధంగా వుంది.

(తెలుగుదేశం సభ్యులచే అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః మినిష్టర్‌గారు చెప్పిన సమాధానం మీరు విన్నారా? సభ జరుగుతున్నపుడు సాయంత్రం పూట మీటింగ్ కాల్‌ఫర్ చేస్తామని చెప్పారు, అంతకన్నా ఎక్కువ ఒత్తిడి తీసుకరాకండి.

**(టిడిపి సభ్యుల నుంచి అంతరాయం)**

Now, we will leave it there. Question No.82(1333)

## తెరచివుంచిన బోరుబావులలో పడి పిల్లల మృతి

ప్రశ్న నెం.82(1333)

సర్వశ్రీ జి. వీరశివారెడ్డి(కమలాపురం), బి.సారయ్య(వరంగల్ ఈస్ట్), జి. రవికుమార్(అద్దంకి), ఆర్. సూర్యప్రకాశరావు(రాజమండ్రి సిటీ), జి. వెంకటరమణా రెడ్డి(భూపాలపల్లి), పేర్ని వెంకటరామయ్య (మచిలీపట్నం) – గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలోని ఓపెన్ బోరు బావులలో పడిపోవడం వల్ల అనేక మంది పిల్లలు తమ ప్రాణాలను కోల్పోయిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే అట్టి ఓపెన్ బోర్ బావులను మూసి వేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి;

ఇ) అందుకు బాధ్యులైన వ్యక్తులపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

గ్రామీణాభివృద్ధి, ఐకెపి, పింఛనులు, ఎస్‌హెచ్‌జియస్, ఎన్ఆర్ఇజిపి శాఖా మంత్రి ( శ్రీ వట్టి వసంతకుమార్):

అ) ఇటీవల ఓపెన్ బోరు బావులలో పడిపోయిన రెండు సంఘటనలు పిల్లల మృతికి దారి తీశాయి. ప్రకాశం జిల్లాలో ఒకటి, వరంగల్ జిల్లాలో మరొకటి.

ఆ) వదలి వేసిన ఓపెన్ బోరు బావులకు మూతలు పెట్టే చర్యను జిల్లా పాలనా యంత్రాంగం చేపడుతున్నది.

ఇ) జిల్లా పాలనా యంత్రాంగం భారత శిక్షాస్మృతిలోని నిబంధనల క్రింద నిర్లక్ష్యానికి బాధ్యులైన వ్యక్తులపై చర్యను తీసుకుంటున్నది.

ఉ.9.40

ప్రశ్న నెం.81(1719)(కొనసాగింపు)

(అంతరాయం)

శ్రీ కె. దయాకరరెడ్డి(మక్తల్): మేము అడిగేది రైటు కాదా? హౌస్‌లో వరల్డ్‌బ్యాంక్ అగ్రిమెంట్ డాక్యుమెంట్ పెడతారా, పెట్టరా? అంత పచ్చి అబద్ధం చెబితే ఎట్లా?

మిస్టర్ డెప్యూటి స్పీకర్: ఇది చాలా అన్‌ఫెయిర్. I have been very liberal with you. దయాకరరెడ్డిగారూ, ప్లీజ్, మీరు అట్లా చేయవద్దు, కూర్చోండి, that is not correct. You will be setting a wrong precedent if you do that. That is not correct. He has already agreed to call for a meeting. Go through the document. If you are not satisfied, you can definitely consult the Hon'ble Speaker in the BAC. Then we can talk about it, కూర్చోండి. Please sit down.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్: మీటింగ్‌లో డాక్యుమెంట్ ఇస్తున్నారా, లేదా చెప్పమనండి.

MR. DEPUTY SPEAKER: He has agreed to place the document. కూర్చోండి, మీరు ఒక్క నిమిషం కూర్చోండి, ముఖ్యమంత్రిగారు మాట్లాడతారు.

(ఈ సందర్భంగా తెలుగుదేశంపార్టీకి చెందిన గౌరవసభ్యులు తమకు కేటాయించిన సీట్లలో ఆసీనులయ్యారు.)

డా. కె. రోశయ్య(ముఖ్యమంత్రి): అధ్యక్షా, గౌరవనీయులైన సభ్యుల ఆందోళన చూసి మంత్రిగారు సమావేశాన్ని ఏర్పాటుచేసి చర్చిస్తానని చెప్పారు. చర్చలు జరిగిన తరువాత వారికి ఇంకా తృప్తి కలగకపోతే మరల ఇక్కడ ప్రస్తావన చేయండి, అవకాశం ఇస్తామని తమరు చెప్పారు. మరొక విషయం ఏమంటే ఇంతవరకు అగ్రిమెంట్ పూర్తికాలేదు. వరల్డ్‌బ్యాంక్‌నుండిగాని, ఐ.ఎమ్.ఎఫ్.నుండిగాని లేక మరొకరివద్దనుండిగాని లోన్ అసిస్టెన్స్ తీసుకోవటం ఈ రాష్ట్రానికి కొత్త కాదు. ఇదివరలో కూడా కొన్ని ప్రాజెక్ట్‌లకు తెచ్చాము. వరల్డ్‌బ్యాంక్‌తో మనం చేసుకునే ఒప్పందం శాసనసభలోగాని, మరొకచోటగాని ఓపెన్ డాక్యుమెంట్‌గా పెట్టవచ్చా, లేదా అనే దానిపై చంద్రబాబునాయుడుగారూ మీరు ఆలోచన చేయండి. ఇంకా అగ్రిమెంటే కాలేదు. మీకు

ఉన్నటువంటి డౌట్స్ ఎక్రాస్ ది టేబుల్ క్లియర్ చేయటానికి సిద్ధంగా ఉన్నాము. మీరందరూ కూడా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటానికే ప్రయత్నిస్తున్నారు. మంత్రిగారి భావన కూడా అదే. లక్ష్యం ఒకటే అయినప్పుడు అభిప్రాయ బేధాలు ఉండవలసిన అవసరం లేదు. కూర్చుని మాట్లాడండి. ఇంకా తృప్తి కలగకపోతే స్పీకర్‌గారికి చెప్పండి, ఒక మార్గం చేసుకుందాము. దయచేసి దీనిపై ఇంకా టైమ్‌ను వేస్ట్ చేయకుండా ఎక్రాస్ ది టేబుల్ మాట్లాడుకుందాము.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ వరల్డ్‌బ్యాంక్, ఐ.ఎమ్.ఎఫ్.లతో ఇంకా ఒక అండర్‌స్టాండింగ్‌కు రాలేదని, అగ్రిమెంట్ చేసుకోలేదని, లోన్‌వంటివి అన్నీ ఫైనలైజ్ కాలేదని చెప్పారు. సంతకం కాలేదని చెప్పారు. అయితే ప్రిలిమినరీ రిపోర్ట్‌కు, ఒక అండర్‌స్టాండింగ్‌కు వచ్చారు. అందులో భాగంగానే నేను మిమ్మల్ని అడుగుతున్నాను. 108 కోట్లు ఖర్చుపెట్టి 500 మీటర్లు పెడుతున్నారు. ఇది వాస్తవం అవునా, కాదా? Is it not the condition? ఎటువంటి కండిషన్ లేదని మంత్రిగారు అంటారు. మీరు ఏమంటున్నారంటే ఆ రిపోర్ట్ పెట్టటానికి వీలు కాదు, ముఖ్యమంత్రిగా పనిచేసిన నాకు కూడా ఐడియా ఉందని అన్నారు. గతంలో మీరు ఎన్నిసార్లు మాట్లాడారు? సావర్నిటీని తాకట్టు పెట్టాను, వరల్డ్ బ్యాంక్ జీతగాడని మాట్లాడిన మీరు ఈరోజు మీటర్లు ఎట్లా పెడతారని నేను అడుగుతున్నాను. ఆ విషయం మీరు స్పష్టంగా చెప్పండి. ఇప్పుడే Breach of Privilege జరిగింది. We are very clear. ఎలాంటి కండిషన్స్ లేవని మంత్రిగారు అంటున్నారు. మీరేమో మీటర్లు పెడతామని చెబుతున్నారు. రైతులలో ఆందోళన ఉన్నది. దీనిని మనం క్లారిఫై చేయవలసిన అవసరం ఉన్నది.

డా. కె. రోశయ్య: క్వశ్చన్, ఆన్సర్స్ సమయంలో నేను ఎక్కువ సమయం తీసుకోవటం కరెక్ట్ కాదు. ముఖ్యంగా ప్రతిపక్ష నాయకులు ఒక మాట చెప్పారు. ఇదివరలో కొన్ని ఆరోపణలు చేశామని చెప్పారు. ఇదివరలో కొన్ని కండిషన్స్‌కు లోబడి బారోయింగ్స్ చేసినప్పుడు మీపైన ఆరోపణలు చేసిన మాట వాస్తవం. మీకు గుర్తుచేస్తున్నాను, ఈ ప్రభుత్వం బాధ్యతలు తీసుకున్న తొలి రోజుల్లో ఒక ఏడాదిపాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వరల్డ్‌బ్యాంక్ ఒక్క రూపాయి కూడా ఇవ్వమన్నారు. లెండర్‌గా మీకు ఎలా గౌరవం ఉండాలని కోరుకుంటారో బారోయర్‌గా రాష్ట్రప్రభుత్వానికి కూడా ఒక పద్ధతి ఉంటుంది. మీరు చెప్పిన కండిషన్స్ అన్నీ మేము అంగీకరించలేమని మనం కూడా ఊరుకున్నాము. ఒక సంవత్సరం అయిన తరువాత వారంతట వారే డిస్కషన్‌కు ముందుకు వచ్చారు. నేను కూడా ఆరోజు యాక్సిడెంటల్‌గా ముఖ్యమంత్రిగారితోపాటు ఢిల్లీలో ఉన్నాను. ఇండియాలో ఉండే వరల్డ్‌బ్యాంక్ వైస్ ఛైర్మన్ ఎవరో ఒకాయన మన గెస్ట్‌హౌస్‌కు వచ్చి కూర్చుని మాట్లాడారు. మొట్టమొదట్లో మేము ఒక అపోహపడ్డాము, వరల్డ్‌బ్యాంక్‌ను మీరు ఏవో అన్నారని, అవి, ఇవి, ఏవో చెప్పారు. ప్రైవేట్‌గా మాట్లాడిన మాటలు బహిరంగంగా చెప్పటం భావ్యం కాదు. మేము మీకు స్నేహితులుగా ఉండి లోన్ అసిస్టెన్స్‌క్రింద సహాయంచేయటానికి సిద్ధంగా ఉన్నామని వారు చెప్పిన రోజున నేను కూడా అక్కడ ఉన్నాను. మొట్టమొదట్లో అనలేదని నేను చెప్పటంలేదు. కాంగ్రెస్‌పార్టీ వైపునుండి, కమ్యూనిస్టులనుండి ఆరోజు అప్పు తీసుకువచ్చినప్పుడు అన్నాము. మీరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆరోజు కాంగ్రెస్‌పార్టీ మీరు వరల్డ్‌బ్యాంక్‌కు తాకట్టుపెట్టారని అన్న మాట వాస్తవం. కాని ఆ షరతులు కొన్ని మారాయి, సరళం చేసుకున్నాము. అందువలన నేనదేమంటే డిస్కస్ చేయండి. ఆ డిస్కషన్స్‌లో మీకేమైన సందేహాలు వస్తే, yes, it is open.

MR. DEPUTY SPEAKER: We will leave it there. I think all of you cooperate. Chandrababu Naidu garu, ఇది క్వశ్చన్ అవర్. We can't make it a debate. How can we make it a debate?

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, మేము మీకు కోఆపరేట్ చేస్తాము. మీరు అనేది ఏమంటే ఎలాంటి కండిషన్స్ లేకుండా మీకు లోన్స్ ఇచ్చారని అంటున్నారు. అగ్రిమెంట్‌లో ఎటువంటి కండిషన్స్ లేకుండా వారే వాలంటరీగా వచ్చారని అంటున్నారు. గతాన్ని మీరు ఒక్కసారి గుర్తుచేసుకుంటే నేషనల్ లెవెల్లో మాత్రమే లోన్స్ ఇచ్చే పరిస్థితి ఆరోజు ఉండేది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు మాత్రమే ఇచ్చే పరిస్థితి ఉండేది. వారు మనకు pass on చేసేవారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఫస్ట్ టైమ్, భారతదేశంలోనే కాదు, ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా సబ్ నేషనల్ లెవెల్లో, రాష్ట్ర స్థాయిలో ఋణాలు ఇవ్వటానికి ప్రపంచబ్యాంక్ ముందుకు వచ్చింది. చాలావరకు గ్రాంట్ ఇచ్చారు, డి.ఎఫ్.ఐ.డి.ద్వారా గ్రాంట్ కూడా ఇప్పించారు. నేను రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆరోజు నిర్ణయాలు తీసుకుంటే మీరు చాలా విమర్శలు చేశారు. సి.పి.ఐ. (ఎమ్) మాత్రమే కాదు, మీరు కూడా ఆరోపణలు చేశారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో మీరు ఉండి, ఒక నేషనల్ పార్టీగా మీరు ఉండి, నన్ను ఎన్ని రకాలుగా విమర్శించాలో అన్ని రకాలుగా విమర్శించారు. నన్ను ప్రపంచబ్యాంక్ జీతగాడని అన్నారు. నేను ఇప్పుడు అడుగుతున్నాను. మీరు మీటర్లు పెడుతున్నారా? కాదు, ఏమిచేస్తున్నారు? మీకు కండిషన్స్ ఏమీ లేవు. అగ్రిమెంట్ లేదా? అగ్రిమెంట్ ఇక్కడ పెట్టటానికి మీకు బాధ ఉంటే స్పీకర్‌గారి ఛేంబర్‌లో పెట్టండి, మేము చూస్తాము.

MR. DEPUTY SPEAKER: We will leave it there. We cannot go on debating like this. I am convinced by the Minister's reply. There will be a meeting. Please attend the meeting. If any further clarifications you want, we can discuss. Then we can debate on this, if necessary. We will leave it.

SRI PONNALA LAKSHMAIAH: I have to clarify a point. The message has gone to the people saying that the Government is putting metres. On that, I want to give a clarification. నేను సంబంధిత శాసనసభ్యులతో సమావేశం ఏర్పాటుచేసి పూర్తి వివరాలు చర్చిస్తానన్న నేపథ్యంలో కూడా గౌరవ ప్రతిపక్ష నాయకులు మరలా దానిని ప్రస్తావనచేసి మేమేదో మీటర్లు పెడుతున్నట్లు, ఆ మీటర్లు ప్రపంచబ్యాంక్ షరతులమేరకు పెడుతున్నట్లు చేస్తున్న కార్యక్రమం ఏదైతే ఉందో అది తప్పుడు సమాచారంతో చేస్తున్న కార్యక్రమం. నీటి పంపిణీ సక్రమంగా జరగటానికి వారి ప్రభుత్వ కాలంలో వాటర్ యూజర్స్ అసోసియేషన్ ఏదైతే భాగస్వాములుగా చేశామో ఆ భాగస్వాముల మద్దతుతో నీటివ్యవస్థ మెరుగుపరచటానికి చేసే కార్యక్రమంలో, ఎగువన ఉన్నవారు ఎక్కువ నీటిని వాడుతున్నారనే విషయాన్ని దృష్టిలో పెట్టుకుని, అందరికీ కావలసిన నీటిని అందచేయటానికి చేసే ప్రయత్నంలో భాగంగా మాత్రమే చేస్తున్నాము. దీనిపై వారు తప్పుడు సమాచారం ఇస్తున్నారు.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవసభ్యులు స్పీకర్ పోడియంవద్దకు వచ్చారు.)

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు: సర్, మైక్ ఇవ్వండి.

(INTERRUPTIONS)

MR. DEPUTY SPEAKER: What is this? Is it the right type of behaviour? I have given you 45 minutes on this Question. You are still agitating like this. Is it correct? Please go back. Please sit down. ఇతర సభ్యుల ప్రశ్నలు మీకు అవసరం లేదా? అంటే మీ ప్రశ్నకు సమాధానం వచ్చిన తరువాత హౌస్ ఎడ్‌జర్న్ చేస్తే సరిపోతుందా? ఇది మొట్టమొదటి ప్రశ్న. దీనిపై 45 నిమిషాలు చర్చించుకున్నాము. పూర్తిస్థాయిలో చర్చ ఏర్పాటుచేయటానికి మంత్రిగారు ముందుకు వచ్చారు. ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పారు. ఇంకా మీరు సంతృప్తి చెందకపోతే ఎట్లా? కరెక్ట్ కాదండీ, please go back. Restore order in this House. Please go back. Muddu Krishnama Naidugaru, advise the members. Please go back. This is not correct; please ask them to go back.

(INTERRUPTIONS)

ఉ.9.50

పూర్తి స్థాయిలో మాట్లాడడానికి అవకాశం ఉంది. ప్లీజ్ గో బ్యాక్. ఇది కరెక్ట్ కాదు. ముఖ్యమంత్రిగారు చెప్పారు కదా.

(తెలుగుదేశం సభ్యులు పోడియం వద్ద నుండి వెళ్లి తమ తమ సీట్లలో కూర్చున్నారు.)

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: మా నాయకుడు అడిగారు, ముఖ్యమంత్రిగారు చెప్పారు. మరల ఎందుకు డిఫర్ అవుతున్నారు?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ముఖ్యమంత్రిగారు ఇంటర్‌వీన్ అయి రెండుసార్లు సమాధానం చెప్పారు. మంత్రిగారు ఏ విధంగా సమాధానం చెప్పడానికి ముందుకు వచ్చారో ఆ విధంగానే చేస్తారు. గౌరవసభ్యులను ఆహ్వానించి, ఆల్ పార్టీల వారిని పిలిపించి సమగ్రంగా చర్చించడానికి ప్రిపేర్డ్‌గా ఉన్నారు. Please don't waste the time of the House.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, మీరొకసారి రికార్డు చూడండి. మంత్రిగారికి ఎదురు దాడి చేయడం, తప్పులు చేయడం, అసత్యాలు చెప్పడం అలవాటు అయిపోయింది. ముఖ్యమంత్రిగారిని అడిగాను, వారు సమాధానం చెప్పారు. మీటింగ్ అయిన తరువాత మాట్లాడవచ్చునని మేము కూర్చున్నాము.మంత్రిగారు చాలా తెలివిగా మాట్లాడుతున్నారు. ఎక్కడా డిస్‌కనెక్ట్ చేయలేదని అన్నారు. మా ఎమ్ఎల్ఏ ఇన్‌ఫర్మేషన్ తెచ్చి ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాము. మాడుగుల నియోజకవర్గంలోని చోడవరంలో జరిగింది. మంత్రిగారు ఇలాంటి అసత్యాలు చెబితే ఎలా? కండిషన్సు పెట్టమన్నాము, పెట్టనని అన్నారు. మీటింగ్ పెడితే డిస్కస్ చేద్దామన్నారు. ఒ.కె. ఒప్పుకున్నాము.కనీసం అది కూడా కాకుండా.....

ఈయనకు పెద్ద తెలివి అయిపోయింది. అందుకే ఈ రోజు తెలివితోనే మాట్లాడుతున్నారు.

(కాంగ్రెసు సభ్యుల నుండి అంతరాయం)

అవునండీ ఆ తెలివితోనే ఇలా తయారైంది. కాంగ్రెసు పార్టీ నల్గొండలో మీటర్సు పెడుతుంటేనే పగులగొట్టిన పార్టీ ఇది. వరల్డ్ బ్యాంకుతో అండర్‌స్టాండింగ్‌కు వచ్చి మీటర్సు పెడుతున్నారు. అది రైతులకు శాపంలాగా మారుతుంది. ఇప్పుడు మీరు వాలంటరీగా పెడుతున్నామని ఎస్టాబ్లిష్ చేశారు. టెండర్సు పిలిచారు దాని గురించి చెప్పమనండి.

డా. కె. రోశయ్య: అధ్యక్షా, ఈ ప్రశ్న పైన చాలా సమయం అయిపోయింది. మీటింగుకు హాజరుకండి. చంద్రబాబుగారు మాట్లాడుతూ నేను మాట్లాడిన దానిలో, వారికి అండర్‌టేకింగ్ లేదు, సంతకం పెట్టామని అనడం న్యాయం కాదు. మీకు అవసరమైతే బ్యాంకులో రూ.10 వేలు తీసుకోవాలంటే సంతకం పెట్టకుండానే ఇస్తారా? మీకు అవసరం లేదనుకోండి కాని పద్ధతి చెబుతున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: మేము అదే చెప్పాము.

డా.కె.రోశయ్య: వరల్డ్ బ్యాంకు అయినా అగ్రిమెంటులో కండిషన్సు ఎలా ఉన్నాయో చూడాలి. గతంలో బారో చేసినప్పుడు ఆ రోజు కండిషన్సు ఏమి ఉన్నాయి? మీరున్నప్పుడు, నేను ఉన్నప్పుడు అనే కాదు. ఇప్పుడు బారో చేసే ప్రయత్నం ఫైనల్ స్టేజ్ ఉన్న వాటికి కండిషన్సు ఉన్నాయి. వ్యత్యాసం ఉందా, లేదా? దయచేసి చూడండి. మమ్ములను అప్పుడు తప్పు పట్టరు. కండిషన్సు ఉన్నాయి అని అంటే మీకు సంపూర్ణమైన అధికారం ఉంది. మేము జవాబు చెప్పవలసిన అవసరం ఉంది. ఇది ఇంతటితో ఆపితే బాగుంటుంది.

**SRI PONNALA LAXMAIAH: (Without mike) Sir, you have to give me an opportunity to speak. In case, you will not give me an opportunity, kindly remove their words from the records.**

**డిప్యూటీ స్పీకర్: ఇందాక చెప్పారు. Minister garu, I have already advised you. This is not proper. I will certainly go through the records. Kindly leave it there. ఇందాక మంత్రిగారు సమాధానం చెప్పారు. సారయ్యగారూ మాట్లాడండి.**

**ప్రశ్న నెం.82(1333)(కొనసాగింపు)**

శ్రీ బి.సారయ్య: మంత్రిగారు మాట్లాడినప్పుడు హామీ ఇవ్వడం జరిగింది. బోరు బావులు అన్నీ మూసివేసి ఇలాంటి త్రవ్వకాలు జరగకుండా చేస్తామని హామీ ఇచ్చారు. హామీలు హామీలుగానే మిగిలాయి. వరంగల్ బోర్ బావిలో పడి ఒక బాలుడు చనిపోవడం జరిగింది. వివిధ డిపార్టుమెంట్సుకు మధ్య అవగాహన లేకపోవడం వల్ల ఇటువంటివి జరుగుతున్నాయి. వాటిపై చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ఇప్పటికైనా బోరుబావులు, గనుల త్రవ్వకాలలో సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రకాశం జిల్లాలో ఆ విధంగానే జరిగింది. వివిధ శాఖల సమన్వయంతో చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్.సూర్య ప్రకాశరావుః ఈ ప్రశ్న 2007వ సంవత్సరంలో అడగడం జరిగింది. అప్పుడు మృతి చెందిన పరిస్థితులను బట్టి అప్పుడు అడగడం జరిగింది. మంత్రిగారు సమాధానం ఇస్తూ ఈ మధ్యకాలంలో ప్రకాశం, వరంగల్ జిల్లాల్లో చనిపోయారని అన్నారు. కోటానుకోట్లు ఖర్చు పెట్టినా మృతి చెందిన వ్యక్తిని మరల సజీవంగా తెచ్చే పరిస్థితి ఉందా? ఎన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినా చనిపోయిన వ్యక్తిని తీసుకురాలేము. జనావాసాల మధ్య 200 అడుగుల లోతున త్రవ్విన పరిస్థితి ఉంది. అటువంటి వాటిలో పడిన వారి పరిస్థితి టివిలలో చూస్తుంటే గుండెజబ్బులున్న వారికి గుండె ఆగే పరిస్థితులు ఉన్నాయి. అందుకని ఈ క్రింది జాగ్రత్తలు తీసుకుంటారా అని అడుగుతున్నాను. లోతుగా త్రవ్విన గోతులలో పడిన వారిని సురక్షితంగా బయటకు తీసుకురావడానికి అవసరమైన ఎక్విప్‌మెంట్ ఫైర్ స్టేషన్లలో అందుబాటులో ఉంచేలాగా సంబందిత మంత్రివర్యులు చర్యలు తీసుకుంటారా? గతంలో నిర్లక్ష్యంకారణంగా త్రవ్విన వాటిలో పిల్లలు పడి మృతి చెందిన ఘటనలో బాధ్యులైన వారికి భారతీయ శిక్షాస్మృతిలో భాగంగా చర్యలు తీసుకుంటామని మంత్రిగారు చెప్పడం జరిగింది. అటువంటి వారికి ఏ విధమైన చర్యలు తీసుకున్నారో చెప్పాలి వారిపై ఎటువంటి కేసులు పెట్టారో తెలపాలి. ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దేన్ క్యూర్ అంటారు. అటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని గతంలో చెప్పారు. మరల రెండు కేసులు జరిగాయని అన్నారు. అటువంటి వారిపై ఏవిధమైన చర్యలు తీసుకున్నారో తెలపాలని కోరుతున్నాను.

శ్రీ గొట్టిపాటి రవికుమార్ః ప్రకాశం జిల్లాలో మెట్ట ప్రాంతంలో దాదాపు 600 అడుగుల పైన బోర్లు వేస్తున్నారు. ప్రభుత్వ పరంగా, ఆర్‌డబ్ల్యుఎస్ డిపార్ట్‌మెంట్ కాని ఎస్‌సి కార్పోరేషన్ ప్రయివేటు వ్యక్తులు కాని వ్యవసాయానికి సంబంధించిన బోర్సు వేసి ఆ బోర్లు పూడ్చకుండా ఉంటున్నాయి. వాటిని అలాగే వదలి వేస్తున్నారు. అటువంటి వారి మీద చర్యలు తీసుకున్నారా? ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ విధంగా మూసివేయని బోర్లను ఎన్ని గుర్తించారు? దీనికి సంబంధించిన అధికారుల మీద ఏమి చర్యలు తీసుకున్నారు? ఇటువంటివి పునరావృతం కాకుండా ఏమైనా చర్యలు తీసుకున్నారా? సంబంధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయడం జరిగిందా?

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావుః గతంలో 2007లో జరిగిన దానిని గురించి సూర్యప్రకాశ్‌రావుగారు అడిగారు. అన్ని చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వం హామీ ఇచ్చింది. సుప్రీంకోర్టు కూడా ఆదేశించడం జరిగింది.అయితే రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు రాష్ట్రం లోపల ఈ బోరు బావులు ఎన్ని ఉన్నాయి, మండల్ వైజ్, గ్రామాల వైజ్‌గా లెక్కలు తీశారా? పాత బావులు ఉన్నాయి, రోడ్డు ప్రక్కన నీరు లేనివి ఏమైనా ఉన్నాయా? అటువంటి వాటిని మీరు గుర్తించారా? దీనిపై ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుందో చెప్పాలి. వరంగల్ జిల్లాలో నా నియోజక వర్గంలో తొర్రూరు మండలంలో ధారావతు అనే చిన్నబాలుడు బోరుబావిలో పడి పోయాడు. టివిలలో చూశాము 24 గంటలు చాలా టెన్షన్‌తో ఉన్నాము. అందరూ టెన్షన్‌తో చూశారు.

ఉ 10.00

కలెక్టరు గారు, యస్‌పి గారు, నేను కూడా అక్కడ 24 గంటలూ రాత్రింబవళ్లు వున్నాము. స్వచ్ఛంధ సంస్థలు చాలా మంది ప్రొక్లెయిన్‌లు కూడా ఇచ్చారు. దాతలు ముందుకు వచ్చి సుమారు 10 లక్షల రూపాయలు ఖర్చు చేశారు. కలెక్టరు గారు, జిల్లా యంత్రాంగం, పోలీసు అందరూ, అదే తీరుగా సింగరేణి

కాలరీస్ వాళ్లు అందరూ వచ్చినా కూడా మొత్తం తీసేదానికి 24 గంటలు పట్టింది. ప్రజలందరూ కూడా చూశారు. అయినా కాపాడలేకపోయారు. ఆ రైతుకు వున్నది 35 కుంటలు. మూడు బోర్లు వేశారు. మొత్తం పూడిక తీయడం వల్ల మొత్తం 35 కుంటలు కూడా మట్టి కప్పబడింది. ఇప్పుడు అతనికి తిండి లేదు, రోడ్డు మీద పడిపోయాడు. ఆ భూమిలో బోరు పడనందున రైతు చాలా దీన పరిస్థితిలో వున్నాడు, అప్పులపాలై వున్నాడు. చనిపోయిన కుటుంబానికి ప్రభుత్వం ఏమైనా ఆదుకుంటుందా? ఎక్స్‌గ్రేసియో ఏమైనా ఇస్తుందా? ఆ రైతు భవిష్యత్తులో వ్యవసాయం చేసుకొనేదానికి హామీ ఇవ్వగలుగుతారా? జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. రేపు ఎవరూ దీని మీద ఏమీ తీసుకోకపోతే ఎవరి మీద యాక్షన్ తీసుకుంటారు? ఎవరికి మీరు ఆదేశాలు ఇచ్చారో స్పష్టంగా తెలియజేయవలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ వట్టి వసంతకుమార్ : అధ్యక్షా, మొట్టమొదటగా ఈ రెండు ఇన్సిడెంట్స్‌లో బోరు బావులలో పడి చిన్న పిల్లలు చనిపోయారు. ప్రకాశం జిల్లాలో పెల్లూరి కార్తీక్ అని 6 సంవత్సరాల బాలుడు పామూరు మండలం, బొట్లగూడు గ్రామంలో 3.8.2007వ తేదీన బోరు బావిలో పడి చనిపోయాడు. గౌరవ సభ్యులు దయాకరరావు గారు చెప్పినట్లు ధరావత్తు మహేష్ అని 2 సంవత్సరాల బాలుడు ఈ మధ్య కాలంలో 17.1.2010 నాడు తొర్రూరు మండలంలో బోరు బావిలో పడి చనిపోవడం జరిగింది. గతంలో 2007వ సంవత్సరంలో ఇటువంటి వాటి పైన చర్యలు తీసుకుంటామని నేను అస్యూరెన్స్ ఇచ్చాను. ప్రత్యేకించి తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలో పాత బోరు బావులు ఎండిపోయినవి గానీ, లేదా కొత్త బోరు బావులు, ఇందాక రవి కుమార్ గారు చెప్పినట్లు ఎక్కువగా బోరు బావులు వేయడం జరిగింది. నీళ్లు పడకపోతే ఓపెన్‌గా వదిలివేసి వెళ్లిపోవడం, దీని మీద చాలా కాలం క్రితమే ఆదేశాలు ఇవ్వడం జరిగింది. పాత బోరు బావుల గురించి చాలా మంది శాసన సభ్యులు గత సమావేశాలలో ఇవి చాలా ప్రమాదకరంగా వున్నాయని, స్కూలుకు వెళ్లే పిల్లలు కూడా చాలా ఇబ్బంది పడుతున్నారని చెప్పడం జరిగింది. వీటన్నింటిని కూడా యన్ఆర్‌జియస్ వర్క్స్ క్రింద అవన్నీ మూసివేయడానికి అని చెప్పి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. జిల్లా కలెక్టర్లకు అందరికీ కూడా ఎక్కడైతే ఈ రకంగా బోర్ వెల్స్ డిగ్ చేసి, వాటిలో నీళ్లు పడకపోతే ఓపెన్‌గా వదిలివేసి వెళ్లారో వాటన్నింటిని కూడా క్యాపింగ్ చేయమని కూడా చెప్పడం జరిగింది. గౌరవ సభ్యులు దయాకరరావు గారు కోరినట్లు ఈ ఏపి యాక్ట్‌కు ఒక ఎమెండ్‌మెంట్‌ను తీసుకొని వస్తూ ఎవరైనా బోరు వేయదలచుకుంటే అటువంటి వాళ్లు ........

( అంతరాయం )

అధ్యక్షా, ప్రశ్న ముందు వేశారు, ముందు సమాధానం చెప్పాను. సప్లిమెంటరీ క్వొశ్చన్స్ అడిగారు దాదాపు 20 నిమిషాల సేపు. నా నుండి సక్రమమైన సమాధానం ఆశిస్తున్నారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : మూడ్ ఆఫ్ ది హౌస్‌ను బట్టి మనం నడుచుకుంటూ వుండాలి.

శ్రీ వట్టి వసంత కుమార్ : సర్, ఈ యాక్ట్‌ను మనం తీసుకొని వచ్చి, దీని ప్రకారం పర్మిషన్ తీసుకున్న వాళ్లందరికీ కూడా ఇన్సూరెన్స్ కవరేజీ పరిధిలోకి తీసుకొని రావడం జరిగింది. దురదృష్టవశాత్తూ ఇప్పటి వరకూ ఈ రాష్ట్రంలోని ఈ యాక్ట్‌లో there is no regulation on rigs. ఈ రిగ్స్ తీసుకొని వచ్చి ఎక్కడ పడితే అక్కడ ఓపెన్‌లో బోర్‌వెల్స్ త్రవ్వుకొని వెళుతున్నారు. దీని మీద ఇంతకు ముందు అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ యాక్ట్‌లో రెగ్యులేటరీ కంట్రోల్ రిగ్స్ మీద, బోర్లు వేసుకోడానికి పర్మిషన్ తీసుకొని వుండాలి.

పర్మిషన్ తీసుకోకపోతే ఇల్లీగల్‌గా బోరు వేస్తున్నట్లుగా వదిలివేస్తాము. Against the norms of the Government, చాలామంది రైతాంగం ఈ యాక్ట్ గురించి తెలిసి, పర్మిషన్ తీసుకోవాలని తెలిసి కూడా అటువంటి కార్యక్రమానికి నోచుకోవడం లేదు. దాని వల్ల ఇటువంటి దుర్ఘటనలు జరుగుతున్నాయి. I am assuring the House ఈ రిగ్స్‌ను రెగ్యులేషన్ పరిధిలోకి తీసుకొని వస్తున్నాము. ఇప్పటికే జిల్లా యంత్రాంగం అందరికీ కూడా ఈ విధంగా బోర్ వెల్స్ త్రవ్వి వదిలిపెట్టినవి ఏవైతే వున్నాయో, వాటన్నింటిని కూడా క్యాపింగ్ చేయమని చెప్పడం జరిగింది. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాము. ఎక్స్‌గ్రేసియో విషయంలో ప్రకాశం జిల్లాలో కార్తీక్ అనే బాలుడు చనిపోయిన దానికి రెండున్నర ఎకరాల భూమిని పొట్లగూడూరులో ఇవ్వడం జరిగింది. ఆ పిల్లవాడి తల్లికి అంగన్‌వాడీలో ఉద్యోగం కూడా ఇవ్వడం జరిగింది. అయితే దురదృష్టవశాత్తూ గౌరవసభ్యులు దయాకరరావు గారు చెప్పినట్లు తొర్రూరు మండలంలో జరిగిన ప్రమాదంలో మహేష్ అనే బాలుడు వాళ్ల సొంత భూమిలో, సొంతంగా వేసుకున్న బోరు బావిలో పడి చనిపోవడం జరిగింది. గవర్నమెంట్ నార్మ్స్ ప్రకారంగా ఈ కుర్రవాడికి ఎక్స్‌గ్రేసియోకి అర్హత లేదు. దయచేసి తమరు దీని గురించి ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తే, ఏమైనా సహాయం చేయడానికి అవకాశం వుంటుంది.

ప్రశ్న నెం. 83(1800)

MR. DEPUTY SPEAKER : Question No.83(1800) is postponed at the request of the Member.

## ఏరేటెడ్ త్రాగునీటి సరఫరా

ప్రశ్న నెం. 84(1633)

సర్వశ్రీ/శ్రీమతి బి. మస్తాన్‌రావు(కావలి), జి. జైపాల్‌యాదవ్(కల్వకుర్తి), దూళిపాళ్ల నరేంద్ర కుమార్, పయ్యావుల కేశవ్(ఉరవకొండ), కె. లలిత కుమారి(శృంగవరపుకోట) – గౌరవనీయులైన గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

(అ) ఆర్.ఓ.ఐ.తో వాయుపూరిత జలాన్ని సరఫరా చేయడానికి అనుమతించిన కంపెనీలు ఎన్నిః

(ఆ) ఈ కార్యక్రమం కోసం నిర్ణయించిన విధివిధానాలేమిటిః

(ఇ) కంపెనీలు సరఫరా చేస్తున్న వాయుపూరిత జలాల ధర ఎంతః

(ఈ) గ్రామీణ ప్రాంతాలలో ఈ విధానంపై కంపెనీలు గుత్తాధిపత్యం చేస్తున్న విషయం వాస్తవమేనాః

(ఉ) అయితే, కంపెనీల గుత్తాధిపత్యాన్ని నివారించడానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

**గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి ( శ్రీ పి. విశ్వరూప్ ):**

(అ) అటువంటి పథకం ఏదీ లేదండీ.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఉ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ జి. జయపాల్‌యాదవ్ ః అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో అటువంటి పథకం లేదని చెప్పడం జరిగింది. మా ఉద్దేశ్యం అది కాదు. మేము రక్షిత మంచినీటి సరఫరా పథకం గురించి ప్యూరిఫైడ్ వాటర్ గురించి ప్రశ్న అడగడం జరిగింది. ఇప్పుడు ఇక్కడేమో ప్యూరిఫైడ్ వాటర్ అనే దానికి లేదు అని చెప్పారు. మేము దానిని తప్పు పట్టడం లేదు. మంత్రిగారు ఈ రక్షిత మంచి నీటి సరఫరా పథకం, ప్యూరిఫైడ్ వాటర్ గురించి రాష్ట్రం మొత్తం కూడా ఇవ్వడానికి వాళ్లు ప్రిపేర్ అయినది వాస్తవమా అని మేము ఈ ప్రశ్న అడిగాము. గౌరవ రాజశేఖర రెడ్డి గారు రెండవసారి ముఖ్యమంత్రి అయిన తరువాత 26.6.2009నాడు జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఈ ప్యూరిఫైడ్ వాటర్‌ను రాష్ట్రం మొత్తం అందించాలని, రెండు రూపాయలకే 20 లీటర్ల క్యాన్‌లు అందించాలని ఒక జిల్లా కలెక్టర్ల సమావేశంలో నిర్ణయం తీసుకున్న మాట వాస్తవమా, కాదా? ఒక్కటే అడుగుతున్నాను ఆదేశాలు కూడా జారీ చేయడం జరిగిందని మేము చదవడం జరిగింది. అదే విధంగా అన్ని గ్రామాలకు కూడా ప్యూరిఫైడ్ వాటర్‌ను మొత్తం 1104 మండలాలకు అందిస్తామని చెప్పడం జరిగింది. అది అబద్ధమా అని ఇక్కడ ఒకసారి చెప్పవలసిన అవసరం వుంది. 15 ఆగస్ట్, 2006 నుండి ఈ రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు కూడా స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా జనాభాలో సగ భాగానికి రక్షిత మంచినీటి సరఫరా లేదు కాబట్టి వారందరికీ అందిస్తాము, ఆ వసతి కల్పిస్తామని చెప్పడం వాస్తవమా? ఆగస్ట్‌లో అందించలేకపోయారు. దానిని నవంబరు ఫస్ట్‌కు ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా అందిస్తామని కూడా చెప్పడం జరిగింది.

ఉ.10.10

అది కూడా చేయడం లేదు. మాకున్నటువంటి సమాచారం ప్రకారం దీని విషయంలో టెండర్లను పిలవడం జరిగింది. మెసర్స్ దక్కన్ పవర్ ప్రొడక్ట్స్, మెసర్స్ వాటర్ వెల్త్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మెసెర్స్ ATM వాటర్ సిస్టమ్స్, మెసర్స్ స్మాట్ ఆక్వా టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, మెసర్స్ స్విస్‌టెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలకు గాను మూడు కంపెనీలు టెండర్‌లో పాల్గొనడం జరిగింది. అది వాస్తవహా కాదా? ప్రభుత్వ నిర్ణయాన్ని ధిక్కరించి అనుమతి పొందిన సంస్థలు వాటర్ సప్లై చేయకపోవడానికి కారణాలు ఏమిటి? ఈ రాష్ట్రంలో సగానికి సగం మంది రక్షిత మంచినీరు లేక ఇబ్బందికి గురవుతున్నారు. రాష్ట్రంలో తీవ్రమైన దాహార్తి ఉన్నటువంటి విషయం వాస్తవమేనా? త్రాగునీటి కోసం ప్రజలు కష్టాలు పడుతున్నారు. దాహంతో అలమటిస్తున్న గ్రామాలు ఎన్నో మంత్రి గారు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. విశ్వరూప్ : అధ్యక్షా, ప్రభుత్వం ఏరేటెడ్ నీరును ఆర్.ఓ.ఐ పద్ధతి ద్వారా చేయుట లేదు. ఏరేటెడ్ నీరు అనగా డిస్టిల్డ్ నీరును శుభ్రం చేయబడిన గాలిని జతపరచి నీటికి రంగు, రుచి, వాసనను పెంచుట అని అర్థం. దీనినే కార్బొనేటెడ్ నీరు అని పిలుస్తారు. నీటి సంబంధిత వ్యాదులను నివారించుటకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభ్రమైన త్రాగునీరును క్యాన్ల ద్వారా గ్రామీణ ప్రజలకు అందించుటకు BSI (Bureau of Indian Standards) ప్రమాణాలతో BOOT పద్ధతి ద్వారా packaged and purified త్రాగునీటిని సరఫరా చేయుటకు నిర్ణయించినది. ఈ పద్ధతిలో త్రాగునీరు అందించుటకు గాను ప్రభుత్వం అయిదు కంపెనీలను గుర్తించినది. 18.07.2009 తేదీన టెండరు పిలవడం జరిగింది. మెసర్స్ దక్కన్ పవర్ ప్రొడక్ట్స్,

మెసర్స్ వాటర్ వెల్త్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మెసెర్స్ ATM వాటర్ సిస్టమ్స్, మెసర్స్ స్మాట్ ఆక్వా టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, మెసర్స్ స్విస్‌టెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలకు గాను ATM వాటర్ సిస్టమ్స్, హైదరాబాద్, స్విస్‌టెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ అనే రెండు కంపెనీలు ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఒప్పందం ప్రకారం 1100 త్రాగునీటి ప్రమాణాలు లేని ఆవాసాలను మొదటి విడతగా చేపట్టవలెను. ప్లాంటు నిర్మాణానికి సరిపడిన స్థలమును గ్రామ పంచాయతీ ద్వారా సంబంధిత కంపెనీలకు అందించవలెను. ప్లాంటుకు అవసమయ్యే నీటిని గ్రామ పంచాయతీ వారు సరఫరా చేయవలెను. సంబంధిత కంపెనీ, గ్రామ పంచాయతీ మరియు సంబంధిత ఉపకార్య నిర్వాహణాధికారి కలిసి త్రిముఖ ఒప్పందం కుదుర్చుకోవలెను

అధ్యక్షా, కంపెనీ వారు బి.ఐ.ఎస్ ప్రమాణాలతో శుద్ధి చేయబడిన నీటిని ప్రతి ఆవాసం / గ్రామాలలోని వారికి సరఫరా చేయవలెను. ఈ నీటిని నిర్ణీత సమయంలో ఉదయం మరియు సాయంత్రం సరఫరా చేయవలెను. కంపెనీ వారు రోజుకు ఇరవై లీటర్ల నీటిని క్యాన్ల ద్వారా ఎస్.సి, ఎస్.టి వర్గాలకు ఒక్క రూపాయి చొప్పున, ఇతరులకు రెండు రూపాయల చొప్పున సరఫరా చేయవలెను. ప్రభుత్వానికి, కంపెనీకి మధ్య ఒప్పందం ఉన్నందువల్ల, నిర్మాణ పని గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షణలో జరుగును. పది సంవత్సరాల తరువాత ఈ ప్లాంటు మరియు షెల్టర్‌ను గ్రామ పంచాయతీ వారికి అప్పజెప్పవలెను. ఈ విధంగా చేయడం వలన ఒకే కంపెనీ ఆధిపత్యం కొనసాగడాన్ని నివారించవచ్చు. గ్రామీణ నీటి సరఫరా విభాగం వారు నీటి యొక్క ప్రమాణాలను ఎప్పటికప్పుడు సరిచూసుకోవలెను.

## హైదరాబాదు నుండి విజయవాడకు నాలుగు లేన్ల రోడ్డు

ప్రశ్న నెం. 85(1322)

శ్రీ డి. సుధీర్ రెడ్డి (లాల్‌హదూర్‌నగర్)-గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా,

అ. హైదరాబాదు - విజయవాడ రోడ్డును నాలుగు లైన్ల రోడ్డుగా మార్చాలని ప్రభుత్వం యోచిస్తున్న విషయం వాస్తవమేనా,

ఆ. అయితే, సదరు రోడ్డు ప్రస్తుతం ఏ దశలో ఉంది,

ఇ. ఎప్పటిలోగా నాలుగు లైన్ల రోడ్డుకు మార్పుచేసి పూర్తి చేయడమవుతుంది?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీమతి గల్లా అరుణకుమారి):**

అ. అవునండీ.

ఆ. **40/0** కి.మీ నుండి **221/5** కి.మి వరకు గల హైదరాబాదు - విజయవాడ సెక్షన్ నాలుగు లైన్లకు సంబంధించిన పని కాంట్రాక్టును **9-10-2009** తేదీగల రాయితీ ఒప్పందంలో మెసర్స్ జిఎంఆర్ - హైదరాబాదు - విజయవాడ ఎక్స్‌ప్రెస్ వే లిమిటెడ్, ఎస్‌పివికి అప్పగించడమయింది. నిర్మాణ పూర్వ కార్యకలాపాలు పురోగతిలో ఉన్నాయి.

ఇ. ఈ ప్రాజెక్టు **2012,** అక్టోబరు నాటికి పూర్తి అయ్యే అవకాశం ఉంది.

శ్రీ డి. సుధీర్ రెడ్డి : అధ్యక్షా, ఈ విజయవాడ నేషనల్ హైవేకి సంబంధించి గత ఇరవై సంవత్సరాల నుండి ట్రాఫిక్ సమస్య ఉంది. హైదరాబాద్, విజయవాడ రోడ్డును నాలుగు లైన్ల రోడ్డుగా మార్చాలన్న విషయం వాస్తవమేనా? అయితే సదరు రోడ్డు ప్రస్తుతం ఏ దశలో ఉంది, ఎప్పటిలోగా నాలుగు లైన్ల రోడ్డుగా మార్చుచేస్తారు? 1470 కోట్ల రూపాయలతో టెండరు ఖరారయ్యింది. అప్పటి నుండి ఇప్పటికా రోడ్డు పనులు మొదలు పెట్టలేదు. దాదాపు అయిదు నెలలు గడిచింది. మార్చి 31 లోపు కొన్ని నిధులను ఖర్చు చేయవలసినప్పటికీ ఇప్పటివరకూ నయా పైసా కూడా ఖర్చుచేయలేదు. 0 నుండి 44 కి.మి వరకూ 8 లైన్ల రోడ్డుగా మార్చేందుకు గతంలో టెండర్లను పిలవడం జరిగింది. దానికి నేషనల్ హైవే అథారిటీ వారు 6 కోట్ల 92 లక్షల రూపాయలను వాటర్ బోర్డ్ అధికారులకు, ఎలక్ట్రిసిటీ అధికారులకు పేమెంట్ చేయడం జరిగింది. అండర్ గ్రౌండ్ వాటర్ పైప్ లైన్స్ కోసం మరియు ఎలక్ట్రిసిటీ పోల్స్‌ను షిఫ్ట్ చేయడం కోసం 1 1/2 సంవత్సరం క్రితం పేమెంట్ చేయడం జరిగింది. ఇప్పటివరకూ ఆ పనులు మొదలుకాలేదు. గత అసెంబ్లీ సమావేశాలలో నేను ఈ ప్రస్తావనను జీరో అవర్‌లో తీసుకొచ్చినప్పుడు అధికారులు స్పందించి కొత్తపేట ఫ్రూట్ మార్కెట్ వద్ద వాటర్ పైప్‌లైన్ పనులు ప్రారంభించారు. కాని చైతన్యపూరి దగ్గరకు వచ్చేసరికి పనులను ఆపివేయడం జరిగింది. అక్కడ పైప్‌లైన్ వేయాలంటే చైతన్యపూరి వద్ద రోడ్డు విస్తరణ పనులు చేయాలి కాబట్టి దానిని ఆపివేయడం జరిగింది చెబుతున్నారు. ఆ పనులు, ఈ పనులు అన్నీ పెండింగ్‌లో పెడితే చాలా ఇబ్బంది అవుతుంది. ఇరవై సంవత్సరాల నుండి ఈ రోడ్డు రద్దీగానే ఉంటుంది. ఎప్పుడు ఈ పనులను మొదలు పెడతారో మంత్రి గారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణకుమారి : అధ్యక్షా, హైదరాబాద్ - విజయవాడ తొమ్మిదవ జాతీయ రహదారికి సంబంధించి 40 కి.మి నుండి 221/5 కి.మి చౌటుప్పల్ మండలం మల్కాపూర్ నుండి కృష్ణా జిల్లా మజూర్‌పేట వరకూ 182 కి.మిను నాలుగు లైన్లగా విస్తరించే పనిని నేషనల్ హైవేస్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ఫేజ్.3లో చేర్చడం అయింది. NHDP ప్రాజెక్టులకు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటీవ్ ఏజెన్సీగా ఉంది. ఈ పనికి సంబంధించిన కాంట్రాక్టును మెసర్స్ జి.ఎం.ఆర్ కుంజీలాల్ కన్సార్షియం కు 09.10.2009 న కేటాయించడం జరిగింది. వీరికి అగ్రిమెంట్ అయిన తేదీ నుండి ఫైనాన్షియల్ క్లోజర్‌కు గడువు ఆరు నెలలు ఉంది. దీనికి 1170 కోట్లరూపాయల వ్యయం అవుతుంది. ఈ పనిని 910 రోజులలో, అంటే అక్టోబర్ 2012 నాటికి పూర్తి చేయవలసి ఉంటుంది. జి.ఎం.ఆర్ వాళ్లు ఏప్రిల్ నెల నుండి పనిని ప్రారంభిస్తారు. ఈ రోడ్డు విస్తరణ కోసం 66 గ్రామాల పరిధిలో నల్గొండ జిల్లాలో 53 గ్రామాలు, కృష్ణా జిల్లాలో 13 గ్రామాలకు సంబంధించి 1089 హెక్టార్ల భూమి అవసరం కాగా, 675 హెక్టార్ల భూమిని సేకరించడం జరిగింది. మిగిలిన 414 హెక్టార్ల భూమి కోసం నేషనల్ హైవేస్ యాక్ట్ ప్రకారం 3(a), 3(d) లను నోటిఫై చేసి 3(g) ని పబ్లిష్ చేసాము. మొత్తం 66 గ్రామాలకు గాను 30 గ్రామాలలో అవార్డులను పాస్ చేయడం జరిగింది. మిగతా గ్రామాలలో భూసేకరణ అవార్డులను పాస్ చేసి, భూయజమానులకు నష్టపరిహారాన్ని ఒక నెలలో అందజేస్తామని నల్గొండ, కృష్ణా జిల్లా అధికారులకు తెలపడం జరిగింది.

ఉ.10.20

ప్రస్తుతం విజయవాడ నుంచి నందిగామ వరకు నలభై కిలోమీటర్లు ఎన్‌హెచ్‌ఏఐ వారు, హైదరాబాదు నుంచి మల్కాపూర్ వరకు నలభై ఒక్క కిలోమీటరు రాష్ట్ర రహదారులు, భవన్లా శాఖలోని జాతీయ రహదారుల విభాగం వారు నాలుగు లేన్లుగా విస్తరణ పనులు పూర్తి చేయడం జరిగింది. హైదరాబాదు నుంచి మల్కాపూర్ వరకు 31 కిలోమీటర్లను 38 కోట్ల రూపాయల వ్యయంతో కేంద్ర ప్రభుత్వ ఉపరితల రవాణా మంత్రిత్వ శాఖ నిధులతో నాలుగు లేన్లుగా విస్తరించడం జరిగింది. దాదాపు ముప్పై కోట్ల రూపాయల వ్యయంతో ఇంప్రూవ్‌మెంట్ పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి. ఈ పనులు 2011 ఫిబ్రవరి వరకు పూర్తవుతాయి. కోదాడ పట్టణం లిమిట్స్‌లో ఎనిమిది కోట్ల రూపాయల వ్యయంతో ఇంప్రూవ్‌మెంట్ పనులు చేపట్టడం జరిగింది. హైదరాబాదు నగర పరిధిలో 10/0 కిలోమీటరు నుంచి 22/0 కిలోమీటరు వరకు ఎనిమిది లేన్లుగా విస్తరించడానికి యుటిలిటీ షిఫ్టింగ్ కోసం ఏపీసీపీడీసీఎల్ వారికి, హైదరాబాదు మెట్రో వాటర్ వర్క్స్ వారికి రూ.6.92 కోట్లు డిపాజిట్ చేయడం జరిగింది. వారు యుటిలిటీస్‌ను షిఫ్ట్ చేశాక ఎస్టిమేట్స్ తయారు చేసి కేంద్ర ఉపరితల రవాణా మంత్రిత్వ శాఖకు సమర్పించడం జరిగింది. అదే విధంగా పెద్ద అంబర్‌పేట వరకు ఎనిమిది లేన్లుగా విస్తరణకు ఇంతకు ముందు చెప్పినట్లుగా 6.92 కోట్ల రూపాయలు డిపాజిట్ చేయడం జరిగిందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

## నెల్లూరు జిల్లా, కొడవలూరులో కిసాన్ ఎస్.ఇ.జడ్. పనులు

ప్రశ్న నెం.86 (1468)

సర్వశ్రీ జి.రవికుమార్, ఆనం వివేకానంద రెడ్డి(నెల్లూరు రూరల్), ఎం.మహీధర్‌రెడ్డి(కందుకూరు), ఎం.చంద్రశేఖర్‌రెడ్డి(ఉదయగిరి), ఎం.ఉగ్రనరసింహారెడ్డి(కనిగిరి), కె.వెంకట రామిరెడ్డి(ధర్మవరం), ఎం.శ్రీధర కృష్ణారెడ్డి (నెల్లూరు సిటీ)– గౌరవనీయులైన భారీ పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈకింది సమాచారం తెలియజేస్తారా;

అ) శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కొడవలూరులో ఏర్పాటుచేయబోయే కిసాన్ ఎస్‌ఈజడ్ పనులు

మందకొడిగా నడుస్తున్నాయన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకోదలచిన చర్యలేమిటి?

**భారీ పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ కన్నా లక్ష్మీనారాయణ) :**

అ మరియు

ఆ) మెస్సర్స్ ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్ కోఆపరేటివ్ లిమిటెడ్(ఐఎఫ్‌ఎఫ్‌సిఓ) (ఇఫ్కో) ద్వారా నెల్లూరులో బహు ఉత్పత్తుల ప్రత్యేక ఆర్థిక మండలి అభివృద్ధి, ఆపరేషన్, నిర్వహణల కోసం 5.5.2008 తేదీన కేంద్ర ప్రభుత్వ వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ లాంఛనప్రాయమైన ఆమోదాన్ని గ్రాంటు చేసింది. ఈ విధమైన వాటిలో కిసాన్ ఇఫ్కో ఎస్‌ఈజడ్ దేశంలో మొదటిదిగా ఉంది.

ఇఫ్కో కిసాన్ ఎస్‌ఈజడ్ లిమిటెడ్, నీటి సరఫరా, గ్యాస్ కేటాయింపు, స్టాంపు సుంకం చెల్లింపు నుండి మినహాయింపు, 1973, ఆంధ్రప్రదేశ్ భూ సంస్కరణల చట్టం కింద గరిష్ట పరిమితులను మించి ఎక్కువ

కమతం భూమి నుంచి మినహాయింపు, వ్యవసాయ భూమిని వ్యవసాయేతర ప్రయోజనాలు వంటి వాటికి మార్పిడి చేయడానికి ఫీజు మినహాయింపు వంటి వివిధ అంశాలపై ప్రభుత్వాన్ని సంప్రదించింది.

కనిగిరి రిజర్వాయరు నుంచి నీటిని సరఫరా చేయడంకోసం 25.1.2010 తేదీ గల సాగునీరు, ఆయకట్టు ప్రాంతాభివృద్ధి శాఖ జీఓఎంఎస్ నంబరు ద్వారా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కిసాన్ ఎస్ఈజడ్‌కు 1.5 ఎంఎంఎస్‌సిడి గ్యాస్‌ను కేటాయించవలసిందిగా కేంద్ర ప్రభుత్వ పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖను రాష్ట్ర ప్రభుత్వం కోరింది. స్టాంపు సుంకం మినహాయింపు, వ్యవసాయ భూమిని వ్యవసాయేతర ప్రయోజనాల కోసం మార్పిడి చేయడానికి ఫీజు మినహాయింపు, గరిష్ట పరిమితిని మించి ఎక్కువ కమతం భూమిపై మినహాయింపు వంటి వాటిపై కిసాన్ ఎస్ఈజడ్ చేసిన అభ్యర్థన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. కేంద్ర ప్రభుత్వ ఆమోదాల బోర్డు, 11.2.2010 తేదీన జరిగిన సమావేశంలో ఇఫ్కో కిసాన్ ఎస్ఈజడ్ ప్రకటనను జారీ చేయడానికి ఆమోదించింది.

అధ్యక్షా, ఈ ప్రశ్నకు సమాధానం పంపించే నాటికి అనగా నిన్న సాయంత్రానికి ఈ సంస్థకు ల్యాండ్ సీలింగ్ పర్మిషన్ ఇవ్వడం జరిగింది. మిగిలిన అనుమతులకోసం వారి వినతులను ప్రభుత్వం పరిశీలిస్తున్నది. పర్స్యుయేషన్‌లో ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం నుంచి ఇంకా నోటిఫికేషన్ రాలేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి నోటిఫికేషన్ వచ్చిన వెంటనే పనులు మొదలుపెడతారు. ఆ నోటిఫికేషన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం వేచి చూస్తున్నది. అవన్నీ వస్తే అప్పుడు ఈ ఎస్ఈజడ్‌ను టేకప్ చేయడానికి సంస్థవారు సిద్ధంగా ఉన్నారు. దీనికి కావలసిన నిధుల గురించి ఏవిధమైన సమస్య లేదు. నోటిఫికేషన్ తొందరలోనే వస్తుంది. ఇన్ ప్రిన్సిపుల్ ఫిబ్రవరి 11వ తేదీన ఒప్పుకుంది కాబట్టి కొంత సమయం పట్టవచ్చు. ఆ సమయంలోపు నోటిఫికేషన్ రాగానే పనులు మొదలుపెడతారని గౌరవసభ్యులకు మీద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి : అధ్యక్షా, ఇఫ్కో కిసాన్ ఎస్ఈజడ్ విస్తీర్ణం ఎంత ఉందో, మంత్రిగారు ఇచ్చిన సమాధానం కూడా అంతే విస్తృతంగా ఉంది. అందుకని ప్రశ్నలు కూడా ఎక్కువగా అడిగేందుకు నాకు విస్తృత స్థాయిలో అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. మీద్వారా మంత్రిగారిని కోరేదేమంటే, కిసాన్ ఎస్ఈజడ్ దాదాపు 2400 ఎకరాలలో ప్రజలకు ఉపాధి, ఉద్యోగ కల్పన, తలసరి ఆదాయం పెరుగుదల కోసం రాష్ట్ర ఆర్థికాభివృద్ధి ధ్యేయంగా భావించినటువంటి డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారి ఆశలకు ప్రతిరూపంగా ప్రతి ఇంటిలో కూడా వెలుగు నిండాలనే ఆలోచనతో ఈ సెజ్‌ను ఏర్పాటు చేయడం నిజంగా చాలా అభినందనీయం. రైతులకు గానీ, మత్స్యకారులకు గానీ వారి కష్టానికి సరైన ప్రతిఫలం రావాలనే ఆ రోజు డా.రాజశేఖరరెడ్డిగారు మొదలుపెట్టిన కార్యక్రమానికి ఆ ప్రాంత ప్రజలు, రైతులు కూడా సహకరించి వేల ఎకరాల భూములను ప్రభుత్వానికి అప్పగించడం జరిగింది. ఇవన్నీ కూడా రైతుల పంట పొలాలు. అటువంటిది ఈరోజు భూముల విలువ లక్షల్లో ఉంది. అటువంటి పొలాలలో దేశంలోనే మొట్టమొదటిసారిగా కిసాన్ ఎస్ఈజడ్ ఏర్పాటు చేయడం మా నెల్లూరు ప్రాంతం చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నాను. మీద్వారా మంత్రిగారిని, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా నేను మనసారా అభినందిస్తున్నాను. అదే విధంగా అక్కడ శంకుస్థాపన చేసి ఇప్పటికి పదిహేను సంవత్సరాలు అయింది. 15 సంవత్సరాల నుంచి అక్కడ ఏరకమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయలేదు. దాదాపు ఇరవై కంపెనీలు అక్కడ పరిశ్రమలు స్థాపించడానికి సంసిద్ధత వ్యక్తం చేసినప్పటికీ అక్కడ సరైన మౌలిక సదుపాయాలు లేనందువల్ల స్థాపించలేకపోయారు. సెజ్‌కు అవసరమైనటువంటి సదుపాయాల కల్పన ఎప్పటిలోగా చేస్తారని అడుగుతున్నాను. పలు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు వివిధ ప్రాజెక్టులకు

సంబంధించిన రిపోర్టు ఏమైనా ఇప్పటిదాకా చేశారా? అదే విధంగా పదిహేను సంవత్సరాల నుంచి రైతుల దగ్గర భూములు తీసుకొని, అందుకు జవాబుదారీతనం లేకుండా పనిచేస్తున్నటువంటి సీఈఓ ఎవరో సభలో తెలియజేయాలని కోరుతున్నాను. 15 సంవత్సరాల నుంచి అటు శాసనసభ్యులకు గానీ, ఇటు మంత్రులకు గానీ ఆయన ఎవరికీ కనబడకుండా, ఎక్కడ ఉంటారో తెలియని పరిస్థితుల్లో మనం ఉన్నాం. మనకే కాదు, ఇఫ్కో, ఛైర్మన్ సహితం ఇంటర్వీన్ అవుతున్నా సీఈఓ గారు ఎక్కడ ఉన్నాడో మాకు అర్థం కావడంలేదు. అందుకని మీద్వారా మంత్రిగారిని అభ్యర్థిస్తున్నాను. అటువంటి సీఈఓ కాకుండా పనిచేసే సీఈఓను అనగా లోకల్ సీఈఓను ఈ సెజ్‌కు ఎవరినైనా వేస్తారా, వేసే అవకాశాలు ఉన్నాయా అని మీద్వారా అడుగుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, గౌరవసభ్యులు మాట్లాడుతూ 2400 ఎకరాలు అన్నారు. 2400 ఎకరాలు కాదు, మొత్తం 2776 ఎకరాలు. శంకుస్థాపన చేసి 15 సంవత్సరాలు అవుతుందని అన్నారు. అది కూడా కరెక్ట్ కాదు. 21.3.2008వ తేదీన దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు శంకుస్థాపన చేరు. మాస్టర్ ప్లాన్‌ను కేంద్ర ప్రభుత్వంలోని సంబంధిత డైరక్టర్‌కు పంపించడం జరిగింది. ప్లాన్లు అన్నీ కూడా తయారైనాయి. ఈ సెజ్‌లో ఇప్పటికే యాభై కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి కాంపౌండ్ వాల్స్, సెక్యూరిటీ గార్డు రూములు నిర్మించడం జరిగింది. The only hurdle is కేంద్ర ప్రభుత్వం నుంచి నోటిఫికేషన్ రావల్సి ఉంది. ఆ నోటిఫికేషన్ ఎపుడు వస్తే అప్పుడు ఆ పనులు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నారు. నిధుల సమస్య అసలు లేదు. దగ్గర దగ్గరగా 108 కలెక్షన్ సెంటర్లు నెల్లూరుకు చుట్టుపక్కల 230 కిలోమీటర్లలో ఏర్పాటుచేస్తారు. ఆగ్రో ఫుడ్ ప్రొడక్ట్స్ గానీ, గ్రీన్ హౌస్ ప్రొడక్ట్స్ గానీ, డెయిరీ యూనిట్లు, ప్రాసెసింగ్ యూనిట్లు గానీ, పౌల్ట్రీ ప్రాసెసింగ్ యూనిట్లు గానీ, లైవ్ స్టాక్ గానీ, దీనివలన సెజ్‌కు అరౌండ్ 230 కిలోమీటర్లలోని రైతులు తాము పండించే పంటలకు వాల్యూ అడిషన్ వచ్చే అవకాశం ఉంది. ఇది రైతులకు చాలా మంచి ఉద్దేశంతో ఏర్పాటుచేసిన సెజ్. సీఈఓ గురించి మిత్రులు అడిగారు. ఈ సెజ్‌కు ఎం.వెంకటేశ్వరయ్య సీఈఓగా ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆ పోస్టింగ్ చేస్తుంది. గౌరవసభ్యులు దాని గురించి ఏమైనా కంప్లైంట్స్ ఉంటే తదుపరి దానిమీద పరిశీలిస్తామని గౌరవసభ్యులకు తమద్వారా తెలియజేస్తున్నాను.

ఉ.10.30

## దేవాలయాల్లో, సన్నాయి బృందాల నియామకం

**ప్రశ్న నెం.87(1593)**

సర్వశ్రీ ఎం.శ్రీధర కృష్ణా రెడ్డి, ఆనం వివేకానంద రెడ్డి, ఎం.మహీధర్ రెడ్డి, ఎం.ఉగ్ర నరసింహా రెడ్డి, జి.రవి కుమార్, ఎం.చంద్రశేఖర్ రెడ్డి, కె.వెంకటరామి రెడ్డి – గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) రాష్ట్రంలోని వివిధ దేవాలయాలలో సన్నాయి ట్రూపు (భజంత్రీలు)ను నియమించే అవసరం ఏదైనా వుందా ;

ఆ) ప్రకటించిన ఈ ఖాళీ పదవులలో నియమించిన అర్హత కలిగిన సన్నాయి ట్రూపు లెన్ని ;

ఇ) సన్నాయి ట్రూపుల నియామకంలో పెద్ద ఎత్తున అక్రమాలు, అవినీతి పద్ధతులు చోటు చేసుకున్న విషయం వాస్తవమేనా ;

ఈ) అయితే, ఈ విషయంలో సంబంధిత అధికారులు ఉదాసీన నైఖరిని చూపుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ?

**దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ గాదె వెంకటరెడ్డి) :**

అ) అవునండీ.

ఆ) 418

ఇ) లేదండీ.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎం.శ్రీధర కృష్ణా రెడ్డి : అధ్యక్షా, వీళ్లను పర్మినెంట్ ఎంప్లాయిస్‌గా ఏర్పాటు చేశారా? ఈ ఇంటర్వ్యూలు ఆయా జిల్లాల హెడ్ క్వార్టర్లలో ఆ దేవళాలకు సంబంధించి నోటిఫికేషన్ ఇచ్చి ఇంటర్వ్యూలు జరిగాయా? 418 ట్రూపులన్నారు. ఏయే దేవస్థానాలకు ఈ ట్రూపులను ఏర్పాటు చేశారు? ఇంపార్టెంట్ క్వశ్చన్ ఏమిటంటే, నెల్లూరుకు సంబంధించి దేవళాలు ఉంటే, ఈ నెల్లూరు ప్రాంతానికి చెందిన వాళ్లకు ఈ దేవళాల్లో అవకాశం కల్పించారా, లేదా? వీళ్లకు పర్మినెంట్ శాలరీ కింద ఏర్పాటు చేస్తున్నారా, ఏ విధంగా నియమిస్తున్నారో సమాధానం కావాలి.

శ్రీ గాదె వెంకటరెడ్డి : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో దాదాపు 2000 దేవాలయాలున్నాయి. ఈ 2000 దేవాలయాలకు భజంత్రీలు అవసరం. కానీ 198 దేవాలయాలకు మాత్రమే 624 మంది భజంత్రీలు ఉన్నందున 2007, సెప్టెంబరులో ఒక సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్రంలో అవసరమైన భజంత్రీలను నియమించుకోవడానికి వీలుగా జీఓఎంఎస్ నెం.138, dt.08.02.2008 న ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడమైనది. తరువాత ఏమి డిసైడ్ చేసారంటే, RJC కేడర్‌కి సంబంధించి 3 సెట్లు, DC కేడర్‌కి సంబంధించి 2 సెట్లు, AC కేడర్‌కి ఒక సెట్, Executive Officer-I కేడర్‌కి ఒక సెట్, ఈ విధంగా డోలు, సన్నాయి, తాళం, శృతి ఇవన్నీ కూడా నోటిఫికేషన్ ద్వారా చేయడమైనది. దీంట్లో ఇల్లీగల్ గానీ, ఇర్రెగ్యులర్ గానీ అపాయింట్‌మెంట్ జరగలేదు. దీనికి క్వాలిఫికేషన్లు కూడా ప్రిస్క్రైబ్ చేస్తారు. ఎవరైతే క్వాలిఫైడ్ క్యాండిడేట్స్ ఉన్నారో వాళ్లనే తీసుకోవాలనే నిర్ణయం కూడా జరిగిందనే మాటను మనవి చేస్తున్నాను. The Courses of qualification for learning Music, Bhajantri are at the evening College of Telugu Viswa Vidyalayam, 4 years Certificate Course ; 2 years Diploma Course; 1 year Kala Praveshika. These are the qualifications required for the appointment of the Bhajantris. అందుకని 460 పోస్టుల భర్తీకి 08.02.2008 తేదీన జారీ చేసిన తరువాత వచ్చిన అభ్యర్థుల క్వాలిఫికేషన్లను దృష్టిలో పెట్టుకొని 418 మందిని తీసుకోవడం జరిగింది. దీంట్లో క్వాలిఫైడ్ లోకల్ అభ్యర్థులను భజంత్రీలుగా తీసుకోవాలనే ఆలోచన ఉంది. లోకల్ అభ్యర్థులకు క్వాలిఫికేషన్ లేకపోయినా రిలాక్స్ చేయడానికి అవకాశం ఉంటే పరిశీలన చేస్తాము. అంతే గానీ గౌరవ సభ్యులు చెప్పినట్లు లోకల్ అభ్యర్థులను తీసుకోక పోవడమనే పద్ధతి ఉండదని మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో RJC కేడర్ పోస్టులు 11 ఉన్నాయి. DC కేడర్ 7, AC కేడర్ పోస్టులు 43 ఉన్నాయి. తరువాత 6A దేవాలయాలు 148, 6B దేవాలయాలు 1141, 6C దేవాలయాలు 36137, మఠాలు 181, ధర్మాదాయాలు, మొత్తం వీటికి సంబంధించి 37602 ఉన్నాయి. ఇంకా అడుగుతారనే ఉద్దేశంతో 6A దేవాలయాల్లో అర్చకులు 1857 మంది, 6 B కింద 1631 మంది, 6 C కింద 33534 మంది ఈ విధంగా మొత్తం 37020 మంది వీటికి సంబంధించి అర్చకులు ఉన్నారని నేను మనివి చేస్తున్నాను.

సెలక్షన్ ప్రాసెస్‌కు సంబంధించి జూన్, 2008 లో పేపర్ నోటిఫికేషన్ కూడా ఇచ్చాము. 08.09.2008 నుంచి 13.09.2008 మధ్య కాలంలో విజయవాడలో ఇంటర్వ్యూలు కండక్ట్ చేయడం జరిగింది. దీనికి ఎక్స్‌పర్ట్ కమిటీ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ప్రసిద్ధ మృదంగ విద్వాంసులు, పద్మశ్రీ ఎల్లా వెంకటేశ్వర రావు గారు, మరియు తిరుపతి నృత్య కళాశాల ప్రిన్సిపాల్ అయిన శ్రీమతి ప్రభావతమ్మ గార్ల సలహా మేరకు సెలక్షన్ చేయడమైనది. 460 భజంత్రీ ట్రూపులు శాంక్షన్ చేయబడితే, 418 భజంత్రీ ట్రూపుల నియామకం జరిగింది. ఇరెగ్యులారిటీస్ గానీ మాల్ ప్రాక్టీస్‌లు గానీ ప్రభుత్వం దృష్టికి రాలేదు. Indifferent attitude అన్నారు కానీ అలాంటిదేమీ ప్రభుత్వం దృష్టికి రాలేదు.

MR.DEPUTY SPEAKER : Krishna Reddy garu, any thing specific, you can give it to the Minister. I cannot allow any more questions.

## వ్యాట్‌లో స్లాబ్ రేటు పెంపుదల

**ప్రశ్న నెం.88(1516)**

సర్వశ్రీ/శ్రీమతి ఎ.రేవంత్ రెడ్డి(కొడంగల్), ఎం.లింగారెడ్డి(ప్రొద్దుటూరు), డి.నరేంద్ర కుమార్, ఎస్.వెంకట వీరయ్య(సత్తుపల్లి), టి.వనిత(గోపాలపురం) – గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

అ) విలువ ఆధారిత పన్ను (విఎటి)లో ప్రస్తుతమున్న స్లాబ్ రేటును పెంచడానికి ప్రభుత్వం యోచించిన విషయం వాస్తవమేనా ;

ఆ) అయితే, పెంచాలని ప్రతిపాదించిన స్లాబ్‌వారీ రేట్ల వివరాలేమిటి ;

ఇ) స్లాబ్ రేట్లను పెంచిన తరువాత ప్రభుత్వ ఖజానాకు వస్తుందని అంచనా వేసిన అదనపు ఆదాయం ఎంత ;

ఈ) సదరు రేట్ల వల్ల సామాన్య ప్రజలపై పడే భారమెంత ?

**ముఖ్యమంత్రి తరపున (శ్రీమతి గల్లా అరుణ కుమారి)(రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి) :**

అ & ఆ) మోటారు వాహనాలు (ట్రాక్టర్లు మినహా), టైర్లు, ట్యూబ్‌లు, ఇంజన్ ఆయిల్, లూబ్రికెంట్లు, వైట్ గూడ్స్, సిమెంట్, సిమెంట్ ఉత్పత్తులు, సౌందర్య సాధనాలు, సిగరెట్లు, గుట్కా, ఫర్నీచర్లు వంటి వాటిపై 15.01.2010 తేదీ నుండి విలువ ఆధారిత పన్ను రేటును 12.5 శాతం నుండి 14.5 శాతం పెంచడమయింది.

ఇ) ప్రస్తుత డిమాండ్ స్థాయి ఒకే విధంగా ఉన్నట్లయితే, సంవత్సరానికి సుమారు 850 కోట్ల రూపాయల నుండి 900 కోట్ల రూపాయల వరకు అదనపు ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని అంచనా వేయడమయింది.

ఈ) సంబంధిత వస్తువులను ఉన్నత ఆదాయం వర్గాల ప్రజలు అధికంగా వినియోగిస్తున్నందున, సామాన్య ప్రజలపై ఎటువంటి అనుకున్నంత అదనపు భారం పడదు.

శ్రీ ఏ.రేవంత్ రెడ్డి : అధ్యక్షా, ఈ ప్రశ్నలో ప్రభుత్వానికి బాగా ఆదాయం పెరగడానికి కొన్ని సూచనలు

కూడా ఇచ్చేవి ఉన్నాయి. కొంచెం అదనపు సమయాన్ని కేటాయించాలి. ముఖ్యమంత్రి గారు కూడా ఇక్కడున్నారు. సహేతుకమైన సూచనలు తీసుకొని ప్రభుత్వ ఆదాయం పెంచుతారని ఆశిస్తున్నాను.

MR.DEPUTY SPEAKER : Please be specific.

SRI A.REVANTH REDDY : I am very much specific. అధ్యక్షా, 2005 ఏప్రిల్, ఒకటవ తేదీన కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని తెచ్చేటప్పుడు దేశం మొత్తం మీద ఈ పన్నులన్నీ ఒకే రకంగా తీసుకొని వస్తే ఈ అక్రమ రవాణాను తగ్గించి ఆదాయాన్ని పెంచుకోవడానికి ప్రభుత్వానికి నష్టం జరగకుండా చూడటం అనే ముఖ్య ఉద్దేశంతో ఈ చట్టాన్ని తీసుకొని రావడం జరిగింది. గతంలో ఆర్ అండ్ బి మంత్రి గారు ఈ చట్టానికి సవరణ తీసుకొని వస్తూ గుట్కా మరియు పొగాకుకు సంబంధించిన ఉత్పత్తులను 25 శాతం 12.5 శాతానికి తగ్గించినప్పుడు ఎందుకు ఈ విధంగా తగ్గిస్తున్నారని మేము అడగటం జరిగింది. అంటే ఈ రాష్ట్రంలో ఎక్కువ పన్నులున్నాయి, పక్క రాష్ట్రంలో తక్కువ పన్నులున్నాయి కాబట్టి అక్రమ రవాణా జరగడానికి అవకాశం ఉంది, అక్రమ రవాణాలను నిరోధించలేక పోతున్నాం కాబట్టి దీని పన్నును తగ్గిస్తున్నామని చెప్పారు. ఈరోజు నిత్యావసర వస్తువుల ధరలను 12.5 శాతం నుంచి 14.5 శాతానికి పెంచేటప్పుడు ఈ అక్రమ రవాణా జరుగుతుందని ప్రభుత్వం దృష్టికి రావడం లేదా? ఒకవేళ అక్రమ రవాణా రావడం జరిగితే ఏ విధంగా నిరోధిస్తారో చెప్పాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా దీంట్లో నిరుపేద రోగులు ఉపయోగించే బ్రెడ్ మీద కూడా 4 శాతం పన్నును విధిస్తున్నాం.

దాదాపుగా రూ.900 కోట్ల ఆదాయం కోసం 9 కోట్ల మందిని ఇబ్బందులు పెట్టే పరిస్థితి వచ్చింది. కందిపప్పు, పెసర పప్పు, శెనగపప్పు, మినపప్పులతో సహా ఈరోజు 14.5 శాతం పన్నును ప్రభుత్వం వసూలు చేస్తున్నది. ప్రతి పేదవాడు ఉపయోగించే నిత్యావసర వస్తువుల ధరలు 14.5 శాతానికి పెంచింది ప్రభుత్వం. అదే విధంగా ప్రపంచంలోని అతి తక్కువ పెట్టుబడితో అత్యధిక లాభాలు వస్తున్నాయని పెట్టుబడిదారులే చెబుతున్నారు. అవి మేజర్ మినరల్స్ అని మనకందరకూ తెలుసు. అంటే ఐరన్ ఓర్ గానీ, బాక్సైట్ గానీ ఇతర మినరల్స్ అన్నీ కూడా లక్ష రూపాయలు పెట్టుబడి పెడితే కోట్ల రూపాయలు ఆదాయం వచ్చిందని ఎన్నో సార్లు ఆ వ్యాపారస్థులే ప్రకటించడం జరిగింది. ఈ షెడ్యూల్ I మినరల్స్‌ను షెడ్యూల్ IV లో వ్యాట్‌లో పెట్టి 4 శాతం పన్నును వసూలు చేస్తున్నారు. ఈరోజు మీ ద్వారా నేను ఈ ప్రభుత్వానికి ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. షెడ్యూల్ I మినరల్స్‌ను షెడ్యూల్ VI లో పెట్టి 32.5 శాతం ట్యాక్స్ వసూలు చేసే అవకాశం ఉండి, కొద్ది మంది దగ్గరనే వేల కోట్ల రూపాయల ఆదాయం వచ్చే అవకాశం ఉన్నప్పుడు ప్రభుత్వం ఆ విషయాన్ని పక్కన పెట్టి కోట్ల మందికి సంబంధించిన అంశాలను తీసుకు వెళ్లి దీంట్లో ఇన్‌క్లూడ్ చేశారు. కాబట్టి నేను ఈ రోజు మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని ఒకటే అడుగుతున్నాను, ఈ పేదలకు సంబంధించిన వస్తువులను పన్నుల నుంచి మినహాయించి అత్యధిక లాభాలు వస్తున్న ఎక్స్‌పోర్ట్ చేస్తున్న ఐరన్‌ఓర్‌కు సంబంధించిన వాటిని 4 శాతం పన్ను నుంచి 32.5 శాతానికి పెంచి రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం వేల కోట్ల రూపాయలకు పెంచుకోవడానికి సిద్ధంగా ఉన్నదా?

MR.DEPUTY SPEAKER : Please sit down. Revanth Reddy garu final question please.

శ్రీ ఏ.రేవంత్ రెడ్డి : అధ్యక్షా, నేను ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నది ఒక్కటే. అంతర్జాతీయ విమానాలల్లో తిరిగే వస్తువులకు వ్యాట్ ఫ్రీ చేశారు. అంటే అత్యధిక ధనవంతులు తిరిగి కొనుగోలు చేసే వస్తువులకు సున్నా వ్యాట్ చేస్తున్నప్పుడు పేదలు తిరిగే ఆర్టీసీ డీజిల్‌కు మాత్రం ఈ రోజు 22.5 శాతం పన్ను వసూలు చేస్తున్నారు.

MR.DEPUTY SPEAKER : What is your question?

శ్రీ ఏ.రేవంత్ రెడ్డి : అధ్యక్షా, నా ప్రశ్న ఏమిటంటే ఈ 22.5 శాతం పన్నును 4 శాతానికి తగ్గించవలసిందిగా కోరుతున్నాను. ఐరన్ ఓర్ మరియు మేజర్ మినరల్స్ పన్నును పెంచుతారా అని అడుగుతున్నాను.

ఉ.10.40

శ్రీమతి గల్లా అరుణకుమారి : అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రశ్నను చాలా అనర్గళంగా ఒక స్పీచ్‌లాగా ఇచ్చారు. నిత్యావసర వస్తువులపైన పన్నులనేవి, ట్యాక్స్ పుట్టినప్పటి నుంచి ఉంది. ఈ రోజు క్రొత్తగా పెట్టిందేమిలేదు. ట్యాక్స్ పెంచింది.. లగ్జరీ వస్తువులపైన, ఎవరైతే సంపన్నులున్నారో.. వారి పైన ట్యాక్స్ వేసి, వాటిని తీసుకువచ్చి పేద వాళ్ల కొరకు, అభివృద్ధి కార్యక్రమాలు ఏవైతే ఉన్నాయో.. ప్రభుత్వం ప్రవేశ పెట్టినటువంటి ఆరోగ్య శ్రీ, పెన్షన్లు, ఉచితి విద్యుత్, వై.ఎస్.ఆర్ అభయ హస్తం, రెండు రూపాయలకు కిలో బియ్యం.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ పథకాలున్నాయి. అన్నింటికీ కూడా మరి ఖర్చు పెట్టాల్సిన అవసరముంది. ఇప్పుడు సంక్షేమ పథకాలకు ఖర్చు పెట్టమంటారా, వద్దంటారా? వారు (గౌరవ ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి) నిర్ణయించుకోవాలి. అదేవిధంగా, ఈ పొగాకు ఉత్పత్తుల అమ్మకాలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోవడానికి కారణం, పన్ను రేటు తీరు చాలా ఎక్కువగా ఉందని చెబుతున్నారు. పప్పుల మీద 4 శాతం మాత్రమే ఉంది. మినరల్స్ మీద కూడా 4 శాతం మాత్రమే ఉంది. వీటన్నింటినీ కూడా, ఈ పన్ను రేటు 12.5 శాతం నుండి 14.5 శాతానికి పెంచడం వల్ల రాష్ట్రంలోని అమ్మకాలు ఇతర రాష్ట్రాలకు తరలి పోతాయనడం సరికాదు. ఈ రాష్ట్రంలో జరిగే అమ్మకాలు ఇతర రాష్ట్రాలకు తరలిపోవాలంటే ఇతర రాష్ట్రాలకి మనకి మధ్య రేట్ల వ్యత్యాసం చాలా ఎక్కువగా ఉండాలి. ప్రస్తుతం ఆ తేడా కేవలం 2 శాతం మాత్రమే ఉండటం వల్ల, ఇతర రాష్ట్రాల నుండి వస్తువుల్ని తెచ్చుకోవాలంటే ...

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ ఎ. రేవంత్‌రెడ్డిగారి నుండి సభకు అంతరాయం)

అధ్యక్షా, ఆయన చెప్పినప్పుడు నేను ప్రశాంతంగా విన్నాను. మేము ఇచ్చే సమాధానాన్ని కూడా వారిని వినమనండి అధ్యక్షా. ప్రశ్న వేస్తారు, సమాధానాన్ని వినడానికి ఓపికే ఉండదు.

శ్రీ ఎ.రేవంత్‌రెడ్డి : నా ప్రశ్న అర్థం చేసుకోండి అధ్యక్షా.. ప్రక్క రాష్ట్రాల నుండి ఇక్కడికి వస్తాయని చెబుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణకుమారి : అధ్యక్షా, ఇతర రాష్ట్రాల నుండి వస్తువుల్ని తెచ్చుకోవాలంటే.. రవాణా చార్జీలను అదనంగా చెల్లించాల్సి రావడం వల్ల, ట్రేడ్ డైవర్షన్ జరిగే అవకాశం లేదు. అదేవిధంగా, ట్రేడ్ డైవర్షన్

అనేది పరిశ్రమలు, వ్యాపారులు వినియోగించే ముడిసరుకుల వంటి వస్తువుల విషయంలోనే జరుగుతుంది. అందువల్లనే పారిశ్రామిక, వాణిజ్య వర్గాలు వినియోగించే ఇండస్ట్రియల్ ఇన్‌పుట్స్ మీద పన్ను రేటును పెంచలేదు. అవి ఇప్పటికీ 4 శాతం పన్ను పరిధిలోనే కొనసాగుతున్నాయి. కనుక ట్రేడ్ డైవర్షన్ జరిగే అవకాశం లేదు. తరువాత విమాన ఇంధనం పై పన్నును 4 శాతం నుండి 16 శాతం వరకు పెంచడం కూడా జరిగింది. పన్నును పెంచిన తరువాత కూడా పన్ను రేటు మన రాష్ట్రంలోనే అతి తక్కువగా ఉంది. ఇతర రాష్ట్రాలలో పన్ను రేటు 20 శాతం, అంతకంటే ఎక్కువగా ఉంది. హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో విమానాల రాకపోకలను పెంచి, అంతర్జాతీయ హబ్‌గా రూపొందించడానికి ఈ పన్నును కొంత మేరకు పెంచి, మిగతా రాష్ట్రాలకంటే తక్కువగా ఉండేటట్లు చూడటం జరిగింది.

ప్రశ్న నెం.89(1669)

Mr.DEPUTY SPEAKER: Question No. 89(1669) is postponed at the request of Member, Question No.1375 Minister for Information and Public Relations and Tourism.

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ ఎ. రేవంత్‌రెడ్డిగారు తనకు అవకాశమివ్వాల్సింది గౌరవ డెప్యూటీ స్పీకర్‌గారిని అభ్యర్థించసాగారు)

MR.DEPUTY SPEAKER: What you are asking is supplementary, Mr. Revant Reddy. You know the rules, కూర్చోండి.

SRI A.REVANTH REDDY : It is not a single supplementary, it is a single person supplementary.

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ ఎ.రేవంత్‌రెడ్డిగారికి అవకాశమివ్వాల్సిందిగా ప్రధాన ప్రతిపక్షానికి చెందిన కొందరు సభ్యులు గౌరవ డెప్యూటీ స్పీకర్‌గారిని అభ్యర్థించసాగారు)

మిస్టర్ డెపూటీ స్పీకర్ : వినండి.. మీరు బడ్జెట్ మీద మాట్లాడుకోవచ్చు, డిమాండ్స్ కూడా ఉన్నాయి. సమగ్రంగా దాని గురించి చర్చించుకోవచ్చు. It is not correct, please sit down.

## చారిత్రాత్మక ప్రాంతాల, కట్టడాల అభివృద్ధి

ప్రశ్న నెం.90 (1375)

శ్రీ డి.ఎల్.రవీందా రెడ్డి(మైదుకూరు), శ్రీ ఇ. ప్రతాప్ రెడ్డి (శ్రీశైలం)- గౌరవనీయులైన సమాచార, పౌరసంబంధాలు, పర్యాటక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ) చారిత్రాత్మక ప్రదేశాలను, స్మారక చిహ్నాలను పర్యాటక ప్రోత్సాహక కేంద్రాలుగా అభివృద్ధి చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా ;

ఆ) అయితే, వాటి వివరాలు ఏమిటి ?

**సమాచార, పౌరసంబంధాలు, పర్యాటక శాఖ మంత్రి (డా.జె.గీత):**

అ) అవునండీ.

ఆ) 13వ ఆర్థిక సంఘం గ్రాంట్ల క్రింద, ప్రభుత్వం, రూ.188.30 కోట్లతో 110 స్మారక చిహ్నాల సంరక్షణ, పునరుద్ధరణ పనుల కోసం ఒక ప్రతిపాదనను సమర్పించింది.

12వ ఆర్థిక సంఘం గ్రాంట్ల క్రింద, 96 స్మారక చిహ్నాల పునరుద్ధరణ, సంరక్షణ పనులను చేపట్టడం కోసం రూ.40.00 కోట్ల మొత్తం మంజూరయింది. ఈ పనులు జరుగుతున్నాయి.

2008-09 ఆర్థిక సంవత్సరంలో, 21 చారిత్రాత్మక ప్రదేశాలు, స్మారక చిహ్నాలకు వర్తించిన 5 ప్రాజెక్టుల కోసం కేంద్ర ప్రభుత్వం రూ.125.53 కోట్ల కేంద్ర ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది.

2009-10 ఆర్థిక సంవత్సరంలో, పర్యాటక కేంద్రాలుగా 7 చారిత్రాత్మక ప్రదేశాలను అభివృద్ధి పరచడంకోసం సిఎఫ్ఏ క్రింద ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.11.37 కోట్లను మంజూరు చేసింది.

(ఈ సందర్భంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన గౌరవ సభ్యులు వారి సీట్లను విడిచి ముందుకువచ్చి నిలబడి గౌరవ సభ్యులు శ్రీ ఎ.రేవంత్‌రెడ్డిగారికి అవకాశమివ్వాల్సిందిగా గౌరవ డెప్యూటీ స్పీకర్‌గారిని అభ్యర్థిస్తూ, సభకు తీవ్ర అంతరాయం కలిగించసాగారు)

MR.DEPUTY SPEAKER: Please sit down, I am not allowing.

శ్రీ డి.ఎల్.రవీందా రెడ్డి ః అధ్యక్షా, కడప జిల్లాలో శ్రీ పోతులూరి వీరబ్రంహేంద్ర స్వామివారు జీవసమాధి అయ్యారు. ఆయన రచించిన కాలజ్ఞానం బాగా ప్రాచుర్యం పొందింది. అక్కడ బ్రంహ్మంసాగరని ఒక 18 టీఎంసీల రిజర్వాయర్‌ని కూడా శ్రీమతి సోనియ గాంధీగారు ప్రారంభించారు. అక్కడ గీతారెడ్డిగారు, నేను 1993లో ఒక టూరిజం గెస్ట్‌హౌసు inaugurate చేశాం. అది ప్రస్తుతం dilapidated conditionలో ఉంది, అది ఫంక్షన్ చేయడం లేదు. కాబట్టి, దయచేసి, తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. ఆ ప్రారంభించబడిన టూరిజం గెస్ట్‌హౌసు తిరిగి పునరుద్ధరింపచేసి, అక్కడున్న పరిస్థితులకు అనుగుణంగా తయారుచేయగలరా?

రెండవది.. గత సంవత్సరం అప్పటి మంత్రిగారు, సెక్రటరీగారు నేషనల్ హైవే-18 లో ఒక బ్యూటిఫుల్ లేక్ ఉంది, అక్కడ ఒక way side restaurant ను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ రెండు అంశాలను దయచేసి పరిశీలించాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

(ఈ సందర్భంలో కూడా ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన గౌరవ సభ్యులు వారి సీట్లను విడిచి ముందుకువచ్చి నిలబడి గౌరవ సభ్యులు శ్రీ ఎ.రేవంత్‌రెడ్డిగారికి అవకాశమివ్వాల్సిందిగా గౌరవ డెప్యూటీ స్పీకర్‌గారిని అభ్యర్థిస్తూ, సభకు తీవ్ర అంతరాయం కలిగించసాగారు)

MR.DEPUTY SPEAKER: There are many other forms in which you can come and speak on the demands of the particular department.. Please sit down. కూర్చోండి మీరు.

(అంతరాయం కొనసాగింది)

డా.జె.గీత : అధ్యక్షా, తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియపరిచేదేమంటే.. వారు ఇంతకుముందు చెప్పినట్లుగా, 1993లో అప్పుడు నేను టూరిజం శాఖ మంత్రిగా ఉన్నప్పుడు, వారు శాసనసభ్యులుగా ఉన్నారు. వారు, నేను కలిసి శ్రీ పోతులూరి వీరబ్రంహేంద్ర స్వామివారి మఠం వద్ద ఒక గెస్ట్‌హౌస్‌ని ప్రారంభోత్సవం చేశాము. అక్కడి పరిస్థితులకు అనుగుణంగా రెండు సూట్స్ రెండు డామెట్రీలతో ఆ గెస్ట్‌హౌసుని మేం ప్రారంభోత్సవం చేశాము. దానిని గత సంవత్సరం రెనోవేషన్ చేయడం కూడా జరిగింది. ఆ రెనోవేషన్ తరువాత, అది ఇంకా బాగాలేదంటే.. ఇంకా కాస్త దాని గురించి మేము ఆలోచించి, ఏం చేయాలో చేస్తాం. ఇప్పుడు ఇంకొక విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. బ్రంహ్మంగారి మఠానికి ఒక టూరిజం circuit, సెంట్రల్ ఫండ్స్‌తో కడప టూరిజం circuit అనేది పెడుతూ.. దానిలో భాగంగా బ్రంహ్మంగారి మఠంలో Government of India సెంట్రల్ ఫండ్ ద్వారా రూ.168.97 లక్షల కూడా దీనికి వస్తుంది. అక్కడ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా బాగా డెవలప్‌చేసేదానికి, వాటి వివరాలు కూడా ఇక్కడ ఉన్నాయి. దాదాపు 17 components తో ఈ యొక్క components వివరాలు వారికి కావాలంటే పంపిస్తాను. దానిని పూర్తిగా మేము తీర్చిదిద్దుతామని కూడా చెప్పడం జరుగుతుంది. పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్‌కు ఈ వర్క్ మేం ఇవ్వడం జరిగింది. వారు టెండర్స్ కూడా call for చేశారు. Tenders call for అయిన తరువాత, on 11.01.2010 న దాని కాంట్రాక్టర్‌ని కూడా వారు డిసైడ్ చేశారు. తొందరలో ఆ యొక్క పనులు కూడా మేము ప్రారంభిస్తామని చెప్పి, శుభవార్తను కూడా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాము. ఆ విధంగానే wayside amenities గురించి కూడా గౌరవ సభ్యులు అడిగారు. Wayside amenities గురించి వారు అడుగుతూ, నేషనల్ హైవే-18 మీద అంటే కడప – కర్నూలు మధ్య ఉన్నటువంటి four line Highway మీద అంటే కాజీపేట వద్ద ఒక Way side amenity ఇవ్వమని అడిగారు. వారికి నేను గుర్తు చేయడమేమిటంటే, మాకు కొన్ని నిబంధనలు ఉన్నాయి. దాని ప్రకారం నేషనల్ హైవే మీద ఒక వంద కిలోమీటర్ల గ్యాప్ ఉండాలి. స్టేట్ హైవే మీద 50 కిలో మీటర్ల గ్యాప్ ఉండాలి. అయిన కూడా గౌరవ సభ్యులు చెప్పింది మేము తప్పకుండా పరిశీలిస్తాము.

ఉ.10.50

ఒక సంతోషకరమైన విషయం నేను చెప్పదలచుకొన్నాను. ఆర్కియాలజికల్ డిపార్ట్‌మెంట్ తరఫున 13వ ఫైనాన్స్ కమీషన్‌కి రూ.188 కోట్ల గ్రాంట్ కొరకు రిక్వెస్ట్ చేశాము. మాకు తెలిసిన శుభవార్త ఏమంటే.... వారు ఒక విధమైన చొరవ తీసుకొన్నారని, వంద కోట్ల రూపాయల గ్రాంట్ 13వ ఫైనాన్స్ కమీషన్ ద్వారా వస్తుందనీ శుభవార్తను నేను మీ ద్వారా తెలియజేస్తున్నాను.

MR. DY.SPEAKER : Would you like to come back? జీరో అవర్‌లో మీకు అవకాశం వద్దా? You don't want your Member to speak on the demands. కూర్చోండి. బడ్జెట్ పై మాట్లాడుకోవచ్చు. మీకు అవకాశం ఇస్తానని చెపుతున్నాను కదా.

The House is adjourned for 15 minutes.

(Then the House was adjourned at 10-52 a.m. for 15 minutes for tea break.)

ఉ.11.10

(The House re-assembled at 11.17 A.M. of the Clock of the House and the Hon'ble Deputy Speaker took the Chair.)

## 344వ నియమము క్రింద సభ దృష్టికి తేబడిన అంశములు

MR. DEPUTY SPEAKER: The two matters under Rule 344 are postponed. The Papers are deemed to have been laid.

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

1. 9th Annual Report of the Central Water Distribution Company of A.P Ltd., for 2008-09:

   "A copy of the 9th Annual Report of the Central Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2008-09, as required under Section 619-A of the Companies Act, 1956."

2. Annual Statement of the Transmission Corp., of A.P Ltd., for 2008-09:

   "A copy of the Annual Statement of Accounts of the Transmission Corporation of Andhra Pradesh Limited for the year 2008-09, as required under Section 619-A (3) (b) of the Companies Act, 1956."

## సభా కార్యక్రమము

## తెలంగాణా సమస్యపై చర్చ గురించి

MR. DEPUTY SPEAKER: We will go to Zero Hour. Keshav garu. Zero Hour.

(At this juncture, some of the Hon'ble Members of the Ruling Party displaying the placards like "దయచేసి మీ సమస్యల గురించి బడ్జెటప్పుడు ప్రస్తావించండి ", came near the Well of the House. " మా విధానాలు మాకు కావాలి. జై తెలంగాణా, జై జై తెలంగాణా " ప్లకార్డులను ప్రదర్శించారు. )

MR. DEPUTY SPEAKER: May I advise the Hon'ble Members not to please display placards in the House? సత్యనారాయణ గారూ ఒక్క నిమిషం వినండి. దయచేసి మీరు బడ్జెట్ అప్పుడు ప్రస్తావించండి. ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లండి. You can discuss. Please do not bring placards in the House. Please do not waste the time of the House. Please go back. Please co-operate. Please co-operate.

(The Hon'ble Members continued raising the slogans while displaying the placards.)

MR. DEPUTY SPEAKER: Please go back. Do not enter the Well of the House. Please. ప్లకార్డును యిక్కడ ప్రదర్శించకండి. నూతనంగా ఎన్నుకోబడిన శాసన సభ్యులకు యిది మంచి

అవకాశం దయచేసి సహకరించండి. Please. will give opportunity during Zero Hour. I will give first opportunity.

(Interruptions)

దయచేసి గోబ్యాక్. I will give you the opportunity to speak. ముఖ్యమంత్రి గారి దృష్టికి మీరు తీసుకెళ్లండి. బడ్జెటప్పుడు మీకు మాట్లాడే అవకాశం కల్పిద్దాము. తప్పకుండా మీరు అప్పుడు ఆ పాయింట్స్ చెప్పండి. మీకు జీరో అవర్ యిస్తాను. Please resume your seats. సత్యనారాయణ గారూ మీకు జీరో అవర్‌లో అవకాశం యిస్తాను. ఆల్‌రెడీ మీకు చెప్పాను. మీకు సమయం కేటాయించామని. ముఖ్యమంత్రి గారికి మీరు చెప్పండి. దయచేసి కూర్చోండి.

(The Hon'ble Members went back to their seats.)

Yes. Keshav garu. Yes, from the TDP Keshav garu.

## జీరో అవర్

MR. DEPUTY SPEAKER: You have taken enough time. You know the procedure under Zero Hour. You know the procedure under Zero Hour.

శ్రీ పయ్యావుల కేశవ్ : స్పీకర్ సార్, మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి ఈ రోజు తుంగభద్రా నది మీద కర్ణాటక ప్రభుత్వం చేస్తున్న అక్రమ ప్రాజెక్టుల కట్టడాలను మన ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్నాను. ఈ రోజు తుంగభద్రనది ప్రధానమైనటువంటి జలవనరుగా వుందండి. కర్ణాటక యిప్పటికే చాలా ప్రాజెక్టులను ఆ నది మీద అక్రమంగా కట్టింది. ఈ రోజు మరో ప్రాజెక్టును, అదే దండావతి అనే ప్రాజెక్టును నిర్మిస్తున్నది. అయితే మన ప్రభుత్వం యిప్పటికి అయినా ఈ విషయాలలో మేల్కొని వుండాల్సింది. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి మనకు లెటర్ రాసి, మీ రాష్ట్ర ప్రయోజనాలకు యిది భంగం జరుగుతోందని చెప్పేవరకూ కూడా మన ప్రభుత్వం ఈ విషయమై నిద్ర పోతున్నటువంటి పరిస్థితి యిప్పుడు వచ్చింది సార్. తుంగభద్రా నది మీద యిప్పటికే సింగట్లూరు వద్ద డైవర్షన్ డ్యాం కట్టి దాదాపు 12 టిఎమ్‌సి నీటిని వారు డైవర్ట్ చేస్తున్నారు. అక్కడ అక్రమంగా లిఫ్ట్ ఇరిగేషన్‌కు కేటాయించారు సార్. ఈ పరిస్థితులలో ఒక వైపు అక్రమ ప్రాజెక్టులు, మరోవైపు తుంగభద్రా డ్యాం ఫోర్ షోర్ ఏరియాలో 5 లిఫ్ట్ ఇరిగేషన్లు పెట్టారు సార్, వారు. మరి తుంగభద్ర నది వెంట మొత్తం పవర్‌లైన్సు ఏర్పాటు చేసింది సార్ ఆ గవర్నమెంటు. రైతులను మీరు అక్రమంగా లిఫ్ట్ ఇరిగేషన్స్ పెట్టుకోమని కర్ణాటకా ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నది సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : కేశవ్ గారూ త్వరగా ముగించండి.

శ్రీ పయ్యావుల కేశవ్ : సార్ యింకా నేను ఇష్యూ గురించి మొదలు కూడా పెట్టలేదండీ. దయచేసి మీరు సీరియస్‌నెస్ ఆఫ్ ది ఇష్యూ గురించి అర్థం చేసుకోండి సార్. సార్, తుంగ భద్రా డ్యాంలో మొత్తం 164 టిఎమ్‌సిలకు గాను 40 టిఎమ్‌సిలను పూడిక పేరుతో యిప్పటికే మనం కోల్పోతున్నాము. మనకు యిప్పుడు కేవలం మనకు 114 టిఎమ్‌సిలే వచ్చాయి. ఆ 114 టిఎమ్‌సీలలో కూడా అక్రమంగా మరో 20 లేక 25 టిఎమ్‌సిలు కర్ణాటక వాడుకుంటున్నది సార్. అలాంటి పరిస్థితులలో మరో ప్రాజెక్టును కట్టేందుకు కర్ణాటక ప్రభుత్వం ఈ రోజు ముందుకు వచ్చి కడుతోంది సార్.

ఈ దండావతి ప్రాజెక్టు మీద బచావత్ ట్రిబ్యునల్ చాలా స్పష్టంగా యిదవసరం లేదని తిరస్కరించింది సార్. ప్రెజెంట్ ట్రిబ్యునల్ ముందు కూడా కర్ణాటక వాదనలలో ఈ ప్రాజెక్టు మా ప్రియారిటీస్‌లో లేదని మాస్టర్ ప్లాన్‌లో లేదు అని వారు చెబుతూ ఆ ప్లాన్‌ను ఒక వైపు సబ్మిట్‌చేయడం జరిగింది. మరో వైపు మాత్రం ఆ ప్రాజెక్టుకు ఆ ప్రభుత్వం టెండర్సు పిలుస్తున్నది. భూ సేకరణ జరుపుతున్నటువంటి పరిస్థితి యిప్పుడు అక్కడ వుంది సార్. పక్క ప్రాజెక్టులో ఒక ఇంటర్ స్టేట్ డిపార్ట్‌మెంట్ వుండాలి సార్ మనకి. మరి ఆ ఇంటర్ స్టేట్ డిపార్ట్‌మెంట్ వారు టెండర్సు పిలిచే దాకా...... రాష్ట్ర ప్రయోజనాల గురించి మాట్లాడనీయండి సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ప్రొసీజర్ ఆఫ్ జీరో అవర్ . మీకు యిచ్చాను.

శ్రీ పయ్యావుల కేశవ్ : ఇష్యూను నేను పూర్తిగా చెప్పలేదండీ. క్వశ్చన్ ఆఫ్ జీరో అవర్ కాదండీ. ఇష్యూను నన్ను పూర్తిగా చెప్పనీయండి. సార్, ఈ రోజు ఇంటర్ స్టేట్ దండావతి ప్రాజెక్టు మీద మనం మేల్కొకముందే, కర్ణాటకా మాజీ ముఖ్యమంత్రి గారు మనకు లెటర్ రాసే దాకా మనం కర్ణాటకాకు అబ్జెక్షన్స్ చెప్పలేనటువంటి పరిస్థితులు వచ్చాయి సార్. కృష్ణా సబ్ బేసిన్‌లో యిప్పటికే ఆ నది ఓవర్ ఎక్స్‌ప్లాయిటేషన్ అయితే , కర్ణాటక ప్రభుత్వం వారు అక్రమంగా లిఫ్ట్ ఇరిగేషన్స్‌ను ప్రోత్సహిస్తున్నారు.

ప.11.20

(అంతరాయం)

MR. DEPUTY SPEAKER: Narayana Reddy garu from TDP.

శ్రీ పయ్యావుల కేశవ్ : ఇట్లా అయితే ఎట్లా సర్? ఇస్యూగురించి మేము చెప్పాలి కదా? ఇస్యూ కన్‌క్లూడ్ చేయనీయండి. దయచేసి నాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటి స్పీకర్: అంత ఆవేశం అవసరం లేదు కేశవ్‌గారూ, కూర్చోండి. Please sit down. I have given you more time than any other Member gets in Zero Hour. You should appreciate that. Please sit down. Narayana Reddy garu, please put your demand.

SRI PAYYAVULA KESAV: Let me conclude, నా డిమాండ్ పెట్టలేదు.

(అంతరాయం)

MR. DEPUTY SPEAKER: This is not proper. You are setting wrong precedents in this House. Please don't talk like that. That is not correct. I have given you more than 4 minutes of time. That is not correct. Please sit down. Yes, Narayana Reddy garu.

శ్రీ పయ్యావుల కేశవ్: మైక్ ఇవ్వండి సర్.

(అంతరాయం)

MR. DEPUTY SPEAKER: You don't want Zero Hour? I am not allowing you. Minister has taken note of the subject raised by you.

శ్రీ పయ్యావుల కేశవ్ :  మా డిమాండ్స్ వినకుండా మినిష్టర్‌గారు ఏమి చెబుతారు?  We are asking for a statement.  మా డిమాండ్ కూడా చెప్పనీయకుండా మైక్ కట్‌చేస్తే ఎట్లా?

MR. DEPUTY SPEAKER:  What is your demand specifically?

శ్రీ పయ్యావుల కేశవ్ :  సర్, రైతులు మీరు, నిమిషాల్లో లెక్కకట్టకండి.

MR. DEPUTY SPEAKER:  What is your demand?

శ్రీ పయ్యావుల కేశవ్:  సర్, మేము ఒకటే అడుగుతున్నాము.  కర్ణాటక ఇప్పటికే అక్రమంగా ప్రాజెక్ట్‌లు కట్టి ఈనాడు రాష్ట్రానికి తీవ్ర నష్టం కలిగిస్తోంది.  రాష్ట్ర రైతాంగానికి సంబంధించిన దీనిమీద ప్రభుత్వాన్ని డీటెయిల్డ్‌గా స్టేట్‌మెంట్ పెట్టమంటున్నాము.  మంత్రిగారు ఇక్కడ కూర్చుని రూమ్‌లకే పరిమితంకాకుండా ప్రక్క రాష్ట్రాల్లో ఏమి జరుగుతుందో కూడా చూడాలి.

(ఈ సందర్భంగా గౌరవసభ్యుల మైక్ కట్ అయినది)

మీరు ఈవిధంగా మైక్ కట్ చేస్తుంటే ★★ *చేయాల్సి వస్తుంది.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య:  అధ్యక్షా, ఇది జీరో అవర్.  గౌరవసభ్యులు ప్రస్తావించిన అంశంపై సమగ్ర సమాచారం నావద్ద ఉన్నది.  ప్రభుత్వం ఇప్పటికే దీనిపై చర్యలు తీసుకుంటున్నది.  ఆందోళన అవసరం లేదని గుర్తుచేస్తున్నాను.

శ్రీ పయ్యావుల కేశవ్:  స్టేట్‌మెంట్ ఇవ్వాలి.

MR. DEPUTY SPEAKER:  This is Zero Hour.  You are very well aware of the Rules and Procedures.  Please sit down.  Narayana  Reddy garu, మాట్లాడండి.

శ్రీ కె. నారాయణరెడ్డి:  అధ్యక్షా, ........................(అంతరాయం)

శ్రీ పయ్యావుల కేశవ్:  అధ్యక్షా, ........................(అంతరాయం)

శ్రీ వట్టి వసంత్‌కుమార్: (మైక్ లేకుండా) ★★చేస్తామంటున్నారు.  What kind of words is he using?

---

* Expunged as ordered by the Chair.

MR. DEPUTY SPEAKER: Nothing will go into record. Why are you worrying? Please sit down. Narayana Reddy garu, you want to speak or you want to lose your chance?

శ్రీ పయ్యావుల కేశవ్: (మైక్ లేకుండా) అధ్యక్షా, మంత్రులకు ఏమీ పట్టటంలేదు .......................... (అంతరాయం)

శ్రీ కె. నారాయణరెడ్డి: అధ్యక్షా, ఈవిధంగా వారు మాట్లాడుతుంటే నేనెట్లా మాట్లాడేది? నేను చెప్పేది వినపడాలి కదా? ........................(అంతరాయం)

మిస్టర్ డెప్యూటి స్పీకర్: మీరు మాట్లాడండి.

శ్రీ వట్టి వసంత్‌కుమార్: అధ్యక్షా,..............................(అంతరాయం)

MR. DEPUTY SPEAKER: Vasant Kumar garu, please sit down.

శ్రీ పయ్యావుల కేశవ్: సర్, 5 జిల్లాలకు సంబంధించిన సమస్య ఇది. రైతుల కోసం ఎవరినైనా ఎదుర్కొంటాము.

(అంతరాయం)

శ్రీ కె. నారాయణరెడ్డి: అధ్యక్షా, ఈరోజు మా ప్రకాశం జిల్లాలో రాష్ట్రంలో ఎన్నడూ జరగని అత్యంత దురదృష్ట సంఘటన జరిగింది. నిన్న రాత్రి చీమకుర్తిలో మైనింగ్ జరుపుతున్న క్వారీలో ప్రమాదం జరిగి ఇప్పటికి ముగ్గురు చనిపోయారు. ఇంకా 20 నుండి 25 మంది చనిపోయి ఉంటారని అక్కడి లెక్కలు చెబుతున్నాయి. నేను ఒకటే అడుగుతున్నాను. అసలు మైన్స్ సేఫ్టీ అనేది ఉందా? 150 మీటర్ల డెప్త్ త్రవ్విన క్వారీలలో సేఫ్టీ ఇన్‌స్ట్రక్షన్స్ పాటించకుండా, సాయంత్రం 6, 7 గంటలవరకు కూలీలతో పనులు చేయిస్తూ వారి ప్రాణాలకు రక్షణలేకుండా చేస్తున్నటువంటి ఇటువంటి వాటిని మైన్స్‌శాఖ అధికారులు పర్యవేక్షిస్తున్నారా, లేదా? 150 మీటర్ల డెప్త్ త్రవ్విన క్వారీలమీద ఏమైనా యాక్షన్ తీసుకుంటున్నారా, లేదా? ఇవన్నీ తెలియచేయాలి. మృతుల ఒక్కొక్క కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖద్వారా చర్యలు తీసుకోవటం జరుగుతుంది.

శ్రీమతి ఎ. ఉమామాధవరెడ్డి(భువనగిరి): అధ్యక్షా, ఇది ఆరోగ్యశాఖామంత్రిగారికి సంబంధించినది. 2005లో మా నల్గొండ జిల్లా భువనగిరి నియోజకవర్గ పరిధిలో నిమ్స్ హాస్పటల్‌కు శంఖుస్థాపన చేయటం జరిగింది. రూ.220 కోట్లతో ఆ ప్రాజెక్ట్‌ను చేస్తామని చెప్పటం జరిగింది. అక్కడ ఇప్పటివరకు రూ.90 కోట్ల విలువైన పనులు జరిగి మధ్యలోని ఆగిపోయాయి. రూ.90 కోట్ల పనులు జరిగినప్పటికీ వారికి ప్రభుత్వం తరపున రూ.40 కోట్ల బిల్స్ మాత్రమే చెల్లించటంవలన కాంట్రాక్టర్ మిగిలిన పనులు పూర్తిచేయక మధ్యలోనే వదిలేసి వెళ్లిపోయిన పరిస్థితి ఉన్నది. ఇదే విషయాన్ని నేను గడచిన అసెంబ్లీలో ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురావటం జరిగింది. మొన్న మా నల్గొండ జిల్లా రెవ్యూ మీటింగ్ సందర్భంలో కూడా ముఖ్యమంత్రిగారి దృష్టికి మరల ఈ విషయాన్ని తీసుకురావటం జరిగింది. ముఖ్యమంత్రిగారే ఆర్థికమంత్రిగా రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టారు. మా నిమ్స్ హాస్పటల్‌కు పెండింగ్ బిల్స్ ఇస్తూ, ఇంకొంత ఎక్కువగా బడ్జెట్ ఇవ్వాలని కోరుతున్నాను. ఎలక్షన్స్‌కంటే ముందు దివంగత ముఖ్యమంత్రిగారు వచ్చి 10 రోజుల్లో అవుట్ పేషంట్ వార్డ్ ప్రారంభిస్తామని చెప్పటం జరిగింది. 10 రోజులు అయిపోయింది. తరువాత ఎలక్షన్స్ వచ్చాయి. మరల ప్రభుత్వం ఏర్పడింది. సంవత్సరం అవుతున్నప్పటికీ, ఇప్పటివరకు అవుట్ పేషంట్ వార్డ్ ప్రారంభంకాలేదు. రూ.90 కోట్ల విలువైన పనులు జరిగితే రూ.50 కోట్లు మాత్రమే విడుదల చేశారు. ఆ రూ.50 కోట్లలో కూడా రూ.40 కోట్లు నిమ్స్‌వారే ఇచ్చారు. ప్రభుత్వం తరపున రూ.10 కోట్లు మాత్రమే ఇవ్వటం జరిగింది. ఇప్పుడు రూ.20 కోట్లు పెట్టామని అంటున్నారు. ఇది సఫిషియంట్ కాదు కాబట్టి ఇంకా నిధులు విడుదలచేసి దానిని పూర్తిచేయాలని నేను ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. అక్కడ బిల్డింగ్ పూర్తికాలేదు. కాంట్రాక్టర్ వెళ్లిపోయాడు. అక్కడ ఎవరూ లేకపోయినందువలన అసాంఘిక చర్యలకు తావు వస్తుంది కాబట్టి వీలైనంత తొందరలో రూ.20 కోట్లు కాదు, మరొక రూ.100 కోట్లు రిలీజ్‌చేసి దీనిని పూర్తిచేయాలని కోరుతున్నాను. ఆవిధంగా మీరు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీమతి వి. సునీత లక్ష్మారెడ్డి (చిన్నతరహా నీటిపారుదల శాఖామంత్రి): అధ్యక్షా, గౌరవసభ్యురాలు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారిద్వారా తగు సమాచారం పంపిస్తాను.

శ్రీ కె. చిరంజీవి(తిరుపతి): అధ్యక్షా, గత మూడు వారాలుగా తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించిన వర్కర్స్ రిలే నిరాహారదీక్షలు చేస్తున్నప్పటికీ వారికి న్యాయం జరగటంలేదు. వారి న్యాయమైన కోర్కెలు తీర్చటానికి కూడా ఎవరూ స్పందించటంలేదు. ఈరోజు ఉదయం 5 గంటలనుండి టి.టి.డి. పరిపాలనా భవనాన్ని ముట్టడించిన విషయం తెలిసి వచ్చింది. ఇది చాలా న్యాయమైన కోరిక. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎవరైతే టి.టి.డి.కి సంబంధించి పనిచేస్తున్నారో అలాంటివారు వారి న్యాయబద్ధమైన బాధలను గత ఒకటిన్నర సంవత్సరాలుగా ఆయా అధికారులకు, ప్రభుత్వాలకు, ఆయా సమయాలలో పనిచేసిన ఇ.ఓ.లకు, ఎండోమెంట్ మినిస్టర్స్‌కు చెప్పటం జరిగింది. వారెవరూ పరిష్కారానికి ఎటువంటి మార్గాలను చూపించలేదు. ఇది రోజురోజుకీ జటిలమైపోయింది. తప్పనిసరి పరిస్థితులలో ఈరోజు వారు శాంతియుతంగా పరిపాలనా భవనాన్ని ముట్టడించటం జరిగింది. అక్కడ ఉన్న కాంట్రాక్ట్ వర్కర్స్ కానీయండి, అటవీ కార్మికులు కానీయండి, కాంప్లెక్స్‌లలో ఉన్న వెండార్స్‌కానీయండి, క్రిందకు పంపించబడిన బాలాజీ నగర్‌కు సంబంధించిన నిర్వాసితులు మొదలైన వారందరూ తమకు న్యాయం జరగటంలేదంటూ ఘోషపెడుతున్నప్పటికీ వారి బాధలు వినేవారు ఎవరూ లేరు. వారు దాదాపు 48 గంటలపాటు ముట్టడించి ఆందోళన చేస్తామని అంటున్నారు. ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా వారి ప్రాబ్లమ్స్‌కు వెంటనే పరిష్కారమార్గం చూపించాలని కోరుతున్నాను. ప్రభుత్వం వెంటనే స్పందించి ఫారెస్ట్ వర్కర్స్ సమస్యలు, తిరుమల నిర్వాసితుల సమస్యలు, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు, అదేవిధంగా వైకుంఠం కాంప్లెక్స్‌లోని వెండార్స్ సమస్యలు పరిష్కరించే దిశగా సీరియస్‌గా ఆలోచించాలని కోరుతున్నాను. దీనిని ఆషామాషీగా తీసుకుంటే ఇది చాలా సీరియస్‌గా మారిపోయి ఏ రకమైన పరిస్థితికి దారితీస్తుందో తెలియదు. దీనిపై ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచించి స్పందించాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖకు పంపించి గౌరవసభ్యులకు సమాచారం పంపిస్తాను.

ఉ.11.30

SRI MOHD. VIRASAT RASOOL KHAN (NAMPALLY): Sir, through you, I would like to bring to the notice of the Hon'ble Health Minister about the conditions prevailing in Government Hospitals. Sir, the conditions in Government Hospitals are deteriorating and various reasons contribute to the existing state of affairs. One of the most important reasons is the behaviour of the IV Class employees working in Government Hospitals. Sir, the IV Class employees, right from their appointment to till retirement were made to work in one hospital. Neither the Superintendent of the Hospital nor any other authority was vested with the power to transfer them. As per the act in vogue, the IV class employees cannot be transferred. Sir, for example, a IV Class employee working in Osmania Hospital can not be transferred to Gandhi Hospital or to Niloufer or from Niloufer to Sarojini Devi Hospital.

MR. DEPUTY SPEAKER: Kindly conclude.

SRI MOHD. VIRASAT RASOOL KHAN: Sir, please listen to me. The IV Class Employee will not obey the instructions given by nurses, RMOs, Duty Doctors or even the Superintendent. They involve in corruption, demanding heavy tips from the poor people for extending service. For example, for bringing in stretcher, they charge Rs.50/-, for taking to bed they will charge Rs.50/- and even providing for bed pan, they charge Rs.50/-.

جناب محمد وراثت رسول خاں: صاحب! یہ تو اتنا بڑا problem ہوگیا ہے۔ گورنمنٹ ہاسپٹل جائیں تو صرف stretcher لانے کے لئے وہ لوگ ایک سو روپے مانگ رہے ہیں، کیس شیٹ لانے کے لئے کہیں تو اس کے لئے ایک سو روپے کا مطالبہ کررہے ہیں۔ درجۂ چہارم کے سب ملازم اوقاتِ ملازمت میں نشہ کی حالت میں ہیں۔ وہ Superintendent کی بھی بات نہیں مان رہے ہیں۔

The problem is, right from their date of appointment to retirement they work in a single hospital and as per the existing Act, they could not be transferred to any other hospital. Not to talk about outside, in twin cities, they could not be transferred even within the twin cities. Sir, I think all the Members sitting here may certainly agree with me with regard to the need to amend the existing Act, facilitating transfer of IV Class Employees working in Government Hospitals so as to improve the existing state of affairs.

جناب محمد وراثت رسول خاں: صاحب! سارا ہاؤز میرے ساتھ ہے۔ Please listen to me Sir. آپ کی Constituency میں بھی یہ مسئلہ ہے۔ حکومت صرف یہ کہتی ہے کہ اس نے نوٹ کرلیا ہے۔ میں آپ کے ذریعہ محترم چیف منسٹر صاحب سے گزارش کرتا ہوں کہ وہ اس ایکٹ میں ترمیم کریں۔ جب یہ ترمیم آئے گی، تب سارے دواخانوں کا نظام بدل جائے گا۔

శ్రీ కన్నా లక్ష్మి నారాయణః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి దానిని పంపించి తగిన సమాధానం సభ్యులకు పంపించటం జరుగుతుంది.

డాక్టర్ కె.చంద్రావతి (వైరా)ః థాంక్యూ స్పీకర్ సర్, మా వైరా నియోజకవర్గంలోని సింగరేణి మండలంలో మాదారం డోలమైట్ కర్మాగారం 1982 నుండి ఏర్పాటు చేయబడింది. ఆ కర్మాగారం క్రింద 927 ఎకరాల భూమిని కోల్పోయిన 227 మంది భూనిర్వాసితుల బాధను మీ అందరి ముందు ఈ సభ దృష్టికి తీసుకురాదలచాను. 1982లో ఏర్పాటైన ఈ కర్మాగారంలో కేవలం 70 మందికే ఉద్యోగావకాశాలు కల్పించారు. ఇంకను 157 మంది మిగిలిపోయారు. ఆర్డీవో గారి ముందు రెండు సార్లు అగ్రిమెంటు చేసుకున్నారు. అప్పటి కేంద్ర మంత్రి గారి ముందు అగ్రిమెంట్లు రాయటం జరిగింది. కర్మాగారం దాదాపు రూ. 35 కోట్ల రాయల్టీని అక్కడున్న గ్రామస్థులకు కాకుండా గాజువాకలో గల వారి కర్మాగారానికి అందిస్తున్నది.

అదేవిధంగా  కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ క్రింద అక్కడి గ్రామాల అభివృద్ధిలో పార్టిసిపేట్ చేయాల్సిన అవసరమున్నది. అందులో భాగంగానే మాదారం, పోచారం,కారపల్లి,  శేరిపురం గ్రామ పంచాయతీలను దత్తత తీసుకొని అభివృద్ధి చేయాల్సివున్నప్పటికీ ఇంతవరకు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టలేదు.  అదేవిధంగా అక్కడి డస్ట్, పొల్యూషన్ కారణంగా ప్రజలు అనేక బాధలు పడుతున్నారు. అక్కడ భూనిర్వాసితులైన వారందరూ అమాయకులైన గిరిజనులు  కాబట్టి వారి సమస్యలపై  ప్రభుత్వం తప్పకుండా వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ వారికి సంబంధించిన నాలుగు డిమాండ్లను సభ ముందు పెట్టదలచుకున్నాను.

కేవలం ల్యాండ్ లూజర్స్ సర్టిఫికెట్ ఆధారంగానే వారికి జాబ్స్ ఇవ్వాలి. ఎందుకంటే వారికి ఇవ్వాల్సిన టైంలో జాబ్స్ ఇవ్వకపోవటం వల్ల  వారికి ఏజ్  బార్ అయిపోయింది. దానిని దృష్టిలో పెట్టుకొని వారికి జాబ్స్ ఇవ్వాల్సిన అవసరమున్నది.  అదేవిధంగా మాదారం  వివిస్‌పి  ప్లాంటులో  మరిన్ని ఉద్యోగావకాశాలు కల్పించి భూనిర్వాసితులకు మాత్రమే ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరుకుంటున్నాను.  అదేవిధంగా   ఈనాటి రేట్స్ ప్రకారం  అక్కడి ల్యాండ్ లూజర్స్‌కు ల్యాండ్  కాస్ట్  ఇవ్వాలని కోరుకుంటున్నాను.  అదేవిధంగా మాదారం డోలమైట్ కర్మాగారంలో  వెంటనే  బ్లాస్టింగ్స్ ఆపించాలి. ఎందుకంటే  బ్లాస్టింగ్స్ హెవీగా ఉండటం వల్ల  అక్కడి పేద ప్రజల ఇళ్లు కొలాప్స్ అవుతున్నాయి.  పంటల ఆరోగ్యం కూడా పాడైపోతున్నది.  దీనిని దృష్టిలో పెట్టుకొని నిపుణుల సలహాలతో అక్కడ తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

Sir, I am a new Member.  You have to give one more minute time for me sir..... అదేవిధంగా మాదారం డోలమైట్ కర్మాగారం వాళ్లు ఇప్పటివరకు కేవలం రూ. 35 కోట్ల రాయల్టీ  చెల్లించారు. ప్రభుత్వం వారు వెంటనే స్పందించి  అక్కడి గ్రామస్తులకు  మూడు కోట్ల రూపాయలను వెంటనే  శాంక్షన్ చేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మనారాయణః  అధ్యక్షా, గౌరవ సభ్యురాలు  చెప్పింది నోట్ చేసుకున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః      అధ్యక్షా, మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన మహిళా సోదరీమణులు దాదాపు పదివేల మంది శాసన సభ జరుగుతున్న సందర్భంలో  తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలన్న ఉద్దేశంతో ధర్నాకు రావడం జరిగింది.  ఒక్కొక్క జిల్లాలో రూ. 8 నుండి 15 కోట్ల వరకు బకాయిలుండగా   రాష్ట్రమంతటా కలిపి రూ. 400 కోట్లు    బకాయిలు చెల్లించాల్సి ఉంది. వాళ్లుగడచిన ఏడుమాసాలుగా ఏడ్చుకుంటూ అధిక వడ్డీలకు అప్పు మీద అప్పు చేసుకుంటూ  పిల్లలకు వండిపెట్టడం జరుగుతున్నది.  వాళ్లకు మెస్  ఛార్జీ క్రింద రూ. 3.50 మాత్రమే చెల్లిస్తున్నారు.  వాళ్లకు వంట గదులు కాని, వంట సామాన్లు కాని, గ్యాస్ వంటి కనీస సౌకర్యాలు కూడా లేని పరిస్థితి ఉన్నది.  ఈ మధ్య కేంద్ర ప్రభుత్వం వాళ్లకి నెలకు వెయ్యి రూపాయల గౌరవ వేతనం  ఏప్రిల్ నుంచి చెల్లిస్తామని ప్రకటించింది.  వాళ్లకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకపోతే మధ్యాహ్న భోజన పథకం ఎట్లా నడుస్తుందో ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరమున్నది. మధ్యాహ్న భోజన   పథకాన్ని మధ్యలోనే ఆపదలచుకున్నారా?  గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ పథకంపై స్టేట్‌మెంట్ ఇవ్వడానికి సానుకూలంగానే  మాట్లాడారు.    కొంతమంది నాయకులు ఇక్కడే ఉన్నారు. ఆ స్టేట్‌మెంట్ ఇస్తే వాళ్లు కూడా సంతోషపడతారు.  ఇది లక్షా యాభైవేల మందికి సంబంధించిన సమస్య .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ముఖ్యమంత్రిగారు స్టేటుమెంట్ చేస్తామన్నారు కదా, don't go into the details.

శ్రీ డి. మాణిక్యవరప్రసాదరావు (మాధ్యమిక విద్యాశాఖామంత్రి): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను, వారికి ఆన్సర్ పంపించడం జరుగుతుంది.

శ్రీ జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట్): అధ్యక్షా, మన శాసనసభ కమిటీ ద్వారా 610 జీఓ గురించి, గిర్‌గ్లానీ కమిషన్ గురించి చర్చించడం జరిగింది. అయినా అవి అమలు జరగడం లేదు. ఈరోజున తెలంగాణా నిరుద్యోగ యువకుల్లో చాలా అసంతృప్తి కనబడుతోంది. గత రాత్రి బిహెచ్ఇల్ లో ఉద్యోగాలు ఇస్తామని రిక్రూట్‌మెంటు చేసుకుని ఇంతవరకు భర్తీ చేయని కారణంగా లక్ష్మణ్ అనే యువకుడు ఆత్మార్పణం చేసుకుని గాంధీ ఆసుపత్రిలో చనిపోయాడు. దీని పై విద్యార్థులు తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే స్టేటు గవర్నమెంటు గానీ, సెంట్రల్ గవర్నమెంటుకు సంబంధించి పబ్లిక్ సెక్టార్లలోని రిక్రూట్‌మెంట్లలో 610 జీఓను అమలు చేసి స్థానికులకు అవకాశం కల్పిస్తామని స్వర్గీయ రాజశేఖర్ రెడ్డిగారు చెప్పడం జరిగింది. సెంట్రల్ గవర్నమెంటు గానీ, స్టేట్ గవర్నమెంట్లకు చెందిన పబ్లిక్ సెక్టార్లు భూములు తీసుకుని స్థానికంగా వున్న యువకులకు ఉద్యోగాలు ఇవ్వని కారణంగా ఈరోజు చాలా మంది నిరుద్యోగ యువకులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ లక్ష్మణ్ అనే యువకుడు సూసైడ్ నోట్‌లో రాశాడు . ఏమనంటే – శాసనసభ్యులు గానీ, పార్లమెంటు సభ్యులు గానీ, ప్రభుత్వం గానీ మా గురించి పట్టించుకోవడం లేదు. మా నిరుద్యోగ సమస్య గురించి పట్టించుకోవడం లేదు కాబట్టి నేను ఈ ఆత్మహత్య చేసుకుంటున్నానని రాయడం జరిగింది. నేను ప్రభుత్వాన్ని కోరేదమంటే, ఇప్పటికైనా కళ్లు తెరిచి తెలంగాణాకు సంబంధించిన స్థానిక యువకులకు ఉద్యోగావకాశాలు కల్పించి, ఇలాంటి ఆత్మహత్యలు అరికట్టవలసి బాధ్యత ప్రభుత్వం మీద వుంది. కాబట్టి దీని మీద ఒక స్టేటుమెంటు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తగు సమాధానం వారికి పంపించడం జరుగుతుంది.

ఉ.11.40

## సభా కార్యక్రమము

## శ్రీ జి.కిషన్‌రెడ్డి లేవనెత్తిన జీరో అవర్ ప్రస్తావనపై ప్రభుత్వ వివరణ గురించి

(ఈదశలో – 610 జీ.ఓ. అమలుపై చర్చించేందుకు తెలంగాణా ప్రాంతానికి చెందిన ఎమ్మెల్యేలతో సమావేశం ఏర్పాటు చేయాలని, దీనిపై ముఖ్యమంత్రి స్పందించాలని కోరుతూ టిడిపి కి చెందిన తెలంగాణా ఎమ్మెల్యేలు తమ తమ సీట్లలోంచి లేచి ముందుకు వచ్చి డిమాండ్ చేశారు. అదే విధంగా బిజెపి సభ్యులు శ్రీ జి. కిషన్‌రెడ్డి కూడా తెలంగాణా ప్రాంత ఎమ్మెల్యేలతో ఒక సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు.)

డాక్టర్ నాగం జనార్ధన్ రెడ్డి (నాగర్ కర్నూలు): రోజూ ఆత్మహత్యలు చోటుచేసుకుంటుంటే చూస్తూ ఎలా వుంటాం సార్?

MR. DEPUTY SPEAKER: Government has taken note of it. Yes, Jayaprakash Narayan garu.

శ్రీ గంగుల కమలాకర్ (కరీంనగర్)ః మా తెలంగాణా ప్రాంత నిరుద్యోగ యువకులు చనిపోతున్నారు సార్ . 610 జీఓను అమలు చేస్తారా చేయరా? రోజూ విద్యార్థులు చనిపోతున్నారు. ముఖ్యమంత్రిగారు దీనిపై స్పందించాలి సార్.

MR. DEPUTY SPEAKER: If you come like this with individual Agenda, we can't run the House. You have raised the matter. Government has taken note of it. They will take necessary action and get back to you. Don't make this as a habit. దయచేసి మీ సమయాన్ని వృధా చేసుకోకండి. కిషన్‌రెడ్డిగారూ మీరు ప్రస్తావించిన విషయాన్ని ప్రభుత్వం నోట్ చేసుకుంది. మీకు సమాధానం పంపిస్తారు, దయచేసి కూర్చోండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి ః తెలంగాణా ప్రాంతంలో నిరుద్యోగులు, విద్యార్థులు ప్రతిరోజూ చనిపోతున్నారు సార్ . 610 జీఓను అమలు చేయడంలో మీకున్న ఇబ్బంది ఏమిటి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః కిషన్‌రెడ్డిగారూ, మీరు చెప్పిన విషయంపై ప్రభుత్వం స్పందించింది. ఆల్‌రెడీ నోట్ చేసుకున్నారు కదా! దయచేసి కూర్చోండి.

శ్రీ గంగుల కమలాకర్ ః మా తెలంగాణా యువకుల ఇష్యూ సార్ ఇది. మీరు ఒక రూలింగ్ ఇవ్వండి సార్.

(ఈదశలో టిడిపి కి చెందిన తెలంగాణా ఎమ్మెల్యేలు ... జై తెలంగాణా , జై తెలంగాణా అంటూ గట్టిగా నినాదాలు చేశారు. )

డాక్టర్ నాగం జనార్ధన్ రెడ్డి ః చనిపోయిన వ్యక్తి గీతారెడ్డిగారి నియోజకవర్గానికి చెందిన వ్యక్తి సార్.

MR. DEPUTY SPEAKER: Government has already taken note of what Kishan Reddy garu had said. Government will get back to you.

శ్రీ గంగుల కమలాకర్ ః ఒకవైపు ప్రాణాలు పోతున్నా మీకు కనికరం రాదా? దయ కలగదా? రోజూ చనిపోతున్నారు సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః దయచేసి కూర్చోండి. ఇలా అయితే జీరో అవర్‌ను ముగిస్తాను. ప్రభుత్వం ఆల్‌రెడీ ఈ విషయాన్ని నోట్ చేసుకుంది.

(ఈదశలో తెలంగాణా ప్రాంతానికి చెందిన టిడిపి సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి ... 610 జీఓ అమలుపై ముఖ్యమంత్రి స్పందించేలా చూడాలని కోరారు. అయితే గౌరవ ఉప సభాపతి సూచన మేరకు తమ తమ సీట్ల దగ్గరకు వెళ్లారు.)

శ్రీ గంగుల కమలాకర్ : సార్, మా ప్రాంత పిల్లలు చనిపోతున్నారు, మా విద్యార్థులు చనిపోతున్నారు. మేము ఎవరినీ ఏమీ అనడం లేదు .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ఇది చాలా సున్నితమైన విషయం . ఈ విషయంపై మనం విద్యార్థులందరినీ కోరాం ఆత్మహత్యలు చేసుకోవద్దని. ముఖ్యమంత్రిగారు అప్పీల్ చేశారు, లీడర్ ఆఫ్ ది అపోజిషన్ మాట్లాడారు, స్పీకర్‌గారు కూడా మాట్లాడారు. స్టూడెంట్స్ అందరికీ అప్పీల్ చేశాం . ప్రభుత్వం తరపున, పార్టీల తరపున, శాసనసభ తరపున అప్పీల్ చేశాం . Please leave this here. దయచేసి అందరూ సహకరించండి. మీరు చేస్తున్నది ... this is against the Rules. In Zero Hour, except noting down, the Government cannot respond in detail. Please try to understand.

డాక్టర్ యన్. జయప్రకాశ్ నారాయణ (కూకట్‌పల్లి): అధ్యక్షా, ఇంగ్లీష్‌లో ఒక సామెత వుంది. "When elephants make love or war it is the grass that gets damaged."

(ఈదశలో – మా ప్రాంత విద్యార్థులు చనిపోతుంటే మీరు సామెతలు చెబుతారా? అని తెలంగాణా టిడిపి ఎమ్మెల్యేలు అన్నారు.)

మనందరికీ ఆందోళన వుంది, I am with you. అధ్యక్షా, మన రాష్ట్ర పారిశ్రామిత ప్రగతి గురించి ....

(ఈ దశలో తెలంగాణా టిడిపి ఎమ్మెల్యేలు .... జై తెలంగాణా, జైతెలంగాణా, 610 జీఓ ను అమలుపరచాలి అంటూ గట్టిగా సభలో నినాదాలు చేశారు. )

ఉ.11.50

## సభా కార్యక్రమము

### వికలాంగులపై అర్థగంట చర్చకు సమయం కేటాయింపు గురించి

MRS. CHRISTINE LAZARES(Nominated): Mr. Deputy Speaker Sir, there will be a wonderful Rally today. Our Hon'ble Chief Minister is going to inaugurate that Rally at 4'O clock. This Rally relates to the Disabled. We want to make Andhra Pradesh Disabled Free. I believe that every citizen, MLA and member of every Department must ensure that the disabled are included in all spheres of development especially in implementation of "The Persons with Disabilities Act" in its letter and spirit.

Today we are talking about prevention of disabilities. There is any amount of importance to take up the "Prevention and early Detection Programme and Implementation". It is imperative that all the Ministries and Departments are involved in getting the attention of disabled. We want prevention of disability. The only way we can do is for children. Children are so important. We find today that awareness of

disabilities is very very low. I appeal to our Hon'ble Chief Minister to direct all the Ministries in our Government that they will bring awareness of disabilities in the entire State. I need an Half-an-Hour Discussion on Disabled in this House.

## సభా కార్యక్రమము

## శ్రీ జి.కిషన్‌రెడ్డి లేవనెత్తిన జీరో అవర్ ప్రస్తావనపై ప్రభుత్వ వివరణ గురించి(కొనసాగింపు)

(తెలంగాణాకు చెందిన టిడిపి సభ్యులు వెల్ వద్దకు వచ్చి సభకు అంతరాయం కలిగించసాగారు.)

(తెలంగాణాకు చెందిన టిడిపి సభ్యులు వెల్ వద్దకు వచ్చి 610 జి.ఒ.ను అమలుపరచాలని అంటూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

డా.ఎన్. జనార్థన్ రెడ్డి: పిల్లలు చనిపోతుంటే పట్టించుకోరా?

(తెలంగాణాకు చెందిన టిడిపి సభ్యులు పోడియం వద్దకు వచ్చి సభకు అంతరాయం కలిగించసాగారు.)

MR. DEPUTY SPEAKER: Rules and procedures are there. I can't allow in Zero Hour. You are missing an opportunity. I am requesting you once again. Please go back to your seats.

(INTERRUPTIONS)

The House is adjourned for ten minutes.

(The House then adjourned at 11.52 AM).

మ 12.00

( సభ తిరిగి మధ్యాహ్నం గం 12.07 నిమిషాలకు సమావేశమైనది )
( గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు )

## సభా కార్యక్రమము
## శ్రీ జి.కిషన్‌రెడ్డి లేవనెత్తిన జీరో అవర్ ప్రస్థావనపై ప్రభుత్వ వివరణ గురించి(కొనసాగింపు)

( సభ ప్రారంభం అయిన వెంటనే తెలుగుదేశం పార్టీకి చెందిన శాసన సభ్యులు 610 జీవో పైన ప్రభుత్వం రెస్పాండ్ కావాలని అంటూ సభా కార్యక్రమాలకు అంతరాయం కలుగజేయసాగారు )

డా. నాగం జనార్థన రెడ్డి : 610 జీవో పైన ముఖ్యమంత్రి గారిని రెస్పాండ్ అవమని చెప్పండి.

MR. DEPUTY SPEAKER : This is not proper. మీరు ఆ అంశాలను లేవనెత్తాలని అనుకుంటే Please come in a different form. We will permit it. But not like this.

డా. నాగం జనార్థన రెడ్డి : 610 జీవో మీద ఒక మీటింగ్ పెట్టండి. ఆల్ పొలిటికల్ పార్టీస్ మీటింగ్‌ను కాల్‌ఫర్ చెయ్యండి.

( అంతరాయం )

మ.12.10

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

మిస్టర్ డిప్యూటి స్పీకర్ జీరో అవర్‌లో ప్రతిసారీ ఈ విధంగా చేయడం బాగుండదు.

డా.కె.రోశయ్య: అధ్యక్షా, తమరి ద్వారా ప్రతిపక్షనాయకులకు తెలియజేస్తున్నాను. మరీ ముఖ్యంగా జనార్థన రెడ్డి గారికి. ఈ సభ ఒక నిబంధన ప్రకారం నడుస్తుంది. వారు ఒక ప్రశ్న అడిగినప్పుడు ప్రభుత్వానికి తగు సమాధానం చెప్పవలసిన బాధ్యత ఉంటుంది. ఎవరో ఒకరు లేచి ఈ సభ మా ఇష్టం వచ్చినట్లు నడవాలి అని అంటే ఎట్లా సార్? నాకేమి అర్థం కావడం లేదు.

(ఈ సందర్బంలో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు అని శ్రీ దయాకర్ రావు మైక్ లేకుండా మాట్లాడారు)

ఎవరి వల్ల చేసుకున్నారు? ఇలా రెచ్చగొట్టే సంఘటనల వల్ల ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. నేను అనేక సార్లు ఈ సభలో చెప్పాను. మనందరం యునానిమస్‌గా విజ్ఞప్తి చేశాము. బాబూ, మీ ప్రాణాలు చాలా అవసరం, మీరు దయచేసి ఆత్మహత్యలు చేసుకోవద్దు, మీరు సజీవంగా ఉండి, మీరు ఆశిస్తున్నటువంటి రీతిలో భవిష్యత్తును చూసుకోవాలి, మీ ఆందోళన ఫలితంగా వచ్చే ప్రయోజనాలను మీరే అనుభవించాలని పదే పదే

విజ్ఞప్తి చేశాము. అధ్యక్షా, ఒక న్యూస్‌ని నేను కూడా విన్నాను. దురదృష్టవశాత్తు ఒక యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడని విన్నాను. దానిని వారు ప్రస్తావించడానికి ఒక పద్ధతి ఉండాలి. జీరో అవర్‌లో ప్రస్తావించి, 610 జీవో గురించి చెప్పండి అని అంటే ఎట్లా సార్? మామూలుగా కిషన్ రెడ్డి గారు .............

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు (మైక్ లేకుండా) : లెటర్‌లో దానిగురించి రాసాడు.

మిస్టర్ డిప్యూటి స్పీకర్: ముఖ్యమంత్రి గారు చెప్పేది వినండి.

డా.కె.రోశయ్య: అధ్యక్షా, దురదృష్టకరమైన సంఘటన. నేను అర్థం చేసుకున్నది, విన్నది ఏమిటంటే, సబ్జెక్ట్ టు కరెక్షన్... అతను బి.హెచ్.ఈ.ఎల్‌లో ఉద్యోగానికి దరఖాస్తు పెట్టుకున్నాడు, ఉద్యోగం రాలేదనే నిరాశతో ఆత్మహత్య చేసుకున్నాడని విన్నాను. బి.హెచ్.ఈ.ఎల్ గవర్నమెంట్ అఫ్ ఇండియా పరిధిలో ఉన్నటువంటి సంస్థ. సంస్థ ఏదైనా సరే, రిక్రూట్‌మెంట్‌కి ఒక ప్రొసీజర్ ఉంటుంది. 610 జీవో గురించి ప్రస్తావించారు. నేను ఒకటికి, రెండు సార్లు ఈ సభలో చెప్పాను. 610 జీవో అమలుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తుంది. ప్రయత్నం చేయడమే కాకుండా, మనం ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారి అధ్యక్షతన ఒక హౌస్ కమిటీని వేశాము. ఆ హౌస్ కమిటీ Continuous గా మానిటర్ చేయడానికి..... నాకు గుర్తున్నంతవరకూ నెలకు ఒక సారి సమావేశం పెట్టి , దాని అమలు గురించి చూడాలని మనందరం రాసి ఇచ్చాము. వారు ప్రయత్నం చేశారు. మొన్న అక్బరుద్దీన్ గారు మాట్లాడుతున్నప్పుడు నేను ఒక మాట చెప్పాను. అందరూ ఆలోచించి, ఒక మెకానిజం చెప్పండి. 610 జీవో అమలును పర్యవేక్షించడానికి ఇప్పుడు మనం చేస్తున్న ప్రయత్నాలు చాలడం లేదు, ఈ రకమైన ప్రయత్నం చేద్దామనంటే చిత్తశుద్ధితో మీ ఆలోచనలను దృష్టిలో పెట్టుకొని, ఏ టైప్ అఫ్ మెకానిజం పెడితే న్యాయం దీనికి జరుగుతుందని చెప్తే ఆ విధంగా ముందుకు వెళ్తాము. ఒక ప్రాంతానికి అన్యాయం జరగకుండా చూసే బాధ్యత తప్పనిసరిగా మనందరి పైన ఉందని చెప్పాను. ఇప్పుడు కూడా ఓపెన్ మైండ్‌తో చెబుతున్నాను. 610 జీవోను అమలు చేయడానికి ఈ ప్రభుత్వం ఎల్లవేళలా సంసిద్ధంగా ఉంది. మాకు దాని మీద బేధాభిప్రాయం లేదు. దయచేసి గుర్తుపెట్టుకోండి. ఒక గౌరవసభ్యులు, ఇక్కడే చాలా గట్టిగా, 610 జీవోను అమలుచేయడం లేదు, మోసం చేస్తున్నారు, అదీ, ఇదీ అని మాట్లాడారు. అయిదు నిమిషాలు అయిన తరువాత నా దగ్గరకు వచ్చి కూర్చొని అన్నా , ఈ ట్రాన్స్‌ఫర్ చూడమన్నాడు. 610 జీవో అడ్డం వస్తుందా కదా అని నేను చెప్పినప్పుడు, ఆ ఎదో, మాట్లాడతాము అని అన్నారు.

(అంతరాయం)

నేను మీకు మొన్న కూడా చెప్పాను. సభలో నేను మాట్లాడేటప్పుడు నీతివంతంగా, నిజాయితీగా మాట్లాడతాను తప్ప చచ్చు కబుర్లు, పుచ్చు కబుర్లు చెప్పను. నేను మాట్లాడుతున్నపుడు బాధ్యతతో మాట్లాడతాను. సార్, నేను ఇప్పుడు కూడా చెబుతున్నాను. వాళ్లను ఆలోచించి చెప్పమనండి. ఏ రకమైన సిస్టమ్ ద్వారా సూపర్‌వైజ్ చేస్తే 610 జీవో అమలుజరుగుతుందో ఆలోచిద్దాము. నాకు ఏమి అభ్యంతరం లేదు.

( ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన ఒక శాసన సభ్యుడు ఆల్‌పార్టీ మీటింగ్ పెట్టాలని అన్నారు)

ఎన్ని ఆల్‌పార్టీ మీటింగ్స్ పెట్టాలి? జీరో అవర్‌లో ఆల్ పార్టీలతో డిస్కషనా? ఎట్లా అండీ? సార్, నేను ఏమంటున్నానంటే, 610 జీవో అమలు చేయడానికి ప్రయత్నలోపం ఉండకూడదు, ప్రయత్నం చేద్దాము. ఆ సందర్భంలో ఇప్పటివరకూ చేసినటువంటి కృషి చాలలేదు. ఇంకా దీనికి మెరుగైన పద్ధతిలో చేస్తే సాధ్యం అవుతుంది అనంటే ఆ సలహాలు చెప్పమనండి. వాటి మీద అందరం కలిసి కూర్చొని మాట్లాడుకుందాము. 610 జీవో విషయంలో కాని లేక మరే విషయంలోనైనా సరే వాళ్లతో మాట్లాడకూడదు అనే భావన లేదు. కలిసి కూర్చొని మాట్లాడుకుందాము. కలిసి కూర్చొని అందరం కలిసి ప్రశాంత వాతావరణాన్ని కల్పిద్దాము. పిల్లలు, యువకులు ఆత్మత్యాగాలకు, చెడగొట్టుకోడానికి పాల్పడకుండా వాళ్లని మన పిల్లల లాగా రక్షించుకుందామని మనవి చేస్తున్నాను.

## జీరో అవర్ (కొనసాగింపు)

శ్రీ ఏ. సురేష్ (ఎర్రగొండపాలెం) **:** అధ్యక్షా, ఎర్రగొండపాలెం నియోజకవర్గం త్రిపురాంతకం మండలంలో త్రిపురాంతకేశ్వర స్వామి దేవస్థానం ఉంది. అలాగే బాలా త్రిపుర సుందరీ అమ్మవారి దేవస్థానం కూడా ఉంది. ఇవి చాలా పురాతనమైన దేవాలయాలు. పురాణాలలో కూడా వీటియొక్క ప్రస్తావన ఉంది. శ్రీ మల్లికార్జున భ్రమరాంబ దేవస్థానానికి ఇది తూర్పుద్వారమని చెబుతారు. శివరాత్రి పర్వదినాన్న భక్తులు వేల సంఖ్యలో వచ్చి ఇక్కడ పూజలు జరుపుతారు. కాని, భక్తులకు ఇక్కడ సౌకర్యాలు అరకొరగా ఉన్నాయి. ఈ యొక్క దేవస్థానాల మెయింటనెన్స్ చాలా కాలంగా నిర్లక్ష్యానికి గురైంది. ఇక్కడున్న పూజారులకు, ఉద్యోగులకు చాలా కాలం నుండి జీతభత్యాలు కూడా ఇవ్వడం లేదు. ఈ దేవాలయాలకున్న మాన్యం భూములు కూడా అన్యాక్రాంతమయ్యాయి. దాని నుండి కూడా ఆదాయం అరకొరగానే వస్తుంది. దాతల డబ్బుతో వీటి మెయింటనెన్స్ నడుస్తుంది. 1970 సంవత్సరంలో శ్రీశైలం దేవస్థానం వారు వీటిని దత్తత తీసుకున్నారు. అప్పటి నుండీ ఇప్పటి వరకూ ఈ దేవాలయాలకు ఏ మాత్రం ఖర్చుపెట్టలేదు. ఈ దేవాలయాల నుండి వస్తున్న 30 లక్షల రూపాయల ఆదాయం వాళ్ల దగ్గరే ఉంది. ఈ దేవాలయాలు చాలా జీర్ణావస్థలో ఉన్నాయి. గోపురాలు రిపేర్ చేయవలసిన అవసరం ఉంది. వీటిని తక్షణమే రిపేర్ చేయించాలని కోరుతున్నాను.

శ్రీ గాదె వెంకట్‌రెడ్డి **:** అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తగిన సమాచారాన్ని వారికి పంపిస్తాను.

శ్రీ పి. కిష్టారెడ్డి **(నారాయణఖేడ్):** అధ్యక్షా, నేను ప్రస్తావించే అంశం రూరల్ వాటర్ సప్లై మినిస్టర్ గారికి సంబంధించినది. మెదక్ జిల్లాలోని నా నియోజకవర్గమైన నారాయణ్‌ఖేడ్ తీవ్ర కరవుకు గురైంది. ప్రభుత్వం ఇదివరకే కరవు ప్రాంతంగా డిక్లేర్ చేయడం జరిగింది. రోజు రోజుకూ గ్రౌండ్ వాటర్ తగ్గిపోతుంది. ఉన్న బోర్‌వెల్స్ అన్నీ ఎండిపోవడం జరుగుతుంది. వెల్స్ డ్రై అయిపోయాయి. ఇన్ని స్కీమ్స్ డీఫంక్ట్ అవడం వల్ల నీళ్లు దొరకని పరిస్థితి వస్తుంది. నా నియోజకవర్గంలో 165 తాండాలున్నాయి. నా నియోజకవర్గం కర్నాటక, మహారాష్ట్ర బార్డర్‌లో ఉంది. నా నియోజకవర్గంలో యుద్ధప్రాతిపదికన త్రాగునీటిని అందించాలని తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. వెంటనే లోతైన బోర్లు వేయవలసిన అవసరం ఉంది. అదే విధంగా ఫ్లషింగ్, డీపనింగ్ ఆఫ్ బోర్స్ కూడా చాలా అవసరం. ఆర్.డబ్ల్యు.ఎస్ స్కీమ్స్ డీఫంక్ట్ అయ్యాయి. వాటిని వెంటనే చేపట్టి నీటి ఎద్దడిని తీర్చే విధంగా మంత్రి గారు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. తాండాలకు ఎంత

నీటిని ఇచ్చినా సరిపోదు. ఇప్పుడు ఫిబ్రవరి చివరిలో ఉన్నాము. అక్కడ త్రాగునీటి కోసం మూడు, నాలుగు కిలమీటర్లు వెళ్లవలసి వస్తుంది. వారిని వెంటనే ఆదుకోవాలని కోరుతున్నాను. యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకొని, త్రాగునీరు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. విశ్వరూప్ : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. త్రాగునీటికి సంబంధించి నిధులన్నీ కలెక్టర్ దగ్గరున్నాయి. తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాము.

మ.12.20

శ్రీ కె.శ్రీధర్ (వర్ధన్నపేట): అధ్యక్షా, అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. చారిత్రాత్మక కట్టడాలు అంటే రాష్ట్ర ప్రజలకు ముందుగా వరంగల్ జిల్లా గుర్తుకు వస్తుంది. ఆలాంటి వరంగల్ జిల్లాలో కాకతీయులు నిర్మించిన కట్లడాలలో వరంగల్ జిల్లాలోని కోట, వర్ధన్నపేట నియోజకవర్గంలోని అయినవోలు దేవస్థానం చాలా ప్రముఖమైనవి. పురాతన కట్టడాల పునరుద్ధరణలో భాగంగా వరంగల్ కోటకు రెండు కోట్ల రూపాయలు, వర్ధన్నపేట నియోజకవర్గంలోని అయినవోలు దేవస్థానానికి ఒక కోటి రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం గ్రాంటుగా మంజూరు చేయడం జరిగింది. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరైనా కానీ ఇంతవరకు ఆయా పనులకు టెండర్లు పిలవలేదు. గ్రాంటును విడుదలచేసి, టెండర్లు పిలిచి ఆయా పనులను ఎప్పటిలోగా పూర్తి చేస్తారని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి : అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. పరిశీలన చేసి సమాధానం పంపిస్తాను.

శ్రీ కె.రామచంద్రారెడ్డి (రాయదుర్గం): అధ్యక్షా, రాయదుర్గం నియోజకవర్గంలో గుమ్మగుట్ట మండలంలో భైరవవానితిప్ప ప్రాజెక్టు ఉంది. దానినే బి.టి ప్రాజెక్టు అని పిలుస్తారు. రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గాలకు ఆ ప్రాజెక్టు ద్వారా నీరు పారుతుంది. బి.టి ప్రాజెక్టు గత ఏడెనిమిది సంవత్సరాలుగా నిండలేదు. ఎనిమిది సంవత్సరాల తరువాత బి.టి ప్రాజెక్టు ఈ సంవత్సరం నిండడంవలన ఇపుడు రైతులు ఆ నీటిని వ్యవసాయానికి వాడుకుంటున్నారు. ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల ద్వారా వంతులవారీగా నీరు వాడుకుంటారు. ఈసారి ఎడమవైపు వారికి వంతు వచ్చింది. రైతులు నీరు వాడుకుంటున్నారు కానీ గత ఏడెనిమిది సంవత్సరాలుగా ప్రాజెక్టులో నీరు లేకపోవడంతో కాలువలను నిర్లక్ష్యం చేయడం వలన కాలువలన్నీ పూడుకొనిపోయాయి. నీరు ప్రవహించే తూములన్ని నాశనమైనాయి. దానితో ఎగువ ప్రాంతంలోనివారికి మాత్రమే నీరు అందుతుంది కానీ దిగువ ప్రాంతం వారికి, కాలువ చివరి భూములను నీరు అందడంలేదు. నీటి పారుదలపై పర్యవేక్షణ చేయడానికి ఆ ప్రాజెక్టు కాలువలపై లష్కర్లు అసలు లేరు, ఇంజనీర్లు అంతకంటే లేరు. ప్రాజెక్ట్‌లో నీరు ఉన్నప్పటికీ పొలాలకు సక్రమంగా నీరు అందించే సిబ్బంది లేకపోవడంతో ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు వాడుకోవడంతో నీరు వృథా అవుతుంది. కాబట్టి తక్షణమే అవసరమైన సిబ్బందిని నియామకం చేసి నీరు వృథా అరికట్టేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. కొంత మంది నీటి చౌర్యం కూడా చేస్తున్నారు. కాలువలపై పహారా పెట్టించి రైతుల పొలాలకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ వి.సునీతా లక్ష్మారెడ్డి : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకొన్నాను. తగు సమాధానం పంపిస్తాను.

డా.ఎన్.జయప్రకాష్ నారాయణ : అధ్యక్షా, మన రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి మౌలిక సదుపాయాలు కీలకమైన అంశం కాబట్టి ఈ అంశాన్ని మీద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను. ఇవాళ రైల్వేలు ఈ యుగంలో పారిశ్రామిక ప్రగతికి కీలకం. దక్షిణ మధ్య రైల్వే ప్రతి రోజూ అయిదు కోట్ల రూపాయల లాభాన్ని ఆర్జిస్తున్నది. సంవత్సరానికి సుమారుగా రెండు వేల కోట్ల రూపాయల లాభాన్ని రైల్వే శాఖకు ఆర్జిస్తున్నది. తూర్పు రైల్వే రోజుకు ఆరు కోట్ల రూపాయల నష్టాన్ని తెస్తుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రైల్వేలలో దక్షిణ మధ్య రైల్వే లాభసాటిగా ఉండి కూడా అదనపు సదుపాయాలు కల్పించే అవకాశం ఉన్నా కూడా నిర్ణయాలు కొత్త ఢిల్లీలో జరగడం చేత, లోతుగా సరైన అధ్యయనం లేక, సరైన అవగాహన లేక ఈ రాష్ట్రానికి రైల్వేల విషయంలో చాలా అన్యాయం జరుగుతున్నది. ఉదాహరణకు తిరుపతిలో క్యారేజ్ రిపేర్ వర్క్‌షాప్ ఉంది. దానిలో 140 కోట్ల రూపాయల పెట్టుబడి పెడితే దానిని కోచ్ ఫ్యాక్టరీగా తయారు చేయవచ్చు. సంవత్సరానికి 500 కోచ్‌లు అందులో తయారుచేయవచ్చు. అన్ని రకాలుగా లాభసాటిగా ఉన్న చోట రైల్వేలలో పెట్టుబడి పెట్టే అవకాశం ఉన్నా కూడా కేంద్రీకరించిన నిర్ణయాల వల్ల రాష్ట్రానికి సరైన న్యాయం జరగడంలేదు. గతంలో పోర్టులు గానీ, ఎయిర్‌పోర్టులు గానీ పూర్తిగా కేంద్ర ప్రభుత్వం చేతుల్లో ఉండేవి. ప్రస్తుతం పోర్టుల అంశాన్ని వికేంద్రీకరించి రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం కల్పించడంతో, వికేంద్రీకరణ నిర్ణయాలు రావడంతో గత ఇరవై సంవత్సరాల క్రితం దేశం మొత్తం మీద పోర్ట్ క్యారీయింగ్ కెపాసిటీ ఎంత ఉందో, ఇవాళ రాష్ట్రంలోనే అంత కెపాసిటీ వచ్చింది. మీద్వారా ముఖ్యమంత్రిని కోరేది, దక్షిణ మధ్య రైల్వేతో సహా ప్రతి రైల్వే జోనుకు స్వయంప్రతిపత్తి ఇచ్చి స్థానికంగానే నిర్ణయాలు తీసుకొనే అవకాశం ఇచ్చి ఆర్థికపరమైన నిర్ణయాలు కూడా తీసుకొనే అధికారమిచ్చి, రాష్ట్ర ప్రభుత్వానికి అందులో కీలకమైన పాత్రను ఇచ్చినట్లయితే ముఖ్యంగా మన దేశం మొత్తంలో లాభసాటిగా దక్షిణ మధ్య రైల్వే నిలిచే అవకాశం ఉంటుంది. హైదరాబాదు, విశాఖపట్నం, విజయవాడ లాంటి అత్యధిక జనాభా ఉండి అభివృద్ధి సాధిస్తున్న నగరాలలో మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీలలో ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీలను ఏర్పాటుచేసుకొని నగర ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు సరైన స్థానిక రవాణా అందించి న్యాయం చేయవచ్చు. ఈ అంశం జాతీయ స్థాయిలోని ప్రభుత్వానిది అయినప్పటికీ కూడా సరళీకరణలో భాగంగా రావడంకోసం ప్రభుత్వం ఈ అంశాన్ని ప్రత్యేకంగా చేపట్టవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, గౌరవసభ్యులు నోట్ చేసుకున్నాను. తగిన చర్య తీసుకొంటాం.

MRS CHRISTINE LAZARES: I was talking for the Disabled. I really thought that I would get your attention. I thank you for giving me this opportunity to speak today. There is a rally at 4.p.m. The Hon'ble Chief Minister will be flagging off this rally and the rally is for Disabled free. This is a onus for each one of us. Sir, the issue of prevention and detection is the most important theme of the rally and the discussions in this year. In this connection, I request through you that the Hon'ble Chief Minister and all the Ministers include the disabled people in all their Ministries. I think 3% earmarked already and the most important apart from prevention and detection is education. The plight of the disabled in disabled hostels is pitiable and terrible. The Education system and the Teachers problems need to be attended. I request you please have an half-an hour Discussion on this special subject . Let us make our Andhra Pradesh Disabled Free by way of implementation of PWD Act. I request each one of us get involved in talking

about the disabilities. The disabled people in our state are about 10%. I think we need to be concerned for them.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను.

## ప్రత్యేక ప్రస్తావనలు

శ్రీ పల్లె రఘునాథరెడ్డి (పుట్టపర్తి): అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం 2008 డిసెంబర్ 6వ తేదీన మెగా డీఎస్సీ పేరుతో 30,561 ఎస్‌జిటి పోస్టుల భర్తీ కోసం ఆర్భాటంగా, అట్టహాసంగా నోటిఫికేషన్ విడుదల చేసింది. గత సంవత్సరం మే నెలలో పరీక్ష నిర్వహించారు. జూన్ నెలలో పరీక్షా ఫలితాలు విడుదల చేశారు. ఈ పరీక్షా ఫలితాలు విడుదల చేసి ఇప్పటికి దాదాపు ఎనిమిది నెలలు గడచినప్పటికీ కోర్టులో కేసు ఉందనే నెపంతో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదు. ప్రభుత్వానికి విన్నవించేది ఏమంటే గత డీఎస్సీ అనగా 2006లో కూడా ఇదే విధంగా కేసు కోర్టులో ఉన్నప్పటికీ కోర్టు నుంచి మధ్యంతర ఉత్తర్వులు తీసుకొని సబార్డినేట్ సర్వీస్ రూల్స్ యాక్ట్ 10(ఎ)( i) ప్రకారం జీవో నంబరు.26 ద్వారా నియామకాలు పూర్తి చేయడం జరిగింది. ఇపుడు ముఖ్యమంత్రిగారు కూడా సభలో ఉన్నారు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వాన్ని మీద్వారా నేను కోరేదేమంటే, వేలాది మంది నిరుద్యోగులకు ఇది జీవన్మరణ సమస్య. వారు తీవ్రమైన ఆందోళనతో నిరాశ, నిస్పృహలో ఉన్నారు, వారిని ఆదుకోవాల్సిన కనీస బాధ్యత ప్రభుత్వం మీద ఉంది కాబట్టి 2006 డీఎస్సీలో కల్పించిన వెసులుబాటును ఇప్పుడు కూడా ఉపయోగించి వారి బాధలను మానవతా దృక్పథంతో పరిశీలించి, ఎంపికైనవారికి వెంటనే నియామక ఉత్తర్వులు అందించి భర్తీ చేయవలసినదిగా ప్రభుత్వాన్ని హృదయపూర్వకంగా కోరుతున్నాను.

శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ (పిఠాపురం): అధ్యక్షా, అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు . రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అంశం ప్రస్తావించే ముందు ఒక విషయం సభ దృష్టికి తీసుకరాదలచాను. నిన్న కేంద్ర కేబినెట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించడం జరిగింది. దీనికి నా తరపున, ప్రజారాజ్యం పార్టీ తరపున, అదే విధంగా ఆంధ్రప్రదేశ్ మహిళలందరి తరపున కూడా హృదయపూర్వకంగా కేబినెట్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా యూపీఏ ఛైర్‌పర్సన్ శ్రీమతి సోనియా గాంధీగారిని ఒక కోరిక కోరదలచాను. గతంలో ఈ బిల్లును ప్రవేశపెట్టినపుడు ఈ బిల్లుకు అనేక అవరోధాలు, అడ్డంకులు, అవమానాలు ఎన్నో రకాలుగా జరిగాయి. ఈసారి వారి ఆధ్వర్యంలో అటువంటి విధానంలో జరగకుండా రేపు మహిళా దినోత్సవం నాటికి మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించి అందరి మన్ననలు పొందే విధంగా కృషి చేయాలని మహిళలందరి తరపును మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

1994 జూలైలో రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెం.18, 19 అనే రెండు జీఓలను విడుదల చేయడం జరిగింది. ఏవైతే అయ్యకారా గానీ, కాశీ కాపిడి గానీ, పాత్రా గానీ, నగరాలు గానీ, కాపు, బలిజ, తెలగ, వంటరి వంటి 13 కులాల కోసం రెండు జీఓలు పాస్ చేయడం జరిగింది. కానీ 16 మాసాలు గడచినప్పటికీ, ప్రభుత్వాలు మారినప్పటికీ కూడా ఈ జీఓ 18 ని అమలు చేయడం గానీ దాని ద్వారా లబ్ధిదారులకు అందవలసిన సౌకర్యాలు అందడం గానీ జరగలేదు. దీనికి తీవ్రంగా మేము నిరసన తెలియచేస్తున్నాం. అంతేగాకుండా రాష్ట్ర ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను. తప్పనిసరిగా ఈ సంవత్సరం నుంచైనా ఆ జీఓ ద్వారా లబ్ధిదారులకు సహాయం అందించాలని కోరుతున్నాను. అదే విధంగా జీఓ 121 ముఖ్యమంత్రి గారి దృష్టికి కూడా తీసుకు రావడం

జరిగింది. కాపు, తెలగ, బలిజ వంటి 13 వర్గాలకు చెందిన వారికి ప్రతి నెలా జూలై 31వ తేదీకి స్కాలర్‌షిప్పుల కోసం నోటిఫికేషన్ ఇవ్వలేదు. 2009, జూలై నోటిఫికేషన్ 2010, ఫిబ్రవరి వచ్చినప్పటికీ కూడా నోటిఫికేషన్ ఇవ్వలేదు. తక్షణం ప్రభుత్వాన్ని ఈ నోటిఫికేషన్ విడుదల చేసి విద్యార్థులకు సహాయాన్ని అందించవలసిందిగా కోరుతున్నాను.

## అర్జీల సమర్పణ

శ్రీ బి.బిక్షమయ్య (ఆలేరు) : అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం చాలా బ్రహ్మాండంగా పేద వర్గాలకు, బీదలకు అందరికీ మంచి బడ్జెట్ అందిస్తున్నది. కానీ రాష్ట్ర బడ్జెట్‌లో మా తెలంగాణా ప్రాంతం దాదాపు 53 సంవత్సరాల నుంచి ఎన్నో రకాల వివక్షతకు గురవుతున్నది. అందుకే తెలంగాణా ఉద్యమం ఈరోజు వచ్చింది. తెలంగాణా ప్రాంతంలో ఇంతెత్తున అగ్గి మండుతున్నది. అయినా గానీ ఇప్పటికీ కూడా సక్రమంగా నిధులు రావడం లేదు. మీరు చూస్తూనే ఉన్నారు. నిధుల కేటాయింపులు సక్రమంగా జరగడం లేదు. ఈ బడ్జెట్‌లో మా తెలంగాణా ప్రాంతానికి ఎటువంటి వివక్ష లేకుండా, మా తెలంగాణా ప్రాంతంలో వచ్చే ఆదాయం మాకు విడిగా చూపాలి. మా తెలంగాణా ప్రాంతంలో వివిధ అంశాలపై పెట్టే ఖర్చు విడిగా చూపాలని ఈ రోజు మా తెలంగాణా ప్రాంత ఎంఎల్‌ఏలం అందరం తమ ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాం.

(ఈ దశలో సదరు పిటీషన్‌ను గౌరవ ఉపసభాపతికి సమర్పించారు)

(అనంతరం శ్రీ సోమారపు సత్యనారాయణ గౌరవ ఉపసభాపతికి తమ పిటీషన్‌ను సమర్పించారు)

## సభా కార్యక్రమము

## 324వ నియమము క్రింద ఎంఎల్ఏ శ్రీ ఆమంచి కృష్ణమోహన్ వ్యక్తిగత వివరణ

శ్రీ ఆమంచి కృష్ణమోహన్ (చీరాల): అధ్యక్షా, Rule No.324, A Member with the permission of the Hon'ble Speaker make a personal explanation......

MR.DEPUTY SPEAKER : I have allowed you under that Rule.

శ్రీ ఆమంచి కృష్ణమోహన్ : అధ్యక్షా, ఈ సభలో ఉన్నటువంటి అన్ని పార్టీలకు సంబంధించిన శాసన సభ్యులు, పార్టీలు వేరైనప్పటికీ, సంఖ్యా బలాన్ని బట్టి కొందరు ప్రతిపక్షంలోనూ, కొందరు అధికార పక్షంలోనూ ఉండటం జరిగింది. సహజంగా ఒక సభ్యుడి మీద ఏదైనా ఒక ఆరోపణ వచ్చినట్లైతే దాని మీద సమగ్రమైన విచారణ చేసే క్రమంలో ఏదైనా రుజువు అయినట్లైతే దాన్ని ఈ సభ ముందుకు తీసుకొని రావడం సమంజసంగా ఉంటుందని నా అభిప్రాయం. కానీ దురదృష్టం కొద్దీ, స్వార్థపూరితమైన రాజకీయాల కోసం, క్షణికావేశాలకు లోనై ఈ రకంగా మన యొక్క సభా గౌరవాన్ని మరియు సభ్యుల గౌరవాన్ని చులకన చేసే విధంగా ప్రవర్తించడం చాలా బాధాకరం. నేను ముఖ్యంగా సభలో లేని సమయంలో మా సహచర సభ్యుడైనటువంటి రేవంత్‌రెడ్డి గారు, నా మీద గానీ, నా కుటుంబ సభ్యుల మీద గానీ కొన్ని ప్రత్యేకమైనటువంటి ఆరోపణలు చేయడం జరిగింది. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి రేవంత్‌రెడ్డి గారు మా ప్రాంతం వ్యక్తి

కానప్పటికీ నేను దాన్ని అడ్వాంటేజీగా తీసుకొని ఈ వ్యవహారంలో నుంచి పక్కకు తప్పుకునే ప్రయత్నం చేయడం లేదు. నాపై వచ్చిన అభియోగాల మీద నాకు సంబంధించిన వివరణ ఇస్తాను.

ఏదైతే మా బ్రదర్‌కి సంబంధించి, ఇసుకకు సంబంధించిన వ్యవహారం ఉందో అది 2009 లో నా నియోజక వర్గానికి చెందినటువంటి కిరణ్ కుమార్ అనే వ్యక్తి యొక్క సొంత బావమరిది విజిలెన్స్ సిఐగా ఉన్నటువంటి శ్రీనివాస రావు గారు వ్యాపార పరంగా వాళ్ల సొంత బావకు లబ్ది చేకూర్చే క్రమంలో ఆ విధంగా రైడ్ చేసి మా బ్రదర్ మీద ప్రభుత్వ పరంగా ఆయనకున్న అధికారాన్ని, విచక్షణను ఉపయోగించి కొంత అవినీతి జరిగిందని ప్రభుత్వానికి నివేదించడం జరిగింది. సి.ఐ. విజిలెన్స్ అంటే విజిలెన్స్ డిపార్టుమెంటులో చాలా కింది స్థాయి అధికారి. అది తప్పో, ఒప్పో ప్రభుత్వం తేల్చవలసిన అవసరం ఉంటుంది. నేను దాన్ని సమర్ధించడం లేదు. వ్యతిరేకించడం లేదు. అయితే మా బ్రదర్‌కు చట్టరీత్యా ఉన్న వెసులుబాటును బట్టి ఆయన ప్రభుత్వానికి ఒకటిన్నర సంవత్సరం క్రితం అప్పీల్ చేసుకోవడం జరిగింది. అప్పుడు నేను మా ప్రాంతంలో మా మండలానికి మండల ప్రెసిడెంట్‌గా ఉండటం జరిగింది. ఆరోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. ఈరోజు కూడా ఉంది. నేను ఏ రకంగా ఆ విషయంలో చట్టరీత్యా ఇంటర్‌ఫియర్ అయ్యానో నాకు అర్థం కాని పరిస్థితి. అయితే నాకు ఏ మాత్రం సంబంధం లేనిది, రూ.50 లక్షల అవినీతి జరిగింది అంటే, రూ.50 లక్షల ఇసుక అక్రమంగా క్వారీయింగ్ జరిగింది, దానికి 10 టైమ్స్ ఫైన్ వేసే అధికారం ఆ అధికారికి ఉంటే, అదే విధంగా మా సోదరుడు కూడా చట్టరీత్యా ఆయకున్న వెసులుబాటును బట్టి ప్రభుత్వానికి అప్పీల్ చేసుకోవడం జరిగింది. ఒకటిన్నర సంవత్సరం క్రితం అది ఏ పార్టీ వాళ్లో మా బ్రదర్ మీద ఎలిగేషన్ చేసింది కాదు. అది వెలుగులోకి ప్రత్యేకంగా తీసుకు వచ్చింది కూడా కాదు. అయితే ఆ వ్యవహారం తేలే రోజు తేలుతుంది. కానీ నాకున్న అభ్యంతరం, నాకున్న బాధ ఏమిటంటే నేను దాన్ని ఏవిధంగా ఇన్‌ఫ్లూయన్స్ చేసాను, నేను ఏ రకంగా దాంట్లో పాత్రధారినో నాకు అర్థం కాని పరిస్థితి. దీన్ని మీరు ఏ రకంగా విచారణ చేసినా నాకు అభ్యంతరం లేదు.

చంద్రబాబు నాయుడు గారంటే నాకు వ్యక్తిగతంగా చాలా అభిమానం. బహుశా ఆయన రాజకీయం మొదలు పెట్టేటప్పటికి నాకు ఏ ఒక్క సంవత్సరమో, రెండు సంవత్సరాలో ఉంటాయి. సుదీర్ఘ రాజకీయ జీవితం కలిగినటువంటి పెద్దలు వారు. 9 సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రిగా పరిపాలించిన వ్యక్తి.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ డి.నరేంద్ర కుమార్ పాయింట్ ఆఫ్ ఆర్డర్ అన్నారు)

(టిడిపి సభ్యులు తమ స్థానాల ముందు లేచి నిలబడి పాయింట్ ఆఫ్ ఆర్డర్‌కి అనుమతించమని కోరసాగారు)

నేను ఇప్పటికే నోటీస్ ఇవ్వడం జరిగింది. నేను ప్రతిపక్ష నాయకులు గారికి నోటీస్ ఇచ్చి మాట్లాడుతున్నాను. ఆ విధంగా వారు చాలా మందికి ఆదర్శం. కానీ నాకు సంబంధించిన వ్యవహారంలో చంద్రబాబు నాయుడు గారిని ఆదర్శంగా తీసుకోదలచుకోలేదు. వారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏ రకమైన అభియోగాలు వారి మీద వస్తే IMFL కి సంబంధించి ప్రభుత్వంలో ఉన్నత స్థాయి అధికారైన విజిలెన్స్ కమీషనర్ ఒకే సంవత్సరంలో రూ.200 కోట్లు అవినీతి జరిగిందని ఆరోపణలొస్తే కనీసం దాని మీద విచారణ కూడా ఒప్పుకోకుండా కోర్టుకెళ్లి స్టే తెచ్చుకున్నారు. అయితే దీనికి సంబంధించిన చర్చ దీర్ఘకాలికంగా అసెంబ్లీలో జరుగుతూ వుంటే, చర్చ జరిగిన ఏ ఒక్క రోజూ కూడా ఆయన ఈ సభలోకి రాలేదు. కానీ నేను ఈరోజు ధైర్యంగా సభలోకి వచ్చి సమాధానం చెబుతున్నాను. నేను స్టే కూడా తెచ్చుకోలేదు. మా బ్రదర్ కూడా స్టే తెచ్చుకోలేదు. అదే విధంగా ఏలేరు

స్కామ్‌కి సంబంధించి సోమశేఖర కమీషన్ వేస్తే అసలు విచారణే జరగకూడదని, కమీషన్ వేసిన రోజే స్టే తెచ్చుకున్నారు. ఇదిగాక ఎన్‌టి రామారావు గారు స్వయానా భార్యగా అంగీకరించిన లక్ష్మీ పార్వతి గారు వారి మీద ఆదాయానికి మించిన ఆస్తులున్నాయని కోర్టుకు వెళితే ఆ కేసు మీద వారు స్టే తెచ్చుకోవడం జరిగింది.

(ఈ సందర్భంలో టిడిపి సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ స్పీకర్ పోడియం వద్దకు చేరుకున్నారు)
(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ఒక గౌరవ సభ్యుడికి సభలో మాట్లాడుకునేందుకు మనందరం అవకాశం కల్పిస్తున్నాం. That is a Rule. That is a privilege. Let him talk.

మ.12.40

(ఈ సందర్భంలో ప్రధాన ప్రతిపక్ష సభ్యులు గౌరవ డెప్యూటీ స్పీకర్ పోడియం వద్దకు దూసుకొని వచ్చి సభకు తీవ్ర అంతరాయం కలిగించసాగారు)

MR.DEPUTY SPEAKER: We have to give him an opportunity to talk. Let him talk. He has already given a notice. It is his privilege ఆయనకు జరిగిన విషయాలు చెప్పుకోవడానికి ఒక అవకాశం మనం ఇవ్వాలి కాదండీ.. ఒక అవకాశం కల్పించాలి కదా.. ఎవరినైతే ఆయన ప్రస్తావించారో.. వారికి కూడా అవకాశం ఇస్తాను. I will give him an opportunity to talk. ఇస్తానండీ.. He has already given a notice on Mr. Revant Reddy. You should not prevent him from talking. He has to give his explanation. Please sit down.

SRI DULIPALLA NARENDRA KUMAR: Point of order Sir. ( Saying repeatedly)

MR.DEPUTY SPEAKER: Let me clarify. We have to give him an opportunity to talk. Every member is entitled to give his personal explanation on the Floor of this House. Accordingly, the Hon'ble Speaker has given permission to Mr. Krishna Mohan to make a statement. If there is anything objectionable in the statement, I will also give you an opportunity. Please sit down.

(అంతరాయం కొనసాగింది)

శ్రీ ఆమంచి కృష్ణమోహన్ : అదేవిధంగా అధ్యక్షా, నేను వారి రాజకీయ అనుభవంతో పోల్చుకుంటే, ఒక చిన్న స్థానంలో ఉన్నవాడిని. ఈ శాసనసభకు మొదటిసారి ఎన్నికకావడం జరిగింది. ఒక చిన్న వ్యవహారంలో పిచ్చుక మీద బ్రహ్మాస్త్రంలాగా, ఆయనకున్న స్థాయిని ఉపయోగించి, వారి సభ్యుల ద్వారా ఈ విధంగా నా మీద నిరాధారమైనటువంటి ఆరోపణలు చేయడం సమంజసం కాదు.

(అంతరాయం కొనసాగింది)

MR.DEPUTY SPEAKER: I will give you an opportunity, let him conclude. (ప్రధాన ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి) మీ గౌరవ సభ్యుడి పేరును వారు ప్రస్తావించారు. ఆ సభ్యుడికి కూడా అవకాశమిస్తానండీ.. I will give an opportunity.

(ఈ సందర్భంలో తమ గౌరవ సభ్యులు శ్రీ ఎ.రేవంత్‌రెడ్డిగారికి అవకాశమివ్వలేదని గౌరవ డెప్యూటీ స్పీకర్ పోడియం వద్ద నిలబడి వాగ్వివాదం చేయసాగారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ఆయనకు నేను అవకాశమిస్తానంటున్నాను కదా! అదే రేవంత్‌రెడ్డిగారికి నేను అవకాశమిస్తానంటున్నాను. మరి ఏ విధంగా హౌస్ నడుస్తుందండీ.. He is the Member of the House. శాసన సభలో ఆయనొక సభ్యుడు.. ఆయన పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ చెప్పుకోకపోతే ఎట్లా..

(అంతరాయం)

He has given a notice, on Mr.Reventh Reddy and he has mentioned. I will also give an opportunity to Mr. Revant Reddy.

శ్రీ ఆమంచి కృష్ణమోహన్ : అధ్యక్షా, స్వయాన ఆయన అత్తగారైనటువంటి లక్ష్మీ పార్వతి గారు..

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : మీ సభ్యుడికి కూడా నేను అవకాశమిస్తానంటున్నాను కదా!

(అంతరాయం)

శ్రీ ఆమంచి కృష్ణ మోహన్ : ఆదాయానికి మించిన ఆస్తులు కలిగినటువంటి వ్యవహారంలో కంప్లైంట్ చేస్తే, దాని మీద కూడా తాను కోర్టుకెళ్లి స్టే తెచ్చుకున్నటువంటి పరిస్థితి.

(అంతరాయం)

MR.DEPUTY SPEAKER: Please sit down... Please sit down.

(అంతరాయం)

MR.DEPUTY SPEAKER: The House is adjourned for 10 minutes.

(Then at 12-44 pm, the House adjourned for 10 minutes.)

మ.1.00

(The House re-assembled at 1.01 P.M. of the Clock of the House and the Hon'ble Deputy Speaker took the Chair.)

MR. DEPUTY SPEAKER: Mr. Amanchi Krishna Mohan.

(At this juncture, almost all the Hon'ble Members of the TDP rushed towards the Podium and began raising slogans.)

## సభా కార్యక్రమము

## 324వ నియమము క్రింద ఎంఎల్ఏ శ్రీ ఆమంచి కృష్ణ మోహన్ వ్యక్తిగత వివరణ(కొనసాగింపు)

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మన సభ్యుల హక్కుల గురించే మీరు ప్రస్తావిస్తే ఎట్లా? ప్రతి శాసనసభ్యునికి మాట్లాడడానికి అవకాశం ఉంది. He has got a right. He should be allowed to speak. ఆ సభ్యుడికి మాట్లాడే అవకాశం మనం ఇవ్వాలి.

(తెలుగు దేశం పార్టీ శాసనసభ్యులు చాలా మంది పోడియం వద్దకు వెళ్లి నినాదాలు చేశారు.)

శ్రీ ఆమంచి కృష్ణమోహన్: అధ్యక్షా, ఆయన మొత్తం రాజకీయ జీవిత చరిత్రలో ఏ ఒక్క విచారణకు కూడా ఆయన ఒప్పుకోలేదు. ఈ రోజు మా బ్రదర్ పేరు ఎత్తారు. ఆ విధంగా ఆయనకు నిజాయితీ ఉంటే, చిత్తశుద్ధి ఉంటే, తను చెప్పినటువంటి అన్ని పేర్లను విత్‌డ్రా చేసుకోవాలి. ఆల్‌రెడీ మాకు సంబంధించిన వ్యవహారంపై ప్రభుత్వ విచారణ ఉంది. మీరు స్వతంత్ర దర్యాప్తు సంస్థ దేనితోనైనా సరే సి.ఐ.డి. కానీ, సి.బి. ఎంక్వైరీ కానీ, హౌజ్‌కమిటి గానీ లేక మరేదైనా విచారణ కమిటీతో విచారిస్తే, నేను కానీ, మా బ్రదర్ కానీ విచారణకు సిద్ధంగా ఉన్నాము. అదే విధంగా చంద్రబాబునాయుడు గారు కూడా తన కేసులను విత్‌డ్రా చేసుకొని......

(అంతరాయం)

అదే విధంగా చంద్రబాబునాయుడు గారు కూడా ఈ విచారణలపైనా, అవినీతి ఆరోపణలపైన....

. (అంతరాయం)

MR. DEPUTY SPEAKER: He should be allowed to speak. Yes. Krishna Mohan garu.

(అంతరాయం)

శ్రీ ఆమంచి కృష్ణమోహన్: అధ్యక్షా, అంతేకాదు, నాపైన ఆరోపణలు చేసిన రేవంత్ రెడ్డి గారు వీరిరువురూ, ఆ దర్యాప్తు జరిగే ముందు కేసులన్నీ కూడా కోర్టులో.......

(అంతరాయం)

వెకేట్ చేయించినట్లైతే నేను విచారణకు సిద్ధంగా ఉన్నాను. నాపైన ఏఒక్క ఆరోపణనైనా సరే నిరూపించినట్లైతే నాదేదో గొప్ప రాజకీయ చరిత్ర కాదు. వారి విధించే ఏ శిక్షకైనా సరే నేను బద్ధుణ్ణై ఉంటానని మీ ద్వారా నేను తెలుగుదేశం వారికి ఛాలెంజ్ చేస్తున్నాను. అదే విధంగా......

(Interruptions)

MR. DEPUTY SPEAKER: The House is adjourned to meet again at 9.00 A.M on Tuesday, the 2nd March, 2010.)

(The House then adjourned at 1.05 P.M to meet again at 9.00 A.M on Tuesday, the 2nd March, 2010.)